తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం 04.08.2024 | సంపుటి : 11 సంచిక : 25 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.APTEL / 2013 /50370
తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698






# పెట్టుబడుల వేటలో..

## అమెరికా పర్యటనకు సీఎం రేవంత్

- ఐటీ శ్రీధర్‌బాబుతో పాటు అధికారుల బృందం
- దక్షిణకొరియాలోనూ పర్యటన
- పదిరోజుల పాటు పలు దిగ్గజ కంపెనీలతో చర్చలు

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అమెరికా ప్రయాణం ప్రారంభం కానుంది. శనివారం రాత్రి ఆయన శంషాబాద్ విమానాశ్రయం నుంచి బయల్దేరారు. నేటి మధ్యాహ్నానికి ఆయన అమెరికా చేరుకుంటారు. దాదాపు పదిరోజుల పాటు అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో జరిగే ఈ టూర్‌లో వివిధ పారిశ్రామిక వేత్తలతో సమావేశమవుతారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ టూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డితోపాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కూడా ఉన్నారు. వేకువజామున 4.35 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కలిసి అధికారుల బృందంతో అమెరికా, దక్షిణ కొరియా టూర్‌కు వెళతారు. మధ్యాహ్నం మూడు గంటలకు ఈ బృందం న్యూయార్క్ చేరుకుంటుంది. ఆరోజు విశ్రాంతి తీసుకున్న తర్వాత నాల్గో తేదీ నుంచి అధికారిక కార్యక్రమాల్లో సీఎం బృందం పాల్గొంటుంది. నాల్గో తేదీన మొదట న్యూజెర్సీలో ఉన్న ప్రవాస తెలంగాణ ప్రజలతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అవుతారు. వీలున్నంత వరకు రాష్ట్రాభివృద్ధి కోసం ప్రయత్నాలు చేయాలని వారిని కోరనున్నారు. అనంతరే ఐదారు తేదీల్లో వాణిజ్య, వ్యాపార ప్రతినిధులతో న్యూయార్క్‌లో రేవంత్ టీం సమావేశం కానుంది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించనుంది. ఆరో తేదీ పెప్సికో, హెచ్‌సీఏ ప్రతినిధులతో చర్చలు జరుపుతారు. న్యూయార్క్ నుంచి వాషింగ్టన్ చేరుకొని అక్కడ వరల్డ్ బ్యాంకు ప్రతినిధులతో భేటీ అవుతారు. ఏడో తేదీన డల్లస్‌లో బిజినెస్ సంస్థల ప్రతినిధులతో మరో భేటీ ఉంటుంది. అక్కడ గాంధీ స్మృతి కేంద్రాన్ని సందర్శిస్తారు. తర్వాత రోజు శాన్‌ఫ్రాన్సిస్కోలో యాపిల్ ఉత్పాదక బృందం, ట్రైనెట్ సీఈవో, ఇతర వ్యాపర సంస్థల ప్రతినిధులు, 9న గూగుల్, అమెజాన్ సంస్థ ప్రతినిధులతో సమావేశమవుతారు. ఆ రోజు సాయంత్రం తెలంంగాణ ఎన్‌ఆర్‌ఐలతో మాట్లాడనున్నారు. అక్కడి నుంచి సీఎం నేరుగా దక్షిణకొరియా

మిగతా 2లో..

# నిబంధనల ప్రకారమే ఎల్‌ఆర్‌ఎస్

## మూడు నెలల్లో ప్రక్రియ పూర్తిచెయ్యండి

### కలెక్టర్లతో సమీక్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశం

నిబంధనలను దృష్టిలో ఉంచుకుని భూముల క్రమబద్ధీకరణలో అక్రమాలకు తావులేకుండా ఎల్‌ఆర్‌ఎస్ పక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలి. ఈ ప్రభుత్వంపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.దళారుల ప్రమేయం లేకుండా సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి లక్షలాది కుటుంబాలకు లబ్ది చేకూర్చే ఎల్‌ఆర్‌ఎస్‌ను వేగవంతం చేయాలి
– మంత్రి పొంగులేటి

- ప్రభుత్వం మీద తెలంగాణ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు
- మధ్య దళారుల ప్రమేయం లేకుండా చర్యలు తీసుకోవాలి
- క్రమబద్ధీకరణలో ఎలాంటి అక్రమాలకు తావుండకూడదు
- అవసరమైతే ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశం



**జయశంకర్ భూపాలపల్లి(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్‌ఆర్‌ఎస్) పక్రియను 3 నెలల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. శనివారం భూపాలపల్లి పర్యటనలో ఉన్న మంత్రి శ్రీనివాస్‌రెడ్డి అక్కడి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నిబంధనలకు లోబడి ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను క్రమబద్ధీకరించాలని సూచించిన మంత్రి.. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సి ఉందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 2020 ఆగస్టు 31 నుంచి అక్టోబర్ 31 వరకు ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను తీసుకుంది. అప్పట్లో 25.70లక్షలు రాగా అందులో హెచ్‌ఎండీఏ పరిధిలో 3.58లక్షలు, జీహెచ్‌ఎంసీ పరిధిలో 1.06 లక్షలు, మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో 13.69 లక్షలు, గ్రామ పంచాయతీల్లో 6లక్షలు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో 1.35లక్షలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దరఖాస్తుదారులు నాలుగేళ్లేగా ఎదురు చూస్తున్నారని, వీటి పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. నిబంధనలను దృష్టిలో ఉంచుకుని భూముల క్రమబద్ధీకరణలో అక్రమాలకు తావులేకుండా ఎల్‌ఆర్‌ఎస్ పక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రభుత్వంపై ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్న మంత్రి.. దళారుల ప్రమేయం లేకుండా సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. లక్షలాది కుటుంబాలకు లబ్ది చేకూర్చే ఎల్‌ఆర్‌ఎస్‌ను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. నిబంధనల ప్రకారం మాత్రమే భూముల క్రమబద్ధీకరణ జరగాలని, ఎలాంటి అక్రమాలకు తావులేకుండా ఈ పక్రియను మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. తమ ప్రభుత్వం మీద ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, మధ్య దళారుల ప్రమేయం లేకుండా సాధారణ ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పక్రియలో ముఖ్యంగా ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. ఇందుకోసం, జిల్లాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలని, సిబ్బంది

మిగతా 2లో..



# హిమాచల్‌లో కుంభవృష్టి

## ఒక్క ఇల్లు తప్పా మొత్తం గ్రామాన్ని తుడిచిపెట్టేసిన వరద

**సిమ్లా(జనంసాక్షి):** హిమాచల్ ప్రదేశ్‌లో కుంభ వృష్టి కారణంగా మెరుపు వరదలు పోటెత్తడంతో.. సిమ్లా జిల్లా రాంపూర్ ప్రాంతంలోని సమేజ్ ఖాడ్ తీవ్ర విషాదంలో మునిగిపోయింది. గ్రామంలో ఒక్క ఇల్లు తప్ప అంతా ధ్వంసమైంది. ఆ దుర్ఘటన నుంచి బయటపడిన అనితాదేవీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ జాతీయ మీడియాతో మాట్లాడుతూ తమ భయానక అనుభవాన్ని పంచుకున్నారు. ఆ విలయం సంభవించినప్పుడు మేమంతా నిద్రలో ఉన్నాం. ఒక్కసారిగా వినిపించిన పెద్దశబ్దంతో మా ఇల్లు దద్దరిల్లింది. ఏం జరిగిందో చూసేందుకు మేం బయటకువచ్చాం. తర్వాత చూస్తే అంతా నీరే. ఊరంతా కొట్టుకు పోయింది. అది చూసి మేం వణికిపోయాం. భయంతో మేమంతా భగవతి

మిగతా 2లో..

కూచిపూడి నర్తకి యామినీ కృష్ణమూర్తి కన్నుమూత 2లో

# అన్నదాతకు అండదలం

## పేదల సంక్షేమం లక్ష్యంగా కాంగ్రెస్ పాలన • రుణమాఫీ, రైతుభరోసాతో వారికి అండగా నిలిచాం

- ఇందిరమ్మ ఇళ్లను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి పేదలకు అందిస్తాం
- కాంగ్రెస్ పాలనను చూసి ఓర్వలేకపోతున్న బీఆర్ఎస్ నేతలు
- కాళేశ్వరం కుంగినా వారికి పశ్చాత్తాపం లేదు
- భూపాలపల్లిలో ఎకరాకు కూడా నీరివ్వలేదు
- భూపాలపల్లి జిల్లాలో ఇండస్ట్రియల్ పార్క్‌కు మంత్రుల శంకుస్థాపన



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో (జనంసాక్షి):** పేదోడి ఆలోచనకు అనుగుణంగా గాంధీనగర్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రజల దీవెనలతో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం తమ ప్రభుత్వానికి రెండు రెండు కళు జోడెడ్ల లాగా సాగుతున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పిన మాట ప్రకారం రైతు రుణమాఫీ, రైతు భరోసా, పంటకు ఇన్స్‌రెన్సు, విత్తనాలకు సబ్సిడీ ఇస్తూ రైతులను రాజులుగా చేస్తున్నామని వెల్లడించారు. శనివారం భూపాలపల్లి జిల్లాలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క పర్యటించారు. గాంధీనగర్ ఇండస్ట్రియల్ పార్క్‌కు శంకుస్థాపన చేశారు. వనమహోత్సవం కార్యక్రమంలో మంత్రులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలు కోరిన విధంగా భూములు సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇస్తామని తెలిపారు. ఈ నెల చివరి వరకు 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను యుద్ధ ప్రాతిపదికన ప్రతి గ్రామానికి ఇస్తామని ఉద్ఘాటించారు. కేసీఆర్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇస్తామని ఇదిగో అదిగో అని మాయ మాటలు చెప్పి పదేళ్లలో కేవలం 1.50 లక్షల ఇళ్లను మాత్రమే కట్టిందని.. కానీ తమ

మిగతా 2లో..

# సిద్దిపేట జిల్లాలో ప్రాజెక్టులు అడుగంటుతున్నాయి


- మిడ్‌మానేరు నుంచి నీటిని పంపింగ్ చేయండి
- మంత్రి ఉత్తమ్‌కు హరీశ్ లేఖ



**హైదరాబాద్(జనంసాక్షి):** సిద్దిపేట జిల్లాలోని ప్రాజెక్టులు అడుగంటిపోతున్నా యని, జలాశయాల్లో నీళ్లు లేక, వర్షాలు రాక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని హరీశ్‌రావు అన్నారు. పంటలు వేయాలా? వద్దా అనే అయోమయంలో రైతులు ఉన్నారని చెప్పారు. మిడ్‌మానేరు నుంచి నీటిని పంపింగ్ చేసేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలంటూ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. గతేడాది ఆగస్టులో ఆయా జలాశయాల్లో నీరు నిల్వ ఉన్నదని పేర్కొన్నారు. 'సిద్దిపేట జిల్లాలోని అన్నపూర్ణ (అంతగిరి) రిజర్వాయర్,

మిగతా 2లో..

# కమలతో డిబేట్‌కు సిద్ధం:ట్రంప్



**వాషింగ్టన్,ఆగస్ట్3(జనంసాక్షి):** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అధికార డెమొక్రటిక్ పార్టీ తరపున కమలా హారిస్ అభ్యర్థిత్వం ఖరారైంది. ఈ నేపథ్యంలో ఆమెతో ముఖాముఖి చర్చ జరిపేందుకు రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

మిగతా 2లో..

# కమ్ముకున్న యుద్ధ మేఘాలు

## పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు • ఇజ్రాయెల్‌పై ప్రత్యక్షదాడులు తప్పవు:ఇరాన్



- ఇజ్రాయెల్‌కు మద్ధతుగా రంగంలోకి దిగిన అమెరికా
- భారీ సంఖ్యలో యుద్ధ నౌకలు, ఫైటర్ జెట్ల తరలింపు
- ఇజ్రాయెల్‌లో భారతీయులు అప్రమత్తంగా ఉండాలి
- హెచ్చరికలు చేసిన భారత ప్రభుత్వం

**టెహ్రాన్,టెల్‌అవీవ్(జనంసాక్షి):** ఇజ్రాయెల్ హమాస్ యుద్ధం , మధ్యలో హెజ్‌బొల్లా, ఇరాన్ జోక్యంతో పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి.హమాస్ చీఫ్ హనియా హత్యకు ప్రతీకారంగా ఇరాన్ , దాని మిత్రదేశాలు ఇజ్రాయెల్‌పై ఏ క్షణమైనా దాడి చేసే ముప్పు పొంచి ఉంది. అటు హమాస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియా హత్య..ఇటు హెజ్‌బొల్లా సీనియర్ మిలిటరీ కమాండర్ ఫాద్ షుక్ర్ మృతితో

మిగతా 2లో..

## పథకం ప్రకారమే హనియా హత్య

- స్వల్పశ్రేణి రాకెట్.. ఏడు కిలోల వార్‌హెడ్‌తో దాడిచేశారు
- ఇరాన్ ఆరోపణ..

**టెహ్రాన్(జనంసాక్షి):** హమాస్ పొలిటికల్ చీఫ్ ఇస్మాయిల్ హనియా హత్యకు ఇజ్రాయెల్ స్వల్ప శ్రేణి రాకెట్‌ను ఉపయోగించిందని ఇరాన్ ఆరోపించింది.ఆ రాకెట్‌కు ఏడు కిలోల వార్‌హెడ్‌ను అమర్చి.. హనియా బస చేసిన భవనంపై దాడి



మిగతా10లో..

## పలువురు ఐఏఎస్‌ల బదిలీ

- రవాణా, హౌసింగ్ జనరల్ అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శిగా వికాస్‌రాజ్
- ఎస్సీ డెవలప్‌మెంట్ కమిషనర్‌గా టికె శ్రీదేవి

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో మరోసారి పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఎనిమిది మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వికాస్ రాజ్‌కు ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది.

మిగతా 2లో..

# దళితబంధు దారి మళ్లితే చర్యలు

## డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క హెచ్చరిక



**ఖమ్మం(జనంసాక్షి):** దళితబంధు దారి మళ్లితే ఊరుకునేది లేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క హెచ్చరించారు. చింతకానిలో దళిత బంధు అమలుపై డిప్యూటీ సీఎం సమిక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వారం లోపల దారి మళ్లిన వాటిని తిరిగి లబ్దిదారులకు అప్పగించాలన్నారు. దుర్వినియోగంలో లబ్దిదారుని పాత్ర ఎంతో స్పెషల్ ఆఫీసర్లది కూడా అంతేనన్నారు. దళిత బంధు పథకంలో చింతకాని మండలం శాచ్యురేషన్ పద్ధతిలో ఎంపికైందని, మొదటి దశ విజయవంతంగా పూర్తి చేసిన వారికి రెండో విడుత నిధులు విడుదల చేస్తామని చెప్పారు. దళిత బంధు కింద మంజూరైనవి లబ్దిదారుల వద్ద ఉన్నాయా? లేదా? అవి దారి మళ్లాయా..? అనేది అధికారులు

మిగతా 2లో..

# హైదరాబాద్ అంటే డ్రగ్స్ ముఠాలకు హడల్..



- నగరానికి రావాలంటే జంకుతున్న సరఫరా దారులు
- తెలంగాణ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి..

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో పోలీసుల వరుస దాడులతో హైదరాబాద్ రావాలంటే డ్రగ్స్ ముఠాలు భయపడుతున్నాయి. డ్రగ్స్ కావాలంటే బెంగళూరు వచ్చి తీసుకెళ్లాలని ఈ ముఠాలు చెబుతున్నాయి.తెలంగాణ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణలో ఈ

మిగతా 2లో..



# సీఎం రేవంత్‌తో ఆనంద్ మహీంద్రా భేటీ

**స్కిల్‌వర్సిటీలో భాగమవుతామన్న ఆనంద్ మహీంద్రా**

**రాష్ట్రంలో పెట్టుబడుల విషయంపై కూడా ఇద్దరి మధ్య చర్చలు**

**హైదరాబాద్(జనంసాక్షి):** సీఎం రేవంత్ రెడ్డితో మహీంద్ర గ్రూపు చైర్మన్ ఆనంద మహీంద్ర సమావేశమయ్యారు. తెలంగాణలో కొత్తగా ఏర్పాటు చేయబోయే స్కిల్ యూనివర్శిటీలో ఆటోమేటివ్ విభాగాన్ని తీసుకో నున్నట్టు ఆయన తెలియజేశారు. జూబ్లీహిల్స్‌లో సీఎం నివాసంలో ఈ సమావేశం జరిగింది. రాష్ట్రంలో పెట్టుబడుల విషయంపై కూడా ఇద్దరి మధ్య చర్చలు జరిగాయి. స్కిల్‌వర్సిటీలోభాగంకానున్నట్లు ఆనంద్ మహీంద్రా తెలిపారు.

# కమలతో డిబేట్‌కు సిద్ధం:ట్రంప్



సిద్ధమయ్యారు. ఈ మేరకు ఫాక్స్‌న్యూస్ ఆఫర్‌ను ఆయన అంగీకరించారు. ఈవిషయాన్ని ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియా ఖాతాలో తాజాగా వెల్లడించారు. వచ్చే నెలలో వీరి మధ్య డిబేట్ జరగనుంది. సెప్టెంబరు 4న ఫాక్స్ న్యూస్ నిర్వహించే ఈవెంట్‌లో కమలా హారిస్ తో డిబేట్ జరిపేందుకు అంగీకరించా. వాస్తవానికి ఇదే తేదీన ఏబీసీ ఛానల్‌లో జో బైడెన్‌తో నేను ముఖాముఖి చర్చలో పాల్గొనాల్సింది. అధ్యక్ష రేసు నుంచి ఆయన వైదొలగడంతో ఆ డిబేట్ రద్దయ్యింది. ఫాక్స్‌న్యూస్ డిబేట్ పెన్సిల్వేనియాలో జరుగుతుంది. బైడెన్‌తో జరిగిన చర్చలోని రూల్స్ అన్నీ దీనికి వర్తిస్తాయి. కానీ ఈసారి పూర్తిస్థాయిలో ప్రేక్షకులు కూడా ఉంటారని ట్రంప్ వెల్లడించారు. అయితే.. ఈ డిబేట్, దాని కండీషన్స్‌కు హారిస్ అంగీకరించారా? లేదా అన్నది మాత్రం ఇంకా తెలియరాలేదు. ట్రంప్‌తో చర్చ గురించి ఆమె ప్రతినిధులు ఇంకా స్పందించలేదు. అయితే, ఆయనతో ముఖాముఖి చర్చకు తాను సిద్ధమేనని గతంలో కమలా హారిస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అప్పటికి ఆమె అభ్యర్థిత్వం ఖరారు కాకపోవడంతో ట్రంప్ దానిపై స్పందించలేదు. తాజాగా హారిస్ పోటీ ఖాయమవడంతో డిబేట్‌కు అంగీకరిస్తున్నట్లు మాజీ అధ్యక్షుడు పేర్కొన్నారు. కమలా హారిస్, ట్రంప్ మధ్య ముఖాముఖి చర్చ జరిగితే.. అది ఈ ఎన్నికల్లో అధ్యక్ష అభ్యర్థుల మధ్య జరగనున్న రెండో డిబేట్ కానుంది. జూన్‌లో బైడెన్, ట్రంప్ మధ్య తొలి డిబేట్ జరిగిన సంగతి తెలిసిందే. ఆ చర్చకు ప్రేక్షకులను అనుమతించలేదు. ఆ డిబేట్ తర్వాతే బైడెన్ అభ్యర్థిత్వంపై సొంత పార్టీ నేతల నుంచి వ్యతిరేకత మరింత తీవ్రమైంది.

# పెట్టుబడుల వేటలో అమెరికా పర్యటనకు సీఎం రేవంత్

చేరుకుంటారు. సియోల్‌లో 12,13 తేదీల్లో ఎల్బీ, శామ్‌సంగ్ సహా వివిధ వ్యాపార సంస్థల అధినేతలతో భేటీ అవుతారు. తెలంగాణలో పెట్టుబడులకు అవకాశం ఉన్న పరిస్థితులు వాళ్లకు వివరించనున్నారు. అనంతరం అక్కడ నుంచి బయల్దేరి హైదరాబాద్ చేరుకుంటారు. పద్నాలుగు రోజుల పాటు ముఖ్యమంత్రి అమెరికా, దక్షిణ కొరియా దేశాల పర్యటన చేయనున్నారు. ఆగస్టు 14 వరకూ సీఎం షెడ్యూల్ కొనసాగనుంది. సీఎం వెంట సీఎస్ శాంతి కుమారి, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబులు సైతం విదేశాలకు వెళ్లనున్నారు. ఆగస్టు 5 వ తేదీన మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అమెరికా వెళ్లనున్నారు. నేటి నుంచి 9 వ తేదీ వరకూ న్యూయార్క్, వాషింగ్టన్, డల్లాస్ , శాన్ ఫ్రాన్సిస్కో, నగరాల్లో పర్యటించనున్నారు. అమెరికాలో పలువురు వ్యాపార వేత్తలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకోనుంది. 5వ తేదీన న్యూయార్క్ కాగ్నిజెంట్ సీఈఓతో భేటీ కానున్నారు. 6న పెప్సికో, హెచ్‌సీఏ ఉన్నతాధికారులతో సమావేశంతో పాటు ఐటి సంస్థలతో భేటీ కానున్నారు. 7న చార్లెస్ స్కాబ్ హెడ్, మహాత్మా గాంధీ మెమోరియల్‌ను సందర్శించనున్నారు. 8వ తేదీన కాలిఫోర్నియాలో ట్రినెట్ సీఈఓ, ఆరమ్, ఆమ్ జెన్ సంస్థల ప్రతినిధులతో భేటీ కానున్నారు. 9న గూగుల్ సినియర్ ప్రతినిధులతో సమావేశం జరిగింది. 10న అమెరికా నుంచి బయలుదేరి 11న దక్షిణ కొరియాకు సీఎం బృందం వెళ్లనుంది. 12న సియోల్‌లో యూయూ పార్మ, కొరియన్ ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ ప్రతినిధులతో సమావేశం కానుంది. 13న హాన్ రివర్ ప్రాజెక్టుపై డిప్యూటీ మేయర్ జూ యంగ్ టాయ్‌తో భేటీ కానుంది. 14న హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు. గడిచిన సారి విదేశాల పర్యటనతో నలబై వేల కోట్ల పెట్టుబడులను రేవంత్ తీసుకొచ్చారు. ఈ పది రోజుల పాటు పారిశ్రామిక దిగ్గజాలతో 52 సమావేశాల్లో పాల్గొననున్నారు. రూ.50 వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు ఉంటాయని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఐటీ, ఫార్మా, ఇతర పరిశ్రమల రంగంలో ఇప్పటికే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టిన పలు అంతర్జాతీయ సంస్థల ప్రధాన కార్యాలయాల్లో కంపెనీల అధిపతులతో సీఎం నేతృత్వంలోని బృందం సమావేశం కానుంది.

# నిబంధనల ప్రకారమే ఎల్‌ఆర్‌ఎస్

కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డిప్యూటేషన్‌పై తీసుకోవాలని, ప్రతిపాదనలు పంపిస్తే రెవెన్యూ శాఖ నుంచి సిబ్బందిని సర్దుబాటు చేస్తామని తెలిపారు. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిశీలనకు రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో కూడిన మల్టీ డిసిప్లినరీ బృందాలను ఏర్పాటుచేయాలని ఆదేశించారు. క్రమబద్ధీకరణ దరఖాస్తులపై జారీచేసిన నోటీసులకు సంబంధించిన సమస్యలను నివృత్తి చేసేందుకు అన్ని జిల్లా కలెక్టరేట్‌లు, స్థానిక సంస్థల కార్యాలయాల్లో సహాయ కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ, మున్సిపాలిటీ లు మినహా మిగిలిన ప్రాంతాల దరఖాస్తులను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షిస్తారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియలో భాగస్వాములయ్యే అన్ని స్థాయిల సిబ్బంది, అధికారులకు తక్షణమే శిక్షణ చేపట్టాలని అన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ విధివిధానాలను విడుదల చేసిన నేపథ్యంలో అమలుకు అవసరమైన కార్యాచరణను వెంటనే చేపట్టాలని, జిల్లా కలెక్టర్‌లు ఈ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. హెచ్‌ఎండీఏ పరిధిలో ఉన్న ఏడు జిల్లాల్లో అత్యంత విలువైన భూములు ఉన్నాయని ఈ జిల్లాల్లో లే అవుట్ల క్రమబద్ధీకరణ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.తమ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రణాళికాబద్ధమైన స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని తెలిపారు. వారి ఆస్తులకు చట్టపరమైన గుర్తింపుతో సహా ఆమోదించిన లే అవుట్ల ద్వారా అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఆమోదించిన లేఅవుట్ యజమానులు, ఇంటి నిర్మాణాలకు భవన నిర్మాణ అనుమతులు పొందేందుకు, బ్యాంకు రుణాలు పొందేందుకు, కొనుగోలు చేయడానికి, విక్రయించడానికి సహాయపడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# హిమాచల్‌లో కుంభవృష్టి

కాళీమాతా ఆలయం వద్దకు పారిపోయి, తల దాచుకున్నాం. ఈ వినాశనంలో మా ఇల్లు ఒక్కటే మిగిలింది. నా కళ్ల ముందే అంతా కొట్టుకుపోయింది. ఇప్పుడు ఇక్కడ ఎలా, ఎవరితో ఉండాలో తెలియదని అనిత తీవ్ర ఉద్వేగానికి గురయ్యారు. అదే గ్రామానికి చెందిన బఖ్షి రామ్‌కు ఈ విలయం తీరనినష్టాన్ని మిగిల్చింది. ఆమె 14 మంది కుటుంబసభ్యులను కోల్పోయింది. వారంతా ఈ వరదల్లో కొట్టుకుపోయారు. తెల్లవారుజామున నాకు ఈ విషయం తెలిసింది. నేనప్పుడు రాంపూర్‌లో ఉండటంతో ప్రాణాలతో ఉన్నాను. వెంటనే నేను ఇంటికి వచ్చి చూస్తే ఏమీ మిగల్లేదని చెప్పారు. తనవాళ్లు ఎవరైనా సజీవంగా ఉంటారేమోనని, ఆమె వెతుకుతున్న తీరుతో అక్కడున్నవారి కళ్లు చెమర్చుతున్నాయి. గల్లంతైన వారికోసం ముమ్మర గాలింపుచర్యలు చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు. వారి జాడను కనిపెట్టేందుకు డ్రోన్లను సైతం మోహరించినట్లు చెప్పారు. ఇప్పటివరకు 8 మృతదేహాలను స్వాధీనం చేసుకోగా.. 50 మందికి పైగా గ్రామస్థుల ఆచూకీ తెలియాల్సిఉంది. డిస్ట్రిక్ట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ఉన్నతాధికారి డీసీ రాణా మాట్లాడుతూ.. 60కి పైగా ఇళ్లు కొట్టుకుపోయాయని తెలిపారు. సమేజ్ ఖాడ్ నుంచి రాకపోకలు సాగించే రోడ్డు మొత్తం ధ్వంసమైందని,



పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇదిలాఉంటే.. ఉత్తరాదిని వరుణుడు వణికిస్తున్నాడు. ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్‌కు చేరుకొనే మార్గంలో యాత్రికులు చిక్కుకుపోవడంతో వారిని ఆదుకొనే చర్యల్లో భారత వాయుసేన హెలికాప్టర్లు కూడా పాల్గొంటున్నాయి. ప్రస్తుతానికి యాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు. మార్గాన్ని పునరుద్ధరించేవరకు యాత్రికులు నిరీక్షించాలని జిల్లా యంత్రాంగం సూచించింది.

# కూచిపూడి నర్తకి యామినీ కృష్ణమూర్తి కన్నుమూత



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ప్రముఖ భరతనాట్య, కూచిపూడి నర్తకిగా ఖ్యాతిగాంచిన యామినీ కృష్ణమూర్తి (84) కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత అనా రోగ్య సమస్యలతో గత కొంతకాలంగా బాధపడు తున్న ఆమె.. ఢిల్లీలోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. ఆంధ్రప్ర దేశ్‌లోని మదనపల్లెలో 1940లో జన్మించారు. యా మినీకి 1968లో పద్మశ్రీ, 2001లో పద్మభూషణ్, 2016లో పద్మ విభూషణ్ పురస్కారాలతో కేంద్ర ప్రభుత్వం సత్కరించింది. గతంలో తితిదే ఆస్థాన నర్తకిగా కూడా ఆమె సేవలందించారు. ఢిల్లీలో 'యామినీ స్కూల్ ఆఫ్ డ్యాన్స్' స్థాపించి ఎంతో మంది యువతకు భరత నాట్యం, కూచిపూడి నృత్యంలో శిక్షణ ఇచ్చారు. ఏ ప్యాషన్ ఫర్ డ్యాన్స్ పేరుతో పుస్తకం రచించారు.

# పలువురు ఐఎఎస్‌ల బదిలీ

ఆయ నను రవాణా, హౌసింగ్ జనర ల్ అడ్మినిస్ట్రేషన్ ప్రత్యేక కార్య దర్శిగా నియమించింది. స్మార్ట్ గవర్నెన్స్‌తోపాటు కేంద్రంతో కోఆర్డినేషన్ బాధ్యత ఇచ్చారు. కమర్షియల్ ట్యాక్స్ శాఖ కమిషనర్‌గా ఉన్న శ్రీదేవిని షెడ్యూల్డ్ క్యాస్ట్ డెవలప్‌మెంట్ కమిషనర్‌గా బదిలీ చేసింది. సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీకి వాణిజ్య శాఖకు సంబంధించి అదనపు బాధ్య తలు అప్పగించారు. రెవెన్యూ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ జాయింట్ సెక్రటరీగా హరీష్‌ను నియమించింది. ఉదయ్ కుమార్‌ను మార్కెటింగ్ శాఖకు మార్చారు. ప్రియాంకను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ డిప్యూటీ సెక్రటరీగా మార్చారు. చంద్రశేఖర రెడ్డిని హాకా ఎండీగా బదిలీ చేశారు. శ్రీనివాస్ రెడ్డిని మార్క్‌ఫెడ్ ఎండీగా బదిలీ చేశారు.


# హైదరాబాద్ అంటే డ్రగ్స్ ముఠాలకు హడల్

సంచలన విషయాలు వెల్లడయ్యాయి. మాదకద్రవ్యాల విక్రయాలు జరిపే సమయంలో ఈ ముఠా కనిపించకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. ఆన్‌లైన్లో డబ్బులు చెల్లిస్తే రెండు గంటల తర్వాత డ్రగ్స్ ఎక్కడ పెట్టారో వాట్సాప్ ద్వారా లొకేషన్ షేర్ చేస్తోంది. ఎవరికి అనుమానం రాకుండా చెత్త డబ్బాల్లో రెడ్ కలర్ కవర్‌లో.. చెట్టు కింది భాగంలో బ్లూకలర్ కవర్‌లో.. రోడ్డు పక్కనే ఉన్న బండ్ల కింద పెట్టి డ్రగ్స్ విక్రయాలు చేపడుతున్నారు.



# అన్నదాతకు అందలం

ప్రభుత్వం మొదటి విడతలోనే 4.50 లక్షల ఇళ్లు కట్టిస్తుందని అన్నారు. కేంద్ర బ్జడెట్‌లో తెలంగాణ పేరు ఎత్తలేదని, రాష్టానికి తీవ్ర అన్యాయం చేశారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణి వల్లే బీఆర్‌ఎస్ కొంప మునిగిందన్నారు. ధరణితో అనేక కుటుంబాలు రోడ్డున పడ్డా.. ఇంకా బీఆర్‌ఎస్ నేతలకు సిగ్గు రాలేదని విమర్శించారు. అసెంబ్లీలో నిస్సిగ్గుగా ఇంకా ధరణిని సమర్థించు కుంటున్నారని విమర్శించారు. రైతును రాజు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుందన్నారు. ప్రభుత్వ భూముల్లో సాగుచేసే వారి వివరాలు సేకరించాలని కలెక్టర్‌కు మంత్రి ఆదేశించారు. త్వరలోనే సాగుచేసే అర్హులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తామన్నారు. రానున్న నెల రోజుల్లో 4.5 లక్షల ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్క పథకాన్ని మీ గుమ్మానికి చేరుస్తామని చెప్పారు. భూపాలపల్లికి ఇండస్ట్రియల్ పార్క్ రావడం సంతోషకరమని మంత్రి సీతక్క తెలిపారు. ఉద్యోగాల వేటలో చాలా మంది ప్రజలు ఉపాధి కోసం పట్టణాలకు వెళ్తున్నారని చెప్పారు. మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో మారుమూల ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. వీటి వల్ల భూపాలపల్లి యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని వెల్లడించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ధరణిని తీసుకువచ్చి ఎందరినో ఇబ్బందులు పెట్టారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమాతను తెచ్చి విజయవంతంగా ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. జాబ్ క్యాలెండర్ తెచ్చామని చెప్పారు. స్కిల్ ఇండియా ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రుణమాఫీ జరిగిందని గుర్తుచేశారు. ఇప్పుడు రేవంత్‌డ్డి నాయకత్వంలో ఒకేసారి రూ. 2లక్షల రుణమాఫీ చేశామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.కాంగ్రెస్ పాలనను చూడలేకే బీఆర్‌ఎస్ నేతలు ధర్నాలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మరుసటి రోజు నుండే బీఆర్‌ఎస్ నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారని విమర్శించారు. రుణమాఫీ చేస్తుంటే కూడా జీర్ణించుకోలేక పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం బద్నాం చేయడమే లక్ష్యం గా పెట్టుకున్నారని చెప్పారు. బీఆర్‌ఎస్ నేతలు 7 లక్షల కోట్లు అప్పులు చేసి బయటపడ్డారని తెలిపారు. 10 ఏళ్లలో ఉద్యోగాలు ఇవ్వనీ బీఆర్‌ఎస్ ఇప్పుడు కొలువు కోసం కొట్లాడం సిగ్గుచేటన్నారు. ఉద్యోగాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టిన నాయకులే ఇప్పుడు ధర్నాలు చేయడం విడ్డూరమన్నారు.జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తే తట్టుకోలేక విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. ధరణి వల్ల సామాన్యులు, పేద రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరణిని భూమాతగా మారుస్తామంటే అడ్డుతగులుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూపాలపల్లి జిల్లా ప్రజలకు ఈరోజు చాలా శుభపరిణామం అని అన్నారు. వర్షాలతో దెబ్బతిన్న రహదారుల నిర్మాణానికి 97 కోట్లు మంజూరు చేశామన్నారు..త్వరలోనే ములుగులో స్థల సేకరణ చేసి ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తామన్నారు. ఉద్యోగాలు కూడా పల్లెలలో ఎలా క్రియేట్ చెయ్యగలమో మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో చేస్తామన్నారు. ప్రభుత్వ బాధ్యతలు విస్మరించకుండా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. భూపాలపల్లి జిల్లాలో నీటి వనరులు, ఖనిజ సంపద ఉందని చెప్పారు. అశాస్త్రీయ బద్ధంగా మేడిగడ్డ బ్యారేజి కడితే కుంగిపోవడం ప్రజలంతా చూశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏదో కుట్ర చేసిందని బీఆర్‌ఎస్ నేతలు మాట్లాడటం సరికాదని చెప్పారు. అధికారు లను ప్రజల వద్దకు తీసుకెళ్లడం కోసం ప్రభుత్వం ముందుకు సాగుతుందని వివరించారు. అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ఏర్పాటు చేశామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.ప్రస్తుతం జలాశయం నుంచి 2,66,192 వరదను దిగువకు వదులుతున్నారు. స్పిల్‌వే నుంచి 2,45,750 క్యూసెక్కులు, పవర్‌హౌస్ నుంచి 17,782 క్యూసెక్కులు విడుదలవుతున్నది. జలాశయం నీటిమట్టం 7.991 టీఎంసీలకు గాను ప్రస్తుతం 4.284 టీఎంసీల నిల్వ ఉన్నది.



# దళితబంధు దారి మళ్లితే చర్యలు



గుర్తించాలన్నారు. ఇతరులకు అమ్మారా, బదిలీ చేశారా? అనేది తేల్చాలని సూచించారు. వాటన్నిటిని వారంలోగా గుర్తించి తిరిగి లబ్ధిదారులకు అందించేందుకు ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. దళిత బందు కింద మంజూరైన యూనిట్లను అమ్మడం, బదిలీ చేయడం నేరమని చెప్పారు. మేకలు, గొర్రెలు ఎందుకు చనిపోయాయని డిప్యూటీ సీఎం లబ్దిదా రులను ప్రశ్నించారు. వాటికి బీమా ఇప్పించారా..? అని అడిగారు. బర్రెలు, ఆవులు ఏమయ్యాయి..? వాటిని ఎక్కడ అమ్ముకున్నారని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. సీబీలు, ట్రాలీలను ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ పనులలో ఉప యోగించాలని అధికారులకు సూచించారు. జేసీబీ యజమానులకు, కాంట్రాక్టర్లకు మధ్య అధికారులు అనుసంధాన కర్తలుగా వ్యవహరించాలన్నారు.

**మహిళలకు రూ.20వేల కోట్ల వడ్డీలేని రుణాలు**

తెలంగాణలోని మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రూ.20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ముదిగొండ మండలం కమలాపురంలో మల్లు భట్టి విక్రమార్క పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో భట్టి మాట్లాడుతూ... మధిర నియోజకవర్గంలో కొద్ది రోజుల్లోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులకు శంకుస్థాపన చేయబోతున్నామని తెలిపారు. అంగన్ వాడీలో 3వ తరగతి వరకు ఏర్పాటు చేసి నాల్గోతరగతికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలుకు పంపించే ఏర్పాటుకు నాంది పలికామని అన్నారు. అలాంటి పాఠశాలలు రాష్ట్రంలో ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఇందిరమ్మ డైరీ చిరకాల వాంఛ ఇదని వివరించారు. నియోజకవర్గంలోని మహిళలను పాడి పరిశ్రమలో వాటాదారులుగా చేసి వారిని పారిశ్రామిక వేత్తలుగా చేయడానికి 2014కు ముందే ఇందిరమ్మ డైరీని ప్రవేశ పెట్టామని వెల్లడించారు. నియోజకవర్గంలోని డ్వాక్రా మహిళలకు గేదెలు ఇచ్చి వారిని పరిశ్రమలో వాటా దారులుగా చేస్తామని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా ఆర్థికమంత్రిగా బడ్జెట్ ప్రవేశ పెట్టామని తెలిపారు. నియోజకవర్గంలో మిగిలిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలు త్వరలోనే ప్రారంభిస్తామని మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు.

# కమ్ముకున్న యుద్ధ మేఘాలు

పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దాంతో ఇజ్రాయెల్‌పై ఏ క్షణమైనా దాడులు జరిగే ముప్పు పొంచి ఉంది. ఇరాన్ మద్దతున్న హెజ్‌బొల్లా.. ఇజ్రాయెల్ లోపల దాడులతో బీభత్సం సృష్టించనున్నట్టు తెలుస్తోంది. సైనిక స్థావరాలే కాకుండా సామాన్య పౌరులను లక్ష్యంగా చేసుకోవచ్చని ఇరాన్ అంచనా వేసింది.అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి చేసిన దగ్గరి నుంచి ఇజ్రాయెల్ గాజాలో భీకర దాడులు చేస్తోంది. అప్పటినుంచి సరిహద్దులో హెజ్‌బొల్లాకు టెల్ అవీవ్ సేనలకు మధ్య కాల్పులు జరుగుతున్నాయి.. "హెజ్‌బొల్లా మరిన్ని లక్ష్యాలపై గురిపెట్టొచ్చు. ఇజ్రాయెల్ లోపల దాడులు జరగొచ్చని మేం అంచనా వేస్తున్నాం. తన ప్రతిస్పందనను మిలిటరీ లక్ష్యాలకే పరిమితం చేయదు" అని ఇరాన్ హెచ్చరించింది. మరోపక్క, ఇప్పటికే ఇజ్రాయెల్ భూభాగం దిశగా లెబనాన్ పలు రాకెట్లను ప్రయోగించిన సంగతి తెలిసిందే.ఇదిలా ఉంటే.. టెహ్రాన్‌లో హమాస్ నేత ఇస్మాయిల్ హనియా హత్యకు ప్రతీకారంగా ఇజ్రాయెల్‌పై ప్రత్యక్ష దాడికి ఇరాన్ అగ్రనేత అయతుల్లా అలీ ఖమేనీ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్.. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో మాట్లాడారు. దాడులు జరిగితే అండగా ఉంటామని భరోసానిచ్చారు. టెల్ అవీవ్‌కు అండగా ఉండేందుకు అమెరికా రంగంలోకి దిగింది. పశ్చిమాసియాకు యుద్ధ నౌకలు, ఫైటర్ జెట్లను పంపిస్తోంది. ఇక, ఈ ఏడాది ఏప్రిల్‌లో ఇజ్రాయెల్‌పై ఇరాన్ క్షిపణులు, డ్రోన్లతో దాడి చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో అమెరికా దళాలు ఇజ్రాయెల్‌కు రక్షణగా నిలిచాయి. ఈ వరుస పరిణమాలతో పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే ఎయిరిండియా కూడా ఇజ్రాయెల్‌కు విమాన సర్వీసులను నిలిపివేసింది.

## ఆర్థికభారం, ఒత్తిడి..

## ఢిల్లీలో సివిల్స్ విద్యార్థిని ఆత్మహత్య..

**దిల్లీ(జనంసాక్షి):** వరదల కారణంగా దిల్లీలో ముగ్గురు సివిల్స్ విద్యార్థుల మృతి సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ ఘటన తర్వాత విద్యార్థులు ఎదుర్కొం టున్న సమస్యలు ఒక్కొక్కటిగా వెలుగులో వస్తున్నాయి. ఈ ప్రమాదానికి ముందు ఓ సివిల్స్ విద్యార్థిని ఆత్మ హత్యకు పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఒత్తిడి, ఆర్థిక పరిస్థితుల కారణంగా ఆత్మ హత్య చేసుకున్నట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొ న్నాయి.ఐఏఎస్ కావాలనే లక్ష్యంతో అంజలి మహారాష్ట్ర నుంచి 2022లో దిల్లీకి వచ్చింది. మూడు సార్లు పరీక్ష రాసినా మెరుగైన ఫలితాలు సాధించలేకపోయింది. దీంతో మానసిక ఒత్తిడికి లోనైంది. సూసైడ్ లేఖలో తన మరణానికి గల కారణాలు వివరించింది. "అమ్మ, నాన్న నన్ను క్షమించండి. నేను చాలా విసిగిపోయా. ఒత్తిడి నుంచి బయటకు రావడానికి ఎంతో ప్రయత్నించా. కానీ, నా వల్ల కాలేదు" అని బాధితురాలు పేర్కొంది. ప్పటివరకు అంజలి మూడు సార్లు పరీక్ష రాసింది. కానీ, క్లియర్ చేయలేకపోవడంతో తీవ్ర ఒత్తిడికి గురైంది. దీనికి తోడు నెల నెలా పెరుగుతున్న హాస్టల్ అద్దె భరించలేని ఆమె చివరకు ఆత్మహత్యకు పాల్పడినట్లు స్నేహితురాలు మీడియాకు వెల్లడించింది. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా.. దిల్లీలోని రావూస్ కోచింగ్ సెంటర్ బెస్‌మెంట్‌లోకి వరద నీరు చేరడంతో ముగ్గురు సివిల్స్ విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన ఘటన తీవ్ర ఆందోళనలకు దారి తీసింది. దీనిపై విద్యార్థులు నిరసనలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ విషాదానికి ముందే విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన వెలుగులోకి వచ్చింది.దిల్లీలో చాలామంది విద్యార్థులు ఇరుకైన గదుల్లో ఉంటూ యూపీఎస్సీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు.

# ఎస్సారెస్పీకి పెరుగుతున్న వరదప్రవాహం

**పెరుగుతున్న ప్రాజెక్టు నీటిమట్టం**

**శ్రీశైలం నీటితో నిండుతున్న నాగార్జున సాగర్**

**నల్లగొండ,నిజామాబాద్(జనంసాక్షి):** ఇటీవల కురిసిన వర్షాలకు రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి 23,924 క్యూసెక్కుల వరదనీరు వచ్చిచేరుతోంది. మరోవైపు శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి మిడ్?మానేరుకు నీటి తరలింపు ప్రక్రియ వారం రోజులుగా కొనసాగుతోంది. దీంతో ఆ జలాశయం నీటి నిల్వ క్రమంగా తగ్గుతోంది.నాగార్జున సాగర్ జలాశయానికి భారీగా వరద కొనసాగుతున్నది. ప్రస్తుతం డ్యామ్‌కు ఇన్‌ఫ్లో 4.94 లక్షల క్యూసెక్కులుగా ఉన్నది. ప్రస్తుతం అవుట్ ఫ్లో 27,238 క్యూసెక్కులుగా ఉన్నది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 563.60 అడుగులు ఉన్నది. డ్యామ్ నీటి నిల్వ సామర్థ్యం 312.50 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం నీటి నిల్వ 240.83 టీఎంసీలుగా ఉన్నది. సాగర్ కుడి కాలువకు 6,324 క్యూసెక్కులు.. ఎడమ కాలువకు 1418, ఎల్‌ఎల్‌బీసీ (ఏఆర్‌ఎంపీ)కి మరో 1800 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. మరో వైపు జూరాల ప్రియ దర్శిని డ్యామ్‌కు సైతం వరద ప్రవాహం కొనసాగుతున్నది. జలాశయానికి 2.90లక్షల క్యూసెక్కుల వరద వస్తున్నది.



# దళిత మహిళపై థర్డ్ డిగ్రీ



- బంగారం దొంగతనం కేసులో షాద్‌నగర్ డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ రామ్‌రెడ్డి వీరంగం
- నేరం ఒప్పుకోవాలంటూ కన్నతల్లి ముందే కుమారుడికి చిత్రహింసలు

**షాద్ నగర్, ఆగస్టు 3 (జనంసాక్షి) :** బంగారం దొంగతనం జరిగిందని అనుమానితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు నిర్ధాక్షిణ్యంగా ఓ దళిత మహిళను మగ పోలీసులు చిత్రహింసలకు గురి చేశారు నిజం ఒప్పుకోవాలని తన కన్న కొడుకు ముందే తల్లి కొడుకులను దారుణంగా కొట్టారు కొట్టిన దెబ్బలకు స్పృహ తప్పి మూర్చ పోగా పోలీస్ స్టేషన్ ఆవరణలోని ఫిర్యాదుదారుడితో బాధితురాలి తలకు కాళ్లకు జండ్ బామ్ వ్రాయించారు ఫిర్యాదుదారుడి కారులోనే బాధితులను అర్ధరాత్రి ఇంటికి హుటాహుటిన తరలించారు ప్రస్తుతం దెబ్బలు తిన్న మహిళ తీవ్ర అస్వస్థతతో ఇంట్లో వేదన అనుభవిస్తున్నది.

సైబరాబాద్ పరిధిలోని షాద్ నగర్ పట్టణంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన సునీత భీమయ్య దంపతులను పోలీసులు ఓ దొంగతనం ఆరోపణలపై అదుపులోకి తీసుకున్నారు పక్కింట్లో నివాసముంటున్న నాగేందర్ అనే వ్యక్తి వీరిపై గత నెల 24వ తేదీన షాద్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు తమ ఇంట్లో బంగారం దొంగతనం జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డి మరో నలుగురు పోలీసు సిబ్బంది సునీత భీమయ్య దంపతులను మొదట అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత భర్త భీమయ్యను వదిలేసిన పోలీసులు కుమారుడు 13 ఏళ్ల జగదీష్ తొమ్మిదవ తరగతి చదువుతున్నాడు తల్లి కొడుకులను అదుపులోకి తీసుకొని పోలీసులు తమదైన శైలిలో ఇంటరాగేషన్ చేశారు. డిఐ రాంరెడ్డి సునీతను చిత్రహింసలకు గురి చేసినట్టు బాధితురాలు పేర్కొంది పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చిన రాత్రి తనను బట్టలు విప్పించి కాళ్ల మధ్యన కర్రలు పెట్టి బూటు కాళ్లతో తొక్కుతూ చీర విప్పించి చెడ్డి తొడిగించి మరి కన్న కొడుకు జగదీశ్వర్ ముందే చితకబాదారు. దొంగతనం ఒప్పుకోకపోవడంతో ఆమె కొడుకు అయిన జగదీశ్వర్ ను కూడా అరికాళ్ళపై లబ్బర్ బెల్ట్ తో కొట్టినట్టు బాధితులు పేర్కొన్నారు. కొడుతున్న దెబ్బలకు తాళలేక మూర్చపోయి స్పృహ తప్పిపోగా సునితను ఇంటికి పంపించారు. అది కూడా ఆమెపై ఫిర్యాదు చేసిన వ్యక్తి కారులోనే ఇంటికి పంపించడం గమనార్హం.



**బంగారం దొరికింది..**

నాగేందర్ ఇంట్లో బంగారం పోయిందని ఆరోపణలు ఎదురుకుంటున్న బాధితురాలు సునీత ఇంటి ముందు బంగారం దొరికిందని, ఈ దొంగతనం చేసింది సునీతనేనని ఆరోపణలపై ఆమెను అదుపులోకి తీసుకున్న పోలీసులు అరాచకం సృష్టించారు అయితే మొత్తం 26 ఆరు తులాల బంగారం రెండు లక్షల నగదు పోయిందని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారాని అందులో నుండి ఒక తులం బంగారం నాలుగు వేల రూపాయలు రికవరీ చేసినట్టు పోలీసులు చెబుతున్నారు.

### అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశాం



జరిగిన దారుణ ఘటనపై షాద్ నగర్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డిని వివరణ కోరగా సునీత అనే మహిళపై కేసు నమోదు చేశామని ఆమె పై విచారణ కొన సాగిస్తున్నామని విచారణలో భాగంగా స్టేషన్ కు తీసుకు వచ్చామని అన్నారు. బంగారం ఆమె తీసుకుందని గ్యారెంటీ లేదని అది విచారణలో తేలుతుందన్నారు నాన్ బెయిలబుల్ సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసి పది రోజులు గడుస్తున్న ఇప్పటి వరకు రిమాండ్ ఎందుకు చేయలేదనే విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి పోలీసులు కొట్టిన దెబ్బలతో బాధితురాలికి ఆరోగ్యం బాగాలేకనే రిమాండ్ చేయ్యలేదని కుటుంబ సభ్యులు చెబుతున్నారు..

**- డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ రామ్ రెడ్డి..**

## అక్రమ నిర్మాణాల తొలగింపు



- హైకోర్టు ఆదేశాలతో ఎఫ్‌టిఎల్ పరిధిలోని నిర్మాణాల తొలగింపు

**వరంగల్ ఎంజీఎం, ఆగస్టు 3 (జనంసాక్షి):** హైకోర్ట్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు, పోలీసుల వారి సహకారంతో శనివారం ఉదయం జీడబ్ల్యూఎంసి లిమిట్స్‌లోని ఎఫ్‌టిఎల్ పరిధిలో గల 19 అక్రమ నిర్మాణాలను తొలగించారు. బల్దియా సిటీ ప్లానర్ శైలజ సారధ్యంలో కోట చెరువు ఎఫ్ టి ఎల్ పరిధి లో 4 చిన్న వడ్డేపల్లి చెరువు ప్రాంతం లో 8 నిర్మాణాల తో పాటు హన్మకొండ జిల్లా పరిధి బంధం చెరువు ఎఫ్ టి ఎల్ లో ఉన్న 7 నిర్మాణాలైన ఏసిసి షేడ్స్, కాంపౌండ్ వాల్స్‌ను తొలగించారు.

## విద్యుద్ఘాతంతో రైతు మృతి



**చిట్యాల ఆగస్టు3 (జనంసాక్షి) :** విద్యుద్ఘాతంతో రైతు మృతిచెందిన సంఘటన మండలంలోని ముచినిపర్తి గ్రామ శివారు గుంటూరు పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మోర్తల లక్ష్మారెడ్డి(35) శనివారం తన పంట పొలం బావి వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు మృతునికి భార్య వాణిశ్రీ కూతురు ఉన్నారు మృతుని తండ్రి మల్లారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు

## పారమిత విద్యాసంస్థల్లో ఘనంగా వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 03 (జనంసాక్షి) :** కరీంనగర్ లోని పారమిత విద్యాసంస్థలలో పాఠశాలల అధినేత డా.ఇ.ప్రసాద రావు జన్మదినాన్ని పురస్కరించుకొని ఘనంగా పారమిత విద్యాసంస్థలలో వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులచే ప్రదర్శింపబడిన నృత్య ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. అనంతరం శనివారం పుట్టిన రోజు జరుపుకుంటున్న విద్యార్థులతో కలిసి ప్రసాద్ రావు కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు అందజేశారు. ఈ వేడుకలలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులందరూ కలిసి పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు, స్పందన వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఒక వారం రోజులకు సరిపడా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి వారి అభిమానాన్ని చాటారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రసాద రావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు, రమణ, వి.యు.యం. ప్రసాద్, హన్మంత రావు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, శ్రీకర్, శర్మిష్ఠ, ప్రోగ్రామ్ హెడ్ గోపీకృష్ణ, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్, బీజేపీ మాటలు నమ్మకండి

- రాజన్న ఆలయ అభివృద్ధి చేస్తాం
- రాష్ట్ర బడ్జెట్లో 50 కోట్ల నిధులు
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 (జనంసాక్షి) :** బీఆర్ఎస్, బీజేపీల మాటలు నమ్మవద్దని,రాజన్న ఆలయ అభివృద్ధి చేస్తమని చెప్పిన విధంగా రాష్ట్ర బడ్జెట్లో 50 కోట్ల నిధులు కేటాయించామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు శనివారం సాయంత్రం ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉండి ప్రసాద్ స్కీం లో చేర్చ లేదని, గత ప్రభుత్వం బడ్జెట్లో ఏటా 100 కోట్లు పెడుతామని పెట్టని నాయకులు చిలకపలకలు మాట్లాడడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడ బడ్జెట్ లో నిధులు పెడుతామనీ చెప్పలేదని,గత సిఎం కేసీఆర్ ఏనాడు వీటీడీఏ సమావేశం పెట్టలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాజన్న ఆలయానికి వచ్చి వెళ్లిపోయిన రూ 20 కోట్లు మా ప్రభుత్వం ద్వారా వెనక్కి తెప్పించమన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధికి పని చేస్తామని చెప్పిన విధంగా 2024-25 బడ్జెట్లో రూ 50 కోట్లు పెట్టామని ఇది మా చిత్త శుద్ధి అన్నారు.దీనికి భాజాపా బారాసా నాయకులు ప్రజలకు ఏం సమాధానం చెపుతారని అయన ప్రశ్నించారు. రాష్ట్ర బడ్జెట్లో రాజన్న ఆలయానికి నిధులు కేటాయించలేదని ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేయడం హేయమైన చర్య అన్నారు. ప్రధాన మంత్రి మోడీ వేములవాడ రాజన్న ను దర్శించుకుని ఆలయ అభివృద్ధి అంశంపై ఏం మాట్లాడలేదన్నారు.పరాయి దేశంలో ఉన్న వ్యక్తి మా ప్రభుత్వాన్ని విమర్శించడం వారికి సిగ్గుచేటు అన్నారు. ఆలయ అభివృద్ధికి బడ్జెట్లో నిధులు పెట్టిన మా ప్రభుత్వానికి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన మీరు పాలాభిషేకం చేయాలన్నారు. గత ఎమ్మెల్యే ఇటీవల సోషల్ మీడియాలో మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గానికి 2023-24 లో మంజూరైన రూ 150 కోట్లు మంజూరు చేయాలని అంటున్న మీరు వాటి ప్రొసీడింగ్ కాపీలు ఏవని ఆయన ప్రశ్నించారు.

ఎన్నికల సమయంలో ప్రజలను తప్పుదో పట్టించేందుకే మీరు 150 కోట్లు మంజూరు అని చిత్తుకాగితాల మీద రాసుకున్నారా మీరు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.గత ముఖ్యమంత్రి కెసీఆర్ రాజన్న ఆలయ అభివృద్ధికి ఏటా 100 కోట్ల హామీ నీటి మూటలయ్యాయని, మా ప్రభుత్వం ఆలయ అభివృద్ధికి కమిట్ మెంట్ తో ఉన్నామన్నారు.సాగునీటి రంగానికి ఆనాడు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో నిధులు పెట్టారే తప్ప మళ్ళీ నిధులు పెట్టలేదన్నారు.ఎల్లంపల్లి రెండో దశ కోసం రూ 324 కోట్ల 54 లక్షల కోట్లు బడ్జెట్లో పెట్టించామన్నారు. మూలవాగ్ పై నిర్మిస్తున్న రెండు వంతెనలకు సంబంధించి గత ప్రభుత్వం భూసేకరణ చేయలేదని ఎద్దేవా చేశారు.

తాము ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఆరు గ్యారంటీలు ఒకటి అనంతరం ఒకటి చేస్తున్నామని,రైతులకు ఏక కాలంలో రుణమాఫీ మా ప్రభుత్వం చేస్తుండడంతో మా పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి వాళ్లు బయపడుతున్నారన్నారు. సిరిసిల్లలో బతుకమ్మ చీరలకు సంబంధించిన చెనేత కార్మికుల బకాయిలు గత ప్రభుత్వం చెల్లించకుంటే మేము చెల్లిస్తున్నామన్నారు.ముంపు గ్రామాల నిర్వాసితుల సమస్యలు త్వరలో పరిష్కారం అవుతాయను,భాజాపా బారాసా పార్టీల దిష్టి బొమ్మ దహనం నాటకమన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, కౌన్సిలర్ ఇప్పప్పుల అజయ్,నాయకులు చిలుక రమేష్, పిల్లి కనకయ్య, నామాల లక్ష్మీరాజు, పుల్కం రాజు, అన్నారం శ్రీనివాస్, గూడూరి మధు,రంగు వెంకటేశం గౌడ్, సోమినేని కరుణాకర్,తోట రాజు,కనికరపు రాకేష్ , కత్తి కనకయ్య,పాత సత్యలక్ష్మి,చందు యాదవ్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## బ్యాంకులో దొంగతనానికి యత్నించిన వ్యక్తి అరెస్ట్

- సిసి టీవీ కెమెరాల ద్వారా దొంగను గుర్తించిన పోలీసులు



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో, (జనంసాక్షి) :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండల కేంద్రంలో శుక్రవారం అర్ధరాత్రి దొంగతనానికి యత్నించిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే శుక్రవారం సాయంత్రం బ్యాంకు మేనేజర్ నవీన్ తన సిబ్బందితో రాత్రి 7 గంటల 45 నిమిషాల వరకు విధులు నిర్వహించుకొని బ్యాంకు నుండి వెళ్లిపోయారు. అర్ధరాత్రి 1 గంట 30 నిమిషాలకు బ్యాంకు నిర్వహిస్తున్న ఇంటి యజమాని నుండి మేనేజర్ కు ఫోన్ కాల్ వచ్చింది. బ్యాంకులో దొంగతనం జరిగినట్లు మేనేజర్ నవీన్ కు తెలిపాడు. విషయం తెలుసుకున్న మేనేజర్ నవీన్ సిబ్బందితో కలిసి బ్యాంకుకు వచ్చి పరిశీలించారు. బ్యాంకు తలుపులు పగలగొట్టి ఉండడంతో వెంటనే దహేగాం ఎస్ఐ కే .రాజు కు సమాచారం అందించారు. దీంతో ఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకొని దొంగతనానికి సంబంధించిన దృశ్యాలను సీసీటీవీలో పరిశీలించారు. దొంగతనానికి సంబంధించిన వివరాలను కాగజ్ నగర్ రూరల్ పోలీస్ ఇన్స్పెక్టర్ అల్లం రాంబాబుకు తెలిపారు. ఇన్స్పెక్టర్ రాంబాబు వెంటనే దొంగతనం జరిగిన బ్యాంకుకు చేరుకొని వివరాలను మేనేజర్ను అడిగి పరిశీలించారు. సీ.సీటీవీ కెమెరాల్లో నమోదైన దృశ్యాల ఆధారంగా దొంగతనానికి ప్రయత్నించిన వ్యక్తి దహేగాం మండలంలోని చిన్న ఐనం గ్రామానికి చెందిన అల్ల కొండ రమేష్ గా పోలీసులు గుర్తించారు. అల్ల కొండ రమేష్ చెడు వ్యసనాలకు బానిసై ఇలాంటి దొంగతనాలకు పాల్పడ్డారని తెలిపారు. దొంగతనానికి యత్నించిన అల్లకొండ రమేష్ కు గతంలో నేరచరిత్ర ఏమి లేదని, దహ గాం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ కే .రాజు తెలిపారు. ఈ మేరకు దొంగతనానికి ప్రయత్నించిన వ్యక్తి అల్ల కొండ రమేష్ పై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఎస్సై వివరించారు.

## మత్తు పదార్థాల రవాణాను అరికట్టాలి

- కామారెడ్డి ఎస్పీ సింధు శర్మ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 3 (జనంసాక్షి) :** మత్తు పదార్థాల రవాణాను అరికట్టాలని జిల్లా ఎస్పీ సింధు శర్మ తెలిపారు. శనివారం స్థానిక కార్యాలయంలో నెలవారీ సమీక్ష సమావేశం ఎస్పీ సింధు శర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి డిఎస్‌పి, సిఐలను, ఎస్ఐలను అడిగి కేసు ఫైల్స్ ను పరిశీలించారు.గంజాయి, ఇతర మత్తు పదార్థాలు, పేకాట, జూదం, తదితర వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఉక్కు పాదం మోపాలని సూచించారు.సమగ్ర విచారణతో నేరస్తులకు న్యాయస్థానం ద్వార శిక్ష పడే విధంగా పోలీస్ అధికారులు బాధ్యతగా కృషి చేయాలన్నారు.రోడ్డు ప్రమాదాల నివరణపై అన్ని స్థాయిల అధికారులు మరింత దృష్టి సారించాలని,నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ తెలిపారు.ముఖ్యంగా సైబర్ క్రైమ్ నేరస్తులను పి టి వారెంట్ ద్వారా కోర్టు లో ప్రవేశపెట్టి సైబర్ బాధితులకు భాసటగా నిలవాలని సూచించారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమిత లిమిట్ లో వుండాలని,గ్రేవ్, నాన్-గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏవిధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి అనే విషయాలపై తగు సలహాలు మరియు సూచనలు చేశారు. ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ను త్వరితగతిన పూర్తి చేసి భాదితులకు అండగా నిలవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించి, ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను ఆక్సిడెంట్ పోర్న్ ఏరియాగా గుర్తించి, సైన్ బోర్డు లను ఏర్పాటు చేయించాలని సూచించారు. తరచూ వెహికిల్ చెకింగ్ నిర్వహిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాలని. ముఖ్యంగా ఫేక్ నెంబర్ ప్లేట్స్, నెంబర్ ప్లేట్స్ మార్పు పై ప్రత్యేక దృష్టి సారించి, కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు.నేర నియంత్రణతో పాటు, జరిగిన నేరాలను చేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ, స్వచ్ఛంధంగా వారి గ్రామలలో, ప్రధాన కూడళ్లలో, సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా విజిబుల్ పోలీసింగ్ ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల ఆన్లైన్, మోసాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే నరసింహారెడ్డి, డీఎస్పీలు నాగేశ్వరరావు, సత్యనారాయణ, శ్రీనివాసులు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ జార్జ్, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ మురళి, సీఐలు ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## ఒకే రోజు 300 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్

- అనుమానంతో ఎసిబి దాడులు

**సంగారెడ్డి, ఆగస్ట్3 (జనంసాక్షి) :** జిల్లా నుంచి ఇటీవల బదిలీ అయిన ఓ సబ్ రిజిస్ట్రార్ వెళ్తూ వెళ్తూ పెద్ద ఎత్తున అక్రమాలకు తెరలేపాడు. ఒకే రోజు ఏకంగా 300 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేశాడు. ఒకే రోజు అంత పెద్ద మొత్తంలో డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ కావడంతో అనుమానం వచ్చిన ఏసీబీ అధికారులు దర్యాప్తు చేయడంతో ఆ సబ్ రిజిస్ట్రార్ నిర్వాకం బయటపడింది. సంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో ఒకే రోజు పెద్ద మొత్తంలో డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ కావడంతో ఏసీబీ అధికారులు తాజాగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన డాక్యుమెంట్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీలు చేస్తున్న క్రమంలో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఓ అధికారి కిటికీలో నుంచి రూ.96వేల నగదును బయటకు విసిరివేయడం కలకలం సృష్టించింది.

## నీట్‌లో ర్యాంకులు సిఓఈ విద్యార్థులకు ర్యాంకులు



**బెల్లంపల్లి, ఆగష్టు 3, (జనంసాక్షి) :** తెలంగాణ సాంఘిక సంక్షేమ సీఓఈ బెల్లంపల్లి విద్యార్థులు నీట్ లో మెరుగైన ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఇన్చార్జి ప్రిన్సిపల్ దుర్గం రమాదేవి అభినందించారు. జుమ్మిడి ప్రణయ్ కుమార్ క్యాటగిరి ర్యాంకులో 33462, గోమాస నిఖిల్ 41763, మౌల్కర్ శివక్రిష్ణ 55 626 ర్యాంకులు సాధించినా విద్యార్థులను కళాశాల అధ్యాపక బృందం అభినందించారు. పాఠశాల మరియు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ దుర్గం రమాదేవి గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని అదేవిధంగా ఎంబీబీఎస్ విద్య నేర్చుకుని సమాజంలో సేవ చేయడానికి బెల్లంపల్లి విద్యా ర్థులు ఉండటం పట్ల చాలా ఆనందంగా ఉందని తెలిపారు.

# దేశీయ 'ఐటిఐ'లకు పునర్వైభవం రానుందా!

***23 జూలై 2024న పార్లమెంట్‌లో నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టబడున బడ్జెట్ ప్రసంగం లో ఎంచుకున్న తొమ్మిది ప్రాధాన్య అంశాల్లో వ్యవసాయ రంగం తర్వాత 'ఉద్యోగాలు - నైపుణ్యాలు (ఎంప్లాయ్‌మెంట్ అండ్ స్కిల్స్)' అనబడే అంశానికి ప్రాధాన్యం ఇవ్వడం గమనించాం. యువభారతాన్ని నైపుణ్య భారతంగా మార్చడానికి అవసరమైన చర్యలను తీసుకోవడం జరుగుతుందని, యువతలో కార్పొరేట్/పరిశ్రమల అవసర నైపుణ్యాలను పెంపొందించడానికి ప్రస్తుత ఇండస్ట్రియన్ ట్రేనింగ్ సెంటర్స్ (ఐటిఐ)ను ఆధునీకరిస్తామని ప్రస్తావించడం హర్షదాయకం. స్వాతంత్ర్యానంతరం ఉద్యోగ ఉపాధుల కల్పన ఉద్దేశంతో 'పునరావాస మంత్రిత్వశాఖ' ద్వారా ప్రారంభమైన వృత్తి విద్యా కోర్సులు/సంస్థలు (ఒకేషనల్ ట్రేనింగ్ సెంటర్స్) కాల క్రమంలో ఐటిఐ పేరుతో లక్షల మంది యువత శిక్షణ పొందడం, సత్వరమే ఉద్యోగాల్లో స్థిరపడి దేశాభివృద్ధికి దోహదపడడం అనాదిగా జరుగుతున్నది. నైపుణ్య యువ భారతం నడుంబిగిస్తేనే శత వత్సర స్వాతంత్ర్య వేడుకలు - 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాలు నెరవేరుతాయని నమ్ముతున్నాం.***




**దేశవ్యాప్తంగా 14,993 ప్రభుత్వ ఐటిఐలు:** ఐటిఐ సాంకేతిక సంస్థల ద్వారా సీనియర్ సెకండరీ స్థాయిలో యువతకు ఇంజనీరింగ్, ఇంజనీరింగేతర వృత్తి నైపుణ్యాలు పెంపొందించి ఉద్యోగ సాధన, దేశ ఆర్థికాభివృద్ధికి దోహదపడే విధంగా అమూల్య సేవలను అందిస్తున్నారు. ఢిల్లీ, నిజాముద్దీన్ ప్రాంత ఐటిఐ సంస్థను అతి పురాతనమైనదిగా పేర్కొంటున్నారు. 2021-22 వివరాల ప్రకారం దేశవ్యాప్తంగా 14,993 ప్రభుత్వ ఐటిఐల ద్వారా 2.5 మిలియన్ల యువతకు శిక్షణ కోర్సులు నిర్వహిస్తున్నారు. 2014లో 9.46,000 మంది ఐటిఐ కోర్సుల్లో ప్రవేశాలు పొందగా, 2022 నాటికి 12,40,000 సీట్లు భర్తీ అయ్యాయి. నేటి ఐటిఐ సంస్థలు సమస్యల ఊబిలో చిక్కుకుంటున్నాయి. అర్హత కలిగిన శిక్షకుల కొరత, పాత తరం ప్రయోగ శాలలు, వనరుల కొరత, నియమకాల్లో అశాస్త్రీయ అలసత్వం, అవుట్‌డేటెడ్ సెలబస్, ప్రయోగశాలల్లో ఆధునిక ఎలక్ట్రానిక్ పరికరాల కొరత, ప్రవేశాల్లో అశ్రద్ధ, ఆధునిక కోర్సులు లేకపోవడం, ఐటిఐల పట్ల సరైన అవగాహన కల్పించకపోవడం లాంటి పలు సమస్యలు నేటి ఐటిఐలను పట్టి పీడిస్తున్నాయి. ప్రైవేట్ రంగ ఐటిఐలకు తోడుగా తెలంగాణ ప్రభుత్వ సారథ్యంలో 26 ఇంజనీరింగ్, 12 నాన్-ఇంజనీరింగ్ ఐటిఐలు శిక్షణ ఇస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రైవేట్ ఐటిఐలు ఉండగా 23 ప్రభుత్వ ఐటిఐలు యువతకు శిక్షణలు అందిస్తున్నాయి.

**ఐటిఐ శిక్షణణపొందిన యువతకు అధిక డిమాండ్:** దేశ ఐటిఐల్లో పేరెన్నికగన్న డిల్లీ పూస ఐటిఐ నుండి 2022లో 659 మంది శిక్షణ పొందగా అందులోంచి 409 మంది ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగాలు పొందగా, 101 మంది ఉన్నత విద్యలో ప్రవేశాలు పొందగా, 149 మందికి ఇంకా ఉద్యోగాలు దొరకలేదని తెలుస్తున్నది. తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకొని టాటా టెక్నాలజీస్ సహకారంతో 65 ఎంపిక చేసిన ప్రభుత్వ ఐటిఐలను 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'గా మార్చడం జరుగుతున్నది. ఢిల్లీకి చెందిన ఐటిఐ డిప్లమా పూర్తి చేసిన 72.3 శాతం యువత ఉద్యోగాలకు ఎంపిక అయ్యారు. కొన్ని ఐటిఐల విద్యార్థులు 97 శాతం వరకు ప్లేస్‌మెంట్లు పొందడం జరిగింది. 2023లో తమిళనాడు ఐటిఐ యువత 80 శాతం ఉద్యోగాలకు ఎంపికైనా. గత ఏడాది మహారాష్ట్రకి చెందిన ఐటిఐ శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు భారత్‌లోనే కాకుండా జపాన్, సౌధీ అరేబియా, ఇజ్రాయిల్ లాంటి దేశాల్లో ఉద్యోగాలు పొందడం గమనించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా 'ఇంటర్నేషనల్ ప్లేస్‌మెంట్ సెంటర్స్' కూడా ఏర్పాటు చేయడం ఆహ్వానించదని పరిణామం. కేరళకు చెందిన ఐటిఐ శిక్షణ పొందిన 4,000 మంది యువతకు జర్మనీలో ఉద్యోగాలు లభించడం శుభ వార్తగా తీసుకోవాలి.

నేటి డిజిటల్ యుగంలో పరిశ్రమ వర్గాలు కోరుకుంటున్న కొత్త హంగులు కూర్చిన ఐటిఐలను ఏర్పాటు చేయడంతో పాటు ఆదరణలేని పాత కోర్సులను పాతరేసి, నేటి అవసర ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డాటా అనలటిక్స్ లాంటి కోర్సులకు పట్టం కట్టాలి. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేయి చేయి కలిపి ఐటిఐ సంస్థలను అత్యాధునిక నైపుణ్య కేంద్రాలుగా మార్చాలని కోరుకుందాం, యువ భరతమాతకు నైపుణ్య యువ మాలలను అలంకరింపజేద్దాం.



**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# చట్టసభల గౌరవం కాపాడండి!








**ఎండి.మునీర్**
**సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు**
**9951865223**

***దేశంలోని చట్ట సభలకు ఎంపికవుతున్న వారిలో చాలా మంది చట్ట సభల గౌరవం కాపాడడం లో విఫలం అవుతున్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ లలో, బయట పబ్లిక్ లో మాట్లాడుతున్న పద్ధతి, నోరు జారుతున్న పరిస్థితి చూస్తే, వీళ్ళనా మనం ఎన్నుకున్నది అనిపిస్తున్నది.ఒక్కో సారి కొందరు ఎంపీ లు, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు, సీఎం లు, పీఎం సైతం మాట్లాడుతున్న తీరు చాలా అభ్యంతరకరంగా ఉంటుంది.తెలంగాణ అసెంబ్లీ లో విపక్షం నుంచి ఇటీవలే అధికార పార్టీ లోకి జంప్ చేసిన సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి దానం నాగేందర్, మరో సభ్యుడిని నీ అమ్మ, బయట తిరగనియ్యను, లాంటి బెదిరింపులు మాటలు మాట్లాడుతారు, సీఎం రేవంత్ రెడ్డి ని ఏకవచనం తో బిఆర్ఎస్ సభ్యుడు,మాజీ మంత్రి కేటీఆర్ సంభోదిస్తారు. బడ్జెట్ సమావేశాలు ఏ మాత్రం ఆర్డర్ లో నడిచినట్లు కనిపించలేదు!కొంత మంది అధికార, విపక్ష సభ్యులు మాట్లాడిన తీరును అసెంబ్లీ సమావేశాలు లైవ్ చూసిన వారు ఖండించారు.ఇక ప్రజల సమస్యలు చర్చించి పరిష్కారం చేయాల్సిన సభలో వ్యక్తిగత విషయాలు మాట్లాడడానికే కొంత మంది సభ్యులు సమయం వృధా చేస్తున్నారు.***

అసలు అవసరమే లేని బిఆర్ఎస్ సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి కోసం మాట్లాడడం, ఆమె సీఎం రేవంత్ రెడ్డి మధ్యన సంవాదం ఎందుకు?అంతర్గత చర్చల విషయాలు ప్రజలకు అవసరమా? ఇలాంటి విషయాలు ప్రజలకు అవసరం లేదు.సభ సాంప్రదాయం కు విరుద్ధం గా ఇంకొందరు సభ్యులు మాట్లాడుతారు. సీఎం రేవంత్ రెడ్డి ని ఏకవచనం తో బిఆర్ఎస్ సభ్యుడు సంభోదించినపుడు,దానికి అధికార పక్షం వాళ్ళు అభ్యంతరం వ్యక్తం చేస్తారు.అప్పుడు కేటీఆర్ సీఎం గారు అంటారు, ఏంటిది? ఇదంతా? ఎందుకు?ఇలా ప్రజల సమస్యలు చర్చించాల్సిన చట్ట సభ లో వ్యక్తిగత విషయాల చర్చ ఒక మజాక్ గా మారింది. సభ ఇటీవల నడిచిన తీరు ఏమాత్రం బాగాలేదు!బస్తిమే సవాల్ అంటూ మాట్లాడే సభ్యులు తమ తీరును మార్చుకోవాలి, అలాంటి వారు చట్ట సభలకు ఎందుకు? బస్తిల్లోనే ఉంటే మంచిది! (ఎవరికి వర్తిస్తే వారికే ) ఇదే సందర్భంలో సభలోనే ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఈ విషయం మీద సీరియస్ గా స్పందించారు, దానికి సభ్యుడు నాగేందర్ విచారం వ్యక్తం చేశారు. దీనితో విషయం సద్దుమణిగింది. ఏది ఏమైనా చట్ట సభల్లో సభ్యులు కొంత జుబాన్ సంభాల్కే అన్నట్లే ఉండాలి! తమని తాము కంట్రోల్ చేసుకోవాలి.

### పార్లమెంట్‌లో ఇదే వరుస!

మొన్నటికి మొన్న పార్లమెంట్ లో బీజేపీ సభ్యుడు, మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్, పరోక్షంగా రాహుల్ గాంధీ గురించి కులం మీద తీవ్ర విమర్శ పార్లమెంట్ లో చేస్తే, ఆయన వ్యాఖ్యలను సమర్థిస్తూ, తాను నాన్ బయాలజికల్ అని చెప్పుకున్న మన దేశం పీఎం మోదీజీ ట్వీట్ చేస్తారు.పార్లమెంట్ లోనూ అధికార పక్షం సభ్యుల మాట తీరు తీవ్ర అభ్యంతరకరంగా ఉంటున్నది. కులం మీద, మతం మీద కూడ చాలా చిల్లరగా పార్లమెంట్ లో మాట్లాడేస్తారు,బయట అయితే కనీసం అడ్డుఅదుపు ఉండదు.చట్ట సభలకు వెళుతున్న వారు చట్ట సభల కనీస గౌరవంను కాపాడండి! మీరు వాడుతున్న భాషలో మార్పు రావాలి. చట్ట సభలు అంటేనే అదో వ్యక్తి గత దుషణల వేదిక అనే అభిప్రాయం జనంలో రాకుండా చూసుకోండి! రాజ్యాంగం పై గౌరవం చూపండి!నాలుక జారి మాట్లాడితే మెచ్చుకునే వారు ఎవరు ఉండరు!మీరు ఎదుటి వారిని కించపరిచే విధంగా మాట్లాడి హీరోలు కాలేరు!

### జీరోలు కావద్దు!

అలాంటి వారంతా జీరోలు అయిపోతున్నారు. మనం అలాంటి వారిని చూసాము, చూస్తున్నాము, రానున్న కాలం లోనూ చూస్తాము!నెత్తిన ఎక్కించుకున్నవారే నేలకేసి కొడతారు! కాలం, సమయం ఎప్పుడు ఒకవైపు ఉండదు,మారుతూ ఉంటుంది. అందుకే జాగో, ఇప్పుడు కాకుంటే మరెప్పటికి సాధ్యం కాదు!( ఎవరికి వర్తిస్తే వారికే)ప్రజాప్రతినిధులు గా ప్రజలకు, దేశానికీ, మీ ప్రాంతానికి సేవ చేసే అవకాశం మీకు కలిగింది. అవకాశం ను సద్వినియోగం చేసి, జీవితం ను సార్ధకంచేసుకోండి!స్వార్థం, అహం,తానాషాహీగిరి ని వీడండండి!మరో సారి విజ్ఞప్తి! సుభాన్ సంభాల్కే!

# జనాభా లెక్కలతోనే అభివృద్ధి సంక్షేమం

***దేశ అభివృద్ధికి కావలసిన మానవ వనరులను అందించడంలో దేశ జనాభా బహుముఖ పాత్ర పోషిస్తుంది. జనగణన చట్టం ప్రకారం భారత దేశంలో ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనాభా లెక్కలు సేకరిస్తారు. ప్రతి పది ఏళ్ళకు ఒక సారి లెక్కించే జనాభా లెక్కల సేకరణ.వల్ల జనాభా ఎంత మేరకు పెరిగిందో తెలుసుకోవచ్చు. జన గణన ఆధారంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, అభివృద్ధి ప్రణాళిక, అభివృద్ధి పథకాలు ప్రాజెక్టుల నిర్మాణం విద్య వైద్య రంగాల అభివృద్ధి పథకాలు, ప్రజా సంక్షేమ పథకాల రూపకల్పన జరుగుతుంది. జనాభా లెక్కలు సకాలములో చేపట్టక పోవడం వల్ల పేదరికం' నిరుద్యోగం' ప్రాంతీయ అసమానతలు 'ఆర్థిక అసమానతలు ఆదాయ అసమానతలు స్త్రీ 'పురుష అసమానతలు 'లింగ వివక్ష 'బాల కార్మికులు ' శ్రామికుల వలస వికలాంగుల సంక్షేమం మున్నగు సమస్యల పరిష్కారం పై ప్రత్యక్ష పరోక్ష ప్రభావం ఉంటుంది. జనాభా పెరిగిన దేశం (నిష్పత్తిలో) ప్రభుత్వ రంగంలో పెట్టుబడులు పెరగక పోవడం వల్ల రాజ్యాంగ లక్ష్యమైన ఆర్థిక న్యాయం పంపిణీ న్యాయం ఎండమావిగానే మారింది. జాతీయ శాంపిల్ సర్వే జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ఆర్థిక సర్వే మొదలగు కీలక అధ్యయనాలకు జనాభా లెక్కలు కీలకం అయినప్పటికీ జనాభా గణన 3 యేళ్లు ఆలస్యమైంది.***



కరోనా మహమ్మారి కారణంగా జనాభా లెక్కల సేకరణ ఆలస్యమైంది. పరిస్థితులు చక్కబడినప్పటికి కేంద్ర ప్రభుత్వం జనాభా గణన పట్ల అంతగా ఆసక్తి చూపడం లేదు. ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం జనాభా గణన నిర్వహణ పట్ల స్పష్టత ఇవ్వడం లేదు. జనాభా లెక్కలను వాయిదా వేయడం మీద చూపించే శ్రద్ధ నిర్వహణ పట్ల దృష్టి పెట్టని స్థితి నెలకొనడం వల్ల ప్రజా సంక్షేమం అటకెక్కింది. మన దేశంలో బ్రిటిష్ వారు తొలి జన గణన 1881 సం" లో నిర్వహించారు. బ్రిటిష్ వాళ్ళ పాలన కాలంలో దేశంలో కొన్ని విపత్తులు సంభవించినప్పటికి జనాభా గణన వాయిదా పడలేదు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో జనాభా లెక్కలు సేకరించారు .వాయిదా వేయలేదు. దేశంలో 1918 లో దేశవ్యాప్తంగా స్పానిష్ ఫ్లూ ఏర్పడి ప్రజారోగ్యం దెబ్బతిన్న జనగణన ఆగిపోలేదు. 1921 లో రిజిస్ట్రార్ జనరల్ జనాభా లెక్కల కమిషనర్ కార్యాలయం జన గణన సకాలములో పూర్తి చేసింది. 1947 లో దేశ విభజన జరిగి పాకిస్థాన్ భారత దేశంగా విడిపోయినప్పటికీ జనాభా లెక్కలు ఆగిపోలేదు. బ్రిటిష్ వారి నుండి భారతీయులకు అధికార బదిలీ గందరగోళ పరిస్థితులు ఉన్నప్పటికీ 1951 లో జన గణన యదా విధంగా జరిగింది.

జనాభా లెక్కలు సేకరణ నిర్వహణకు ఒక సంవత్సరం ముందు నుండే ప్రణాళికలు రూపొందించి ఆ ప్రణాళిక ప్రకారం 2020 ఏప్రిల్ సెప్టెంబర్ మధ్య దేశం లోని అన్ని గృహాలకు వెళ్లి గృహాల లో నివాసం ఉంటున్న వ్యక్తుల వివరాలు సేకరించి తర్వాత సంవత్సరం ఫిబ్రవరిలో దేశము లోని మొత్తం జనాభా లెక్కిస్తారు కాని దేశంలో విజృంభించిన కరోనా మహమ్మారి వల్ల జన కదలిక మీద విధించిన నిబంధనలు అమలు వల్ల జనాభా గణన వీలు పడలేదు. కరోనా అనంతరం జనాభా గణన వాయిదా పడుతూనే వుంది. గతంలో జనాభా గణన సరిగ్గా జరుగలేదని సేకరించిన వివరాలు కచ్చితంగా లేవని జనాభా గణన కొత్త పద్ధతిలో చేపడతామని నూతన సాంకేతిక ఎలక్ట్రానిక్ పద్ధతిలో చేపట్టనున్నట్లు దేశ కేంద్ర హెూంమంత్రి అమిత్ షా వెల్లడించారు ఈ సారి జనాభా గణనలో ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా 35 కంటే ఎక్కువ సామాజిక ఆర్థిక కొలమానాల ఆధారంగా జనాభా లెక్కలు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. జన గణన ఆధారంగా జనాభా రిజిస్టర్ ఎలక్టోరల్ రోల్ రిజిస్టర్ 'ఆధార్ కార్డు రేషన్ కార్డు 'పాస్ పోర్ట్ ' డ్రైవింగ్ లైసెన్స్ కు సంబంధించిన వివరాలను డాటాను అప్డేట్ చేసి నవీకరించడానికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చెప్పడం గమనార్హం.

దేశంలో 2024 న లోకసభకు సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయి .ఎన్నికల వల్ల జనాభా లెక్కల సేకరణ చేపట్టే అవకాశాలు లేవు. దేశంలో లోక్ సభ 'రాష్ట్ర విధాన సభల్లో మహిళా రిజర్వేషన్ బీసీ రిజర్వేషన్ జనగణనలో కుల గణన చేపట్టాలని డిమాండ్ బలంగా వున్నందున 2027 లో జరిగే జనాభా లెక్కల్లో పలు అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. జనాభా లెక్కల ప్రకారం లోకసభకు రాష్ట్ర విధాన సభలకు ఎస్సీ 'ఎస్టీ 'మహిళా' బి'సి రిజర్వేషన్ నిర్ధారించడం లోక్ సభ 'విధాన సభ నియోజక వర్గాల పరిధిని నిర్ణయించడం జరుగుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడివిడిగా ప్రవేశ పెట్టే వార్షిక బడ్జెట్ లో ఎస్సీ ఎస్.స్టీల బీ.సీ ల సంక్షేమానికి వ్యవసాయ " పారిశ్రామిక ' సేవా రంగాలకు నిధుల కేటాయింపు జనాభా నిష్పత్తి ప్రకారం చెయ్యాలి .జన గణన తో ఆర్థిక వ్యవస్థలో వృధి' అభివృద్ధి స్థాయిలను అంచనా వేయవచ్చును. దేశంలో వెనుక బడిన ప్రాంతాలు పర్వత ప్రాంతాల ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి సమస్యల పరిష్కారం కోసం జనాభా గణన దిక్సూచి లాగా పనిచేస్తుంది. ప్రభుత్వం జనాభా లెక్కలను నిర్దిష్ట కాలంలో నిర్వహించకపోవడం వల్ల అనేక నష్టాలు జరుగుతున్నాయి. దొంగ ఓట్ల బెడద ప్రభుత్వం జనాభా లెక్కలను సకాలంలో నిర్వహించి వుంటే జనాభా జాబితా తో ఓటర్ల జాబితాను సరిచుకునేది. దీని వల్ల దొంగ ఓటర్ల బెడద నమోదును అడ్డుకునే అవకాశం ఉండేది. దేశవ్యాప్తంగా అనేక నియోజక.వర్గాలలో ఒకే ఓటరు గ్రామీణ ప్రాంతంలో పట్టణ ప్రాంతాల నియోజక వర్గాలలో ఓటర్లుగా నమోదైన సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్ లో నకిలీ ఓటర్లు అధిక సంఖ్యలో రిజిస్టర్ అయినట్లు తెలుస్తోంది. ఇంటి నెంబర్ "నో " అనే పేరు మీద వందల ఓటర్లు నమోదు అయినట్లు తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరో వైపు నకిలీ ఆధార్ కార్డులు పెరిగి పోతున్నాయి. ఆధార్ కార్డ్ రేషన్ కార్డ్ జన్ దన్ ఖాతాలు ఆధార్ కార్డుతో అనుసంధానించడం వల్ల అనేక ప్రభుత్వ ప్రాయోజిత పథకాల ప్రయోజనాలు అసలు లబ్ధిదారులకు అందడం లేదు. నకిలీ వ్యక్తులు ప్రయోజనం పొందుతున్నారు. కేంద్ర ప్రభుత్వం సకాలంలో జనాభా లెక్కలు సేకరిస్తే ఇలాంటి నష్టాలను అరికట్టవచ్చును. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో అటవీ కొండ ప్రాంతాల్లో నివసించే వారికి ఆధార్ కార్డ్ ను అందుబాటులోకి తేవాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరంగా వున్న వారిని అభివృద్ధి సంక్షేమ పథకాలలో భాగస్వాములను చేయాలంటే జనాభా లెక్కలు సేకరించాలి.ఇప్పటికీ దేశంలో 2011లో నిర్వహించిన జనాభా లెక్కల ప్రకారమే రేషన్ కార్డులు జారీ చేయడం వల్ల 10 కోట్ల మంది అసలైన లబ్దిదారులు నష్ట పోతున్నారు ఒక అధ్యయనంలో వెల్లడైంది. జనాభా గణన ఆలస్యం అయితే కోట్లాది లబ్ది దారులు నష్టపోయే ప్రమాదం వుంది. ప్రభుత్వం త్వరిత గతిన సకాలములో జనాభా లెక్కలు పూర్తి చేసేందుకు కార్యాచరణ ప్రణాళికలు చేపట్టాలి. జనగణన పైననే జన సంక్షేమం అభివృద్ధి ఆధారపడి వుంది.

**నేదునూరి కనకయ్య**
**అధ్యక్షులు, తెలంగాణ ఎకనామిక్ ఫోరం**
**కరీంనగర్ 9440245771**

# నన్ను నాలా బతకనివ్వండి

నన్నెందుకలా విచిత్రంగా చూస్తారు?
నేనేం గ్రహాంతరవాసిని కాదే
ఎందుకలా నన్ను వెలివేసినట్టు ప్రవర్తిస్తారు?
నేనేం అంటువ్యాధులున్న రోగిని కాదే
మీరు దేవుళ్ళనే వాళ్ళను
నేను నమ్మలేకపోవచ్చు
అతీంద్రియ శక్తులు
అద్భుత మహిమలు
ఉన్నాయనే మీ మాటను
నేనంగీకరించలేకపోవచ్చు
బాబాల పాదధూళిని
పవిత్రంగా భావించకపోవచ్చు
మీ అభిప్రాయపీఠం మీద
మీరు నిలబడుంటే
నా అభిప్రాయపీఠం మీద
నేనూ అచ్చం అలాగే నిక్కచ్చిగా నిలబడ్డానంతే
మీరు నమ్మిన సిద్ధాంతపు గుహలో
నన్నూ దూరమని రాద్ధాంతం చేస్తూ
బలవంతపెడితే ఎలా?
మానసికంగా ఒత్తిడి చేస్తే ఎలా?
మీకున్నట్టుజి
నాలా బతికే స్వేచ్ఛ
నాకూ ఉంటుంది కదా!
ఏనాడూ, ఏ చోటా
ఏ శాసనమూ లిఖించబడలేదుగా
ఏ నియమమూ రాసిపెట్టబడలేదుగా
మీలాగే ప్రతొక్కరూ పక్కాగా విశ్వసించాలని
మీ దృష్టిలో దేవుళ్ళైన వాళ్ళు
నా దృష్టిలో
అభూత కల్పనలవొచ్చు
సాహిత్యం నుండి పుట్టుకొచ్చి
జీవత్వం నింపుకొని నిలబడ్డ
అద్భుత పాత్రలవ్వొచ్చు
నాకు దేవుళ్ళంటే
ఈ విశాల విశ్వాన్ని నిలుపుతున్న పంచభూతాలే
పగలురాత్రులు మనకు తోడవుతున్న
సూర్యచంద్రులే
మననావరించున్న ఈ సమస్త ప్రకృతే
ఈ భూతలం పైన మనుగడ సాగించి
మన మనుగడకు కారణభూతమైన మహనీయులే
ఈ మాత్రానికే
నన్నెందుకలా చూస్తారు?
నాతో ఎందుకలా ప్రవర్తిస్తారు?
ఒక్క విషయాన్ని మినహాయిస్తే
నేనూ మీలాగే కదా!
మీలోని సామాజిక స్పృహే కదా
నాలోనూ రక్తంలా ప్రవహించేది



**కార్తీక రాజు**
**హనుమకొండ**
**8977336447**

## కన్నీటి పాట

గ్రామాలు మాయం
వయనాడు విలయం
వర్ష బీభత్సం

వికృతి కల్పం
ప్రకృతి కంటతడి
కారణం జనం

మట్టి గుట్టలు
పల్లె జనం సమాధి
రాచ సహాయం

కన్నీటి పాట
చరిత్ర దుఃఖ పుట
మార్పుకు బాట

**రేడియమ్**
**9291527757**

## చినుకుల చమక్కు

వాన చినుకులలో
పిల్లల ఆటల సందడి
మట్టి వాసనతో
మనసు పరిమళించె !
తొలకరి వర్షం రాగానే
ప్రకృతి పరవశించె
మనసు నిండా ఆనందం
వర్షం తెచ్చె సంతోషం
వర్షపు చినుకులు
పచ్చని పచ్చికలో నాట్యం
పూవుల నవ్వుల పండుగ
ప్రకృతి సౌందర్యం.
వాన చినుకుల సవ్వడికి
మనసు మురిసె
చల్లని వాతావరణం
ఆహ్లాదం ఆనందం పెంచె !
మేఘావృతమై ఆకాశము
కురిపించే చినుకులతో తడైన భూమి
లేత సూర్యకిరణాల సంఘటితంగా
నింగిలో రంగుల సింగిడి వెలిసె
పిల్ల పెద్దలకు సంతోషం పంచె !

**సంధ్య సుత్రావె,**
**హైద్రాబాద్,**
**ఫోన్: 9177615967**

# 'పార్లమెంట్'లో ప్రాంతీయ పార్టీని ఆదరించక తప్పు చేశామా!?

కేంద్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్, బిహార్ రాష్ట్రాలకు భారీగా కేటాయింపులు చేసింది. దశాబ్దం తర్వాత కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడడం ఈ రెండు రాష్ట్రాలకు కలిసివచ్చింది. ఈ సారి బీజేపీకి సంపూర్ణ మెజార్టీ రాకపోవడంతో మిత్రపక్షాల మద్దతు అనివార్యమైంది. ఇందులోనూ బిహార్ నుంచి 17 సీట్లు (జేడీయూ 12, లోక్ జనశక్తి 5), ఆంధ్రప్రదేశ్ నుంచి 18 (టీడీపీ 16, జనసేన 2) సీట్లు కీలకంగా మారాయి. అయితే ఆ రెండు రాష్ట్రాలు ప్రత్యేక హెూదా కోసం డిమాండ్ చేసినా.. వాటిని సున్నితంగా తిరస్కరించిన కేంద్రం.. బడ్జెట్ లో మాత్రం నిధుల వర్షం కురిపించింది. ఏపీలో అమరావతి అభివృద్ధికి రూ.15వేల కోట్ల సాయంతోపాటు పోలవరం నిర్మాణానికి సాయం, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు ఇస్తామని వెల్లడించింది. బిహార్ లో రోడ్ల అభివృద్ధికి రూ.26 వేల కోట్ల సాయంతో పాటుగా ఎయిర్ పోర్టులు, మెడికల్ కాలేజీల నిర్మాణం చేపడుతామని పేర్కొన్నది. ఇదే సమయంలో తెలంగాణకు 'గాడిద గుడ్డు' మాత్రమే వచ్చింది. పార్లమెంట్ ఎన్నికల్లో జాతీయ పార్టీలకు పూర్తిస్థాయిలో మద్దతిచ్చి, ప్రాంతీయ పార్టీని పట్టించుకోకపోవడంతోనే ఈ పరిస్థితి ఉత్పన్నమైందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

### నిరసనలు తెలిపినా..

ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డాక రాష్ట్రంలో బీఆర్ఎస్ (అప్పటి టీఆర్ఎస్) అధికారంలోకి రాగా, కేంద్రంలో బీజేపీ అధికారాన్ని చేజిక్కించుకున్నది. అయితే రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ రూపొందించిన విభజన చట్టాన్ని బీజేపీ నేతృత్వంలోని కేంద్రం పట్టించుకోలేదు. ఫుల్ మెజార్టీ ఉండడం, ఏ పార్టీ మద్దతు అవసరం లేకపోవడంతో ఎవరి డిమాండ్లను నెరవేర్చలేదు. అయితే విభజన చట్టంలోని అంశాలతోపాటు వివిధ డిమాండ్లను సాధించేందుకు మొదటి ఐదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వం బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంతో సఖ్యతగానే వ్యవహరించింది. అయినా వివక్ష చూపిస్తుండడంతో మరో ఐదేళ్లు ఓపెన్ గానే నిరసన తెలిపింది. అనేక సమావేశాలను బహిష్కరించింది. అయితే రాష్ట్రంలో మూడో సారి బీఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కేంద్రంలో మూడో సారి కూడా మోడీ నేతృత్వంలోని బీజేపీనే అధికారాన్ని చేజిక్కించుకున్నది. దీంతో నిధులు సాధించుకునేందుకు కాంగ్రెస్ సీఎం అయిన రేవంత్ రెడ్డి మోడీని పెద్దన్న అని పిలిచారు. ఢిల్లీ వెళ్లి ప్రధానితోపాటు కేంద్ర మంత్రులను కలిసి వినతులను అందజేశారు. రాష్ట్ర సమస్యలను వారికి అర్థం చేయించారు. అయినా తెలంగాణకు మొండిచేయే లభించింది. దీంతో నీతి ఆయోగ్ మీటింగ్ ను బహిష్కరించి తెలంగాణ ప్రభుత్వం నిరసన తెలిపింది.

కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది. మిత్రపక్షాలు, ప్రాంతీయ పార్టీల మద్దతు అనివార్యమైంది. బీజేపీ నుంచి ఎనిమిది మంది ఎంపీలు, అందులో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా.. నిధులు తేవడంలో విఫలమయ్యారని స్పష్టంగా అర్థమవుతున్నది. ఎనిమిది సీట్లు ఇచ్చి కాంగ్రెస్ విపక్ష హెూదాకు అండగా నిలిచినా.. తెలంగాణకు నిధులు ఇప్పించడానికి ఒత్తిడి తేవడంలో కాంగ్రెస్ కూడా ఫెయిల్ అయినట్లు తెలుస్తున్నది. ఇదే సమయంలో గతంలోలాగా బీఆర్ఎస్ కనీసం పది సీట్లు గెలిచి ఉంటే.. కేంద్రంలో ఏ ప్రభుత్వం ఏర్పడినా మద్దతు అనివార్యంగా మారి.. డిమాండ్లను నెరవేర్చడంలో కొంత మేరకైనా సక్సెస్ అయ్యే అవకాశముండేదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.



**- ఫిరోజ్‌ఖాన్**
**సీనియర్ జర్నలిస్ట్**
**9640466464**

# పోలీసుల పని తీరు బేష్..!

- మట్కా, పేకాట వంటివి జిల్లాలో ఉండటానికి వీలులేదు
- నూతన చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి
- డైల్-100 కాల్స్‌కు త్వరితగతిన స్పందించాలి






- మల్టీ జోన్-2 ఐజి వి.సత్యనారాయణ

**సంగారెడ్డిప్రతినిధి, ఆగస్టు 3(జనంసాక్షి)**

సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయాన్నిమల్టీ జోన్-2 ఐ.జి వి.సత్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కార్యాలయ ఆవరణ, పోలీసు పరేడ్ గ్రౌండ్ పరిశీలించారు. జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ నూతనంగా ప్రారంభించిన సైబర్ ల్యాబ్, పోలీసు క్యాంటీన్ మరియు వాటర్ ప్లాంట్ గురించి, జిల్లాలో జరుగుతున్న వివిధ రకాల నేరాలు, రోడ్డు ప్రమాదాల నిర్వరణకు తీసుకున్నటువంటి చర్యల గురించి ఐజికి వివరించారు. అనంతరం మల్టీ జోన్-2 ఐజి శ్రీ వి.సత్యనారాయణ పోలీసు అధికారులతో మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాలతో సరిహద్దులు కలిగి ఉండటం వలన పొరుగు రాష్ట్రాల నుండి ఎక్కువ అక్రమ రవాణా జరగటానికి అవకాశం ఉన్నందున వాహనాల తనిఖీ పకడ్బందీగా నిర్వహించాలన్నారు. జిల్లా గుండా ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. జిల్లాలో మట్కా, గంజాయి, పేకాట వంటి నిషేధిత ఆటలు ఆడడానికి వెలులేదని, ఎవరైనా మట్కా నిర్వహిస్తున్నట్లు గాని, గంజాయి పండించినా, అక్రమ రవాణా చేస్తున్నట్లుగాని, మట్కా, పేకాట ఆడుతున్నట్లుగాని గుర్తించినట్లయితే అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని యస్.హెచ్.ఒ లకు సూచించారు. జిల్లాలో ఎవరైన పై చర్యలకు పాల్పడితే సంబంధిత అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడానికి వెనకాడనని అన్నారు. ప్రధానంగా రోడ్డు ప్రమాదాల గురించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాల ఏర్పాటు, అల్మాస్ లైట్స్ ఏర్పాటు చేయడం, అదేవిధంగా బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. అనుక్షణం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. డయల్-100 కాల్స్ విషయంలో బ్లూకోర్ట్ సిబ్బంది త్వరితగతిన స్పందించాలని, అతి తక్కువ కాల వ్యవధిలో నేర స్థలాన్ని చేరుకున్నట్లైతే నేరం యొక్క గ్రావిటీని తగ్గించవచ్చు అని, నేరం జరగకుండ ఆపవచ్చు అన్నారు. అధికారులు సిబ్బంది పోలీసు స్టేషన్ కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని, సత్ ప్రవర్తనతో ఉండాలని సూచించారు. ఫిర్యాది సమస్యను ఓపికగా విని, వారి సమస్య పరిష్కారం దిశగా సూచనలు చేయాలన్నారు. జిల్లా యంత్రాంగం పనితీరు వలన రాష్ట్రంలోనే సంగారెడ్డి జిల్లా ముందు వరుసలో నిలిచిందని, సంగారెడ్డి జిల్లా పోలీసుల పని తీరు బేష్ అన్నారు. జిల్లా ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇద్దరు, ముగ్గురు వ్యక్తులు కలిసి నేరాలకు పాల్పడినట్లైతే ఆర్గనైజ్డ్ క్రైమ్ గా పరిగణించి, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల సమాచారం తెలిసినట్లైతే నెంబర్: 8712656777 కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ. సంజీవ రావ్, సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, పటాన్ చెర్వు డియస్పి రవీందర్ రెడ్డి, జహీరాబాద్ డియస్పి రామ్ మోహన్ రెడ్డి, నారాయణఖేడ్ డియస్పి వెంకట్ రెడ్డి మరియు జిల్లా ఇన్స్పెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరిన దశాబ్దాల కల



## ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, ఆగస్టు 03 (జనంసాక్షి) :**

59 ఎస్సీ ఉపకులాల వర్గీకరణకు సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పునివ్వటం దశాబ్దాలుగా కొనసాగుతున్న సమస్యకు పూర్తిగా న్యాయం జరిగినట్టు అయిందని శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. ఈ మేరకు నియోజకవర్గ స్థాయి దళిత ముఖ్యనేతలతో కలిసి ఎమ్మెల్యే నివాసంలో శనివారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దశాబ్దాలుగా ఎస్సీ ఉపకులాలలోనే ఒకటి, రెండు వర్గాలు మాత్రమే రిజర్వేషన్లను అనుభవిస్తున్నాయని, ఇతరులకు దక్కాల్సిన ఫలాలను సైతం వీరే అందుకొని మిగిలిన ఉపకులాలకు తీరని అన్యాయం చేయడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు ద్వారా దేశంలోని అన్ని దళిత వర్గాలు ఆనందంతో హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నాయని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన నిబంధనల ప్రకారం సుప్రీంకోర్టు తీర్పు ద్వారా అన్ని దళిత కులాలు నేడు సమాన స్థాయిలో ఫలాలను అందుకుంటాయని, తద్వారా సామాజిక న్యాయంతో పాటు అలగారిన కులాల ఎదుగుదలకు మార్గం సుగమమయిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్ ముదిరాజ్, మంత్రి ప్రగడ సత్యనారాయణ, కాశీనాథ్ యాదవ్, వినోద్, మల్లేష్, రాజేందర్, శ్రీనివాస్, వేణుగోపాల్ రెడ్డి, రాజేష్, పింటూ, శ్రీను, సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మల్కాజిగిరి సబ్ రిజిస్టర్‌గా శ్రీకాంత్

**మల్కాజిగిరి,ఆగస్టు 3 (జనంసాక్షి)**

మల్కాజిగిరి నూతన సబ్ రిజిస్టర్‌గా శ్రీకాంత్ శనివారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పనిచేస్తున్న సబ్ రిజిస్టర్ అరవింద్ బాబు రాజేంద్రనగర్ కు ప్రభుత్వం బదిలీ చేయడంతో. ఆయన స్థానంలో వికారాబాద్ సబ్ రిజిస్టార్‌గా పని చేస్తున్న శ్రీకాంత్ ను రాష్ట్ర ప్రభుత్వం మల్కాజిగిరికి బదిలీ చేయడంతో మల్కాజిగిరి సబ్ రిజిస్టర్‌గా శ్రీకాంత్ బాధ్యతలు తీసుకున్నారు. పలువురు డాక్యుమెంట్ రైటర్లు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## గంజాయితో ఉన్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు

**హైదరాబాద్ సిటీ, ఆగస్టు 03(జనంసాక్షి):**



గంజాయితో ఉన్న ఇద్దరు వ్యక్తులను శనివారం అల్వాల్ పోలీసులు అరెస్టు చేశారు. అల్వాల్‌కి చెందిన అంజనీ దోబే, బీహార్ రాష్ట్రానికి చెందిన బోరాబండాలో నివసిస్తున్న ఉత్తమ్ కుమార్ ఉపాధ్యాయ్ లను అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరూ సెక్యూరిటీ జాబ్ చేస్తున్నారని అల్వాల్ పోలీసులు తెలిపారు. వీరి నుండి 4 కిలోల గంజాయితో పాటు 2సెల్ ఫోన్‌లు, 1పల్సర్ బైకు ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులిద్దరిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండుకు తరలించారు.

# కొడంగల్ అభివృద్ధికై అథారిటీ ఏర్పాటు

- భూ సేకరణ కోసం రైతులు సహకరించాలి
- నర్సింగ్ కళాశాల పశు వైద్యశాలలు మంజూరు
- స్థానికులకే ఉద్యోగ ఉపాధి అవకాశాలు
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 3 (జనం సాక్షి):**

అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు భూ సేకరణకు రైతులు సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు.కొడంగల్ ప్రాంత అభివృద్ధి అథారిటీ కింద అభివృద్ధి పనులను చేపట్టేందుకు భూసేకరణ నిమిత్తం శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అప్పాయిపల్లి రైతులతో సమావేశాన్ని నిర్వహించి అభిప్రాయ సేకరణ



చేపట్టారు. భూసేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రైతులకు ఎకరాకు 125 గజాల ఇంటి స్థలాన్ని కేటాయిస్తూ లేఅవుట్ అభివృద్ధి చేసి ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వైద్య (నర్సింగ్) కళాశాల, పశు వైద్య శాలల ఏర్పాటుతో ప్రాంత అభివృద్ధితో పాటు విద్యార్హత మేరకు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు వస్తాయని ఆయన అన్నారు. ఉద్యోగ కల్పనలో ఎలాంటి సందేహాలు వుండకూడదని కలెక్టర్ తెలిపారు. ప్రాంత అభివృద్ధి మూలంగా వ్యాపార పరంగా స్థానికులకు లబ్ధి చేకూరుతుందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా రైతులు తమ అభిప్రాయాలను మెమోరండం ద్వారా తెలియజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్, పశు సంవర్ధక అధికారి పూర్ణ చంద్ర రావు, డీసీహెచ్ఎస్ ప్రదీప్ కుమార్, కొడంగల్ తహసీల్దార్ విజయ కుమార్‌లు పాల్గొన్నారు.

# వణ్య ప్రాణుల సంరక్షణకు కృషి ..!

## చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్

**చేవెళ్ల, ఆగస్టు 03 (జనంసాక్షి)**

వణ్య ప్రాణుల సంరక్షణకు మనమంతా కృషి చేయాలని చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ సత్య సాయి గ్రామర్ హై స్కూల్ లో తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా పట్టణ కేంద్రంలో ర్యాలీ ఘనంగా నిర్వహించారు. చేవెళ్ల వేంకటేశ్వర దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్, పాఠశాల డైరెక్టర్‌లు నల్లా నాయుడు, వినోద్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి పర్యావరణంలోని పచ్చదనాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా సిఐ భూపాల్ శ్రీధర్ మాట్లాడుతూ..మానవ మనుగడకు మూలాధారమైన అడవులను కాపాడి వన్యప్రాణుల సంరక్షణకు మనమెంతో కృషి చేయాలని, అడవుల పెంపకంతో పాటు రహదారుల వెంబడి, గ్రామీణ ప్రాంతాల వీధుల్లో, ప్రభుత్వ




కార్యాలయాల్లో, పాఠశాల ఆవరణలో మొక్కలు విరివిగా పెంచితే మనకు చక్కనైన ఆక్సిజన్ అందించి రోగాల బారిన పడకుండా రక్షిస్తాయని అందుకే వృక్షో రక్షతి రక్షితః అని పెద్దలన్నారని కొనియాడారు, పాఠశాల డైరెక్టర్ నల్లా నాయుడు మాట్లాడుతూ...మనిషి పుట్టింది మొదలుకొని ఆయువు పోయినంక మనల్ని కాల్చే వరకు మనకు తోడు నీడై ఉండేవి వృక్షాలని అన్నారు. అలాంటి వాటిని రాష్ట్ర ప్రభుత్వం 2015 జులై 3 నుంచి చిలుకూరి నుంచి ప్రారంభించిన విషయాన్ని గుర్తుచేశారు. అలాగే పుట్టినరోజు జరుపుకునే రోజుకు గుర్తుగా ప్రతి ఒక్కరూ ఓ మొక్కను నాటాలని విద్యార్థులకు సూచించారు. దాంతో పాటు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని వారు కోరారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి స్నేహలత, శ్రీ అరుణ్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ చెట్లను పెంచడంలో శ్రద్ధగా పాటిస్తూ వనరుల సంరక్షణకు వానలు వస్తాయి, చెట్లను పెంచు ఆక్సిజన్ పీల్చు అనే నినాదాలను ఉదహరిస్తూ చెట్లవల్ల ఆక్సిజన్, మనం వాడే పేపర్, రబ్బరు, కలప లాంటి అనేక ప్రయోజనలు ఉన్నాయని వారు గుర్తుచేశారు. విద్యార్తులు సేవ్ ట్రీస్ సేవ్ లైఫ్, సేవ్ ట్రీస్ సేవ్ఎర్త్, పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు లాంటి నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. హరితహారం ర్యాలికి సహకరించిన బందోబస్తు నిర్వహించిన పోలీసు లకు పాఠశాల బృందం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ఏఓ శివరామ్ ఈ ర్యాలీలో విద్యార్థులతో పాటు పాఠశాల డైరెక్టర్స్, కానిస్టేబుల్ ఆనందం, దశరథ, పాఠశాల ఏఓ మహేందర్ రెడ్డి గారు, పిఈటి లు మల్లేష్, రాము, నవీన్ లు మరియు ఇతర ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# సరళీకృత చెల్లింపుతో భూముల క్రమబద్ధీకరణ

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్

**వికారాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 3 (జనం సాక్షి):**

సరళీకృత చెల్లింపు పథకం (ఎల్ఆర్ఎస్) ద్వారా భూములు క్రమబద్ధీకరణకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ తో పాటు ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో సరళీకృత చెల్లింపు పథకం (ఎల్ ఆర్ ఎస్) ద్వారా భూములు క్రమబద్ధీకరణపై చేపట్టాల్సిన విధి విధానాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు సలహాలు అందించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ..జిల్లాలోని మున్సిపల్, గ్రామపంచాయతీ పరిధిలోని అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ పారిదర్శకంగా చేపట్టాలన్నారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో 20968, గ్రామపంచాయతీల పరిధిలో 12745 క్రమబద్ధీకరణకు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి మార్గదర్శకాలకు అనుగుణంగా పరిష్కార దిశగా అడుగులు వేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ భూములను కాపాడుతూనే ప్రభుత్వ అనుమతి లేని లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణను మూడు దశల్లో



ఎల్ఆర్ఎస్ ప్రక్రియను చేపట్టేందుకు వీలుగా కమిటీలను రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. క్రమబద్ధీకరణ క్రమంలో తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భూముల క్రమబద్ధీకణపై జిల్లా, మండల, మున్సిపాలిటీ పరిధిల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారుల సూచించారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డిపిఓ జయసుధ, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

# దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి




- ధరణి సమస్యల పరిష్కారానికి నూతన ఆర్ఓఆర్ బిల్లుపై ప్రజాభిప్రాయ సేకరణ
- సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 3(జనంసాక్షి)**

ధరణి పెండింగ్ దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ సూచించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై శనివారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ధరణి సమస్యలను పరిష్కరించేందుకు వీలుగా రూపొందించిన నూతన ఆర్ఓఆర్ ముసాయిదా బిల్లు-2024 పై ప్రజల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించేందుకు సీసీఎల్ఏ వెబ్సైట్ ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా కమిషనర్ నవీన్ మిట్టల్ వెల్లడించారు. ఈ నెల 2వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఈ ముసాయిదా బిల్లుపై ప్రజలు ఎవరైనా సరే తమ అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేయవచ్చని అన్నారు. సలహాలు, సూచనలను ఈ మెయిల్ ద్వారా తెలుపవచ్చని సూచించారు. పోస్ట్ ద్వారా కూడా 'ల్యాండ్ లీగల్ సెల్, సీసీఎల్ఏ కార్యాలయం, నాంపల్లి, స్టేషన్ రోడ్, అన్నపూర్ణ హోటల్ ఎదురుగా, అబిడ్స్, హైదరాబాద్ 500001' చిరునామాకు పంపించవచ్చని తెలిపారు. ధరణి దరఖాస్తులను ప్రణాళికాబద్ధంగా పరిష్కరించాలిః కలెక్టర్ వల్లూరి క్రాంతి జిల్లాలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళికాబద్ధంగా పరిష్కరించా లని, సీసీఎల్ఏ కమిషనర్ సూచనల మేరకు వీలైనంత త్వరగా పెండెన్సీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. తహసిల్దార్, రెవెన్యూ డివిజనల్ అధికారి స్థాయిలలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వారం పది రోజుల్లోపు క్లియర్ చేయాలని గడువు విధించారు. సక్సేషన్, పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులను క్షేత్రస్థాయి విచారణ చేపట్టి వెంటదివెంట పరిష్కరించాలని అన్నారు. మండలాల వారిగా పెండింగ్ దరఖాస్తులను రివ్యూ చేసుకోవాలని, సుదీర్ఘ కాలం నుండి పెండింగ్లో ఉన్న వాటిని ముందుగా పరిశీలన జరిపి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించిన ప్రగతి గురించి రోజువారీగా పరిశీలన జరపాలని ఆర్డీఓలకు సూచించారు. కాగా, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పిస్తున్న అర్జీలను ఆయా శాఖలకు బదిలీ చేయడం జరుగుతోందని, వీటిని అత్యంత ప్రాధాన్యతతో సత్వర పరిష్కారం జరిగేలా చూడాలని కలెక్టర్ తహసీల్దార్లకు సూచించారు. అర్జీల పరిష్కారానికి చేపట్టిన చర్యలను తెలియజేస్తూ ఆన్లైన్ లో అప్లోడ్ చేసే సమయంలో వివిధ అంశాలను సవివరంగా పేర్కొనాలని అన్నారు. ఏదైనా అర్జీని తిరస్కరిస్తే, అందుకు గల కారణాలను సహేతుకంగా పొందుపర్చాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ మాధురి , సంబంధిత అధికారులు, ఆయా మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# కేంద్రం ప్రభుత్వం జర్నలిస్టు సంక్షేమానికి కట్టుబడి ఉంది




- బీహార్ కార్మిక శాఖ మంత్రి సంతోష్ కుమార్ సింగ్
- ఎన్‌యుజె(ఐ) సమావేశానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర టిఎస్‌జేయు నేతలు

**భువనగిరి ప్రతినిధి, ఆగస్టు 3 (జనంసాక్షి)**

జర్నలిస్టుల సంక్షేమానికి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉందని బిహార్ రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సంతోష్ కుమార్ సింగ్ అన్నారు. ఎన్‌జేయు జాతీయ సమావేశాలకు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. రాష్ట్రంలో జర్నలిస్టు సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తానని స్పష్టం చేశారు. బీహార్ రాష్ట్రంలోని ససారమ్ జిల్లా కేంద్రంలోని గోపాల్ నారాయణ విద్యాలయ ప్రాంగణంలో శని, ఆదివారాలలో జరుగుతున్న నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఇండియా (ఎన్‌యుజెఐ) జాతీయ కార్యవర్గ సమావేశానికి తెలంగాణ రాష్ట్రం నుంచి పది మంది తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) నాయకులు హాజరయ్యారు. శనివారం మొదటి రోజు సమావేశానికి బీహార్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సంతోష్ కుమార్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎన్ యుజెఐ జాతీయ అధ్యక్షులు అశోక్ మాలిక్, సెక్రటరీ జనరల్ సురేష్ శర్మ, జాతీయ ఉపాధ్యక్షులు నారగొని పురుషోత్తం, టిఎస్‌జెయు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, జాతీయ నాయకులు ఎడ్ల సంతోష్, జల్ది రమేష్, పావుశెట్టి శ్రీనివాస్, చిర్రగోని ఉదయ ధీర్, దొంత సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవయే మా పరమావధి

## చౌకధర దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి

**మహబూబ్ నగర్ ఆగస్టు 3 (జనం సాక్షి)**

ప్రజలకు సేవ చేయుటయే మా పరమావధి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లు మేము పాలకులం కాదు సేవకులమని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ మేకల బండకు మంజూరైన చౌక ధర దుకాణాన్ని (షాప్ నంబర్ 38) ను శివశక్తి నగర్‌లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది ప్రజా ప్రభుత్వమని అందుకే ప్రజా సమస్యలను పరిష్కరించి, ప్రజల చెంతకే అన్ని సౌకర్యాలు తీసుకువచ్చి వారి అవసరాలను తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని సేవలు



అందించటమే మా ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ వాల్మీకి, ఎల్లంగారి భరత్, రవి, షకీల్, ముక్రం, కుర్వ నరేష్, కుమార్, శివ శక్తి యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
04 ఆగస్టు 2024

# నీళ్లు లేక అడుగంటి పోయే పరిస్థితికి చేరుకున్న రిజర్వాయర్లు

## తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజి మంత్రి హరీష్ రావు లేఖ

**సిద్ధిపేట ప్రతినిధి ఆగష్టు 03 (జనం సాక్షి)**

సిద్దిపేట జిల్లాలోని అన్నపూర్ణ (అంతగిరి) రిజర్వాయర్, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్‌లు గత సంవత్సరం ఇదే ఆగస్టు నెలలో అనంతగిరి రిజర్వాయర్‌లో 3.32 టిఎంసీల నీళ్ళు ఉంటే ప్రస్తుతం 0.75 టిఎంసిలు, రంగనాయక సాగర్‌లో 2.38 టి ఎంసిలకు గాను ప్రస్తుతం 0.67 టిఎంసీలు, మల్లన్న సాగర్ 18 టిఎంసీలకు గాను ప్రస్తుతం 8.5 టిఎంసిలు, కొండ పోచమ్మ సాగర్ 10 టిఎంసిలకు గాను ప్రస్తుతం 4.5 టిఎంసీలు మాత్రమే ఉన్నాయి. ఒకవైపు రిజర్వాయర్లలో నీళ్ల లేక, మరోవైపు వర్షాలు కురవక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. పంటలు వేయాలా వద్దా అనే అయోమయంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. గత సంవత్సరం ఇదే సమయంతో పోలిస్తే జిల్లాల పంటల సాగు విస్తీర్ణం కూడ తగ్గి పోయింది. కాబట్టి రాజకీయాలు పక్కనబెట్టి మిడ్ మానెర్ నుండి అన్నపూర్ణ రిజర్వాయర్, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్‌లకు నీటిని పంపింగ్ చేసేలా ఇరిగేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేయాలని, అదేవిధంగా కాలువల ద్వారా నీటిని విడుదల చేసి ఆయకట్టుకు నీళ్లందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా రైతాంగం పక్షాన కోరుతున్నానని లేఖలో పేర్కొన్నారు.



# తల్లిపాలే పిల్లలకు శ్రేయస్కరం

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

తల్లిపాలే చిన్నపిల్లలకు శ్రేయస్కరమని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని శనివారం జిల్లా ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పుట్టిన పిల్లలకు తల్లి పాలు అమృతం లాంటివి అని ఆమె తెలిపారు. పుట్టిన పిల్లలకు ఏడాది వరకు ఖచ్చితంగా తల్లి పాలు తాగించాలన్నారు. కార్యక్రమానికి ఓ తల్లి తీసుకువచ్చిన ముద్దులొలికే చిన్నారి బుగ్గలను కలెక్టర్ ఎంతో ఆప్యాయంగా నిమిరారు. అనంతరం తల్లి పాల వారోత్సవాల ప్రచార పోస్టర్ల ను కలెక్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డా. సౌభాగ్య లక్ష్మి, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డా. రంజిత్ కుమార్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ డా. శైలజ, ఆర్ఎంవో పావని, వైద్యాధికారులు డా. బాలాజీ తదితరులు పాల్గొన్నారు.





# ధరణిలో వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ లాగిన్‌కు పంపించాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో ఆగస్టు 03( జనంసాక్షి)**

ధరణిలో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించి కలెక్టర్ లాగిన్‌కు పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం ధరణి దరఖాస్తుల పెండింగ్ పై ప్రిన్సిపల్ సెక్రటరీ ల్యాండ్ రెవెన్యూ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధరణి కేసులు పెండింగ్ లేకుండా వచ్చిన రెండు మూడు రోజుల్లో పరిష్కరించాలని, ఒక వేళ దరఖాస్తును తిరస్కరించాల్సి వస్తె అందుకు గల నిర్దిష్టమైన కారణాలను చూపిస్తూ తిరస్కరించాలని కలెక్టర్లను సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ ఆర్డీఓ, తహాశీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ధరణి దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని, ముఖ్యంగా సక్సెషన్, మ్యూటేషన్ వంటివి లాగిన్‌లో పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆర్డీవో, తహాశీల్దార్లను ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, ఆర్డీవో పద్మావతి, ఏఒ భానుప్రకాష్, తహాశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



# స్పోర్ట్స్ స్కూల్‌లకు ఎంపికైన విద్యార్థులు

## అభినందించిన కలెక్టర్ ఎమ్మెల్యేలు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

జులై 11న జరిగిన రాష్ట్రస్థాయి సెలక్షన్లో నారాయణపేట జిల్లా నుండి 14 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్‌కి 5 మంది విద్యార్థులు ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్స్‌కి ముగ్గురు విద్యార్థులు కరీంనగర్ స్పోర్ట్స్ స్కూల్స్‌కి 6 మంది విద్యార్థులు సెలెక్ట్ కావడం జరిగింది. వీరిలో 8 మంది అమ్మాయిలు 6 మంది బాలురు ఉన్నారు



విద్యార్థులను జిల్లా కలెక్టర్ శ్రీమతి సిక్తా పట్నాయక్ అడిషనల్ కలెక్టర్ మయాంక్ మిట్టల్, రెవెన్యూ కలెక్టర్ అశోక్, జిల్లా శాసనసభ్యులు పర్నిక, వాకిటి శ్రీహరి అభినందించినారు. విద్యార్థులకు శారీరక మానసిక శిక్షణ వారు క్రీడారంగంలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఎదగడానికి ఈ స్పోర్ట్స్ స్కూల్స్ ఉపయోగపడతాయని ఈ స్కూల్లో చదివిన విద్యార్థులు గవర్నమెంట్ ఉద్యోగాలలో స్పోర్ట్స్ కోట కింద ఎంపిక కావచ్చు అని జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి ఎస్ వెంకటేష్ తెలిపారు.

# విధి నిర్వహణలో అలసత్వం వద్దు

## సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్ బి. అనురాధ

**సిద్ధిపేట టౌన్ ఆగష్టు 03 (జనం సాక్షి)**

పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటినంతరం పోలీస్ స్టేషన్ రికార్డ్స్ సిడి ఫైల్స్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..ప్రతి కేసులో పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుకు రిసిప్ట్ ఇవ్వాలని రిసెప్షన్ సూచించారు. అంకితభావంతో విధులు నిర్వహించాలని,అదే సమయంలో ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై విధులు నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాల గురించి మరియు ప్రజలు ఎవ్వరూ సైబర్ నేరాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి రోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. విపిఓ విలేజ్ పోలీస్ ఆఫీసర్ బుక్స్ తనిఖీ చేశారు, గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తుపదార్థాల వల్ల కలిగే పర్యవసానాల గురించి గురించి స్కూల్ లలో కాలేజీలలో గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలు అమ్మే వారిపై సేవించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచివేయాలని తెలిపారు. గ్రామాలలో మండల కేంద్రంలో అక్రమంగా బెల్టు షాపులు నిర్వహించే వారిపై నిఘా పెంచాలని తెలిపారు ఇసుక అక్రమ రవాణా జరగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపి మధు, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, ఎస్ఐలు కొమురయ్య, చంద్రయ్య, ఐటీ సెల్ ఎస్ఐ నరేందర్, ఏఎస్ఐలు శ్రీనివాస్, ముజీబ్ హెడ్ కానిస్టేబుళ్లు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ధరణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్

**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 3 (జనం సాక్షి)**

హైదరాబాద్ సిసిఎల్ఏ కార్యాలయం నుండి శనివారము వివిధ జిల్లాల కలెక్టర్లతో ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను ఎన్ని పరిష్కరించారని కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఆన్ లైన్‌లో పెండింగ్‌గా ఉన్న ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కారించాలని ఆదేశించారు. సక్సేషన్, మ్యుటేషన్ వంటి దరఖాస్తుల రికార్డులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ బియం. సంతోష్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌గా ఉన్న ధరణి దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణ చేపట్టి ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో కూడా తహసీల్దార్లు ప్రణాళిక బద్ధంగా ప్రతిరోజు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఇంకను ఆర్డీవో, తహసిల్దార్ల లాగిన్‌లో పెండింగ్‌గా ఉన్న ధరణి సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని తెలియజేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో రామచందర్ , కలెక్టర్ కార్యాలయ పాలన అధికారి వీరభద్రప్ప, అన్ని మండలాల తహసీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలు పరిరక్షించడానికె ఫ్లాగ్ మార్చ్

## ఎస్పీ యోగేష్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షించడానికి, ఎలాంటి మతకల్లోహాలు జరగకుండా అరికట్టడానికి, ప్రజల భద్రతపై భరోసా కల్పించడానికి కేంద్ర సాయుధ బలగాలు (ఆర్ఎఏఫ్ ),జిల్లా పోలీసులతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. రాబోయే రోజుల్లో జిల్లాల్లో ఏలాంటి మతకల్లోహాలు, అవాంఛనీయ సంఘటనలు జరిగినా అరికట్టడానికి మరియు ఏరియా పై అవగాహన నిమిత్తం,కేంద్ర సాయుధ బలగాలు త్వరితగతిన జిల్లాకు చేరుకొని శాంతి భద్రతలు పరిరక్షించడానికి ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. కేంద్ర సాయుధ బలగాలు 99 బెటాలియన్ రఫీడ్ యాక్షన్ ఫోర్స్ జిల్లాలో వారం రోజులపాటు నారాయణపేట, మక్తల్, ఉట్కూర్, మరికల్, కోస్గి, మద్దూర్ వంటి మండలాలలో మరియు సమస్యాత్మక గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్‌ను జిల్లా పోలీసులతో పాటు కలిసి నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. శనివారం సాయంత్రం ఫ్లాగ్ మార్చ్‌ను ఎస్పీ ప్రారంభించారు. నారాయణపేట టౌన్‌లోని ఎస్పీ కార్యాలయం నుండి ఆర్డీఓ ఆఫీస్, సావర్కర్ చౌరస్తా, మెయిన్ చౌక్, సరబ్ బజార్, పళ్ళ, హరిజనవాడ, యాద్గిరి రోడ్డు, సత్యనారాయణ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా అనంతరం జాజాపూర్, కోటకొండ గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కిషోర్ కుమార్ రావు, సిఐలు శివశంకర్, రామ్ లాల్, అర్ఐ. నరసింహ, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఆర్ఎఎఫ్ ఇన్స్పెక్టర్లు రవీంద్ర రోషన్, రాజు, జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు తదితరులు పాల్గొన్నారు.



# మానవ మనుగడకు మొక్కలే జీవనాధారం

## బీటీఎం ఫౌండేషన్

**కృష్ణ ఆగష్టు 03 (జనం సాక్షి)**

కృష్ణ మండలం ముడుమాల్ గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్ వన మహోత్సవం కార్యక్రమం, ఆంజనేయ స్వామి దేవాలయం, శివాలయంలో ఆవరణలో బిటియం ఫౌండేషన్ ఆద్వర్యంలో గ్రామ ప్రముఖులు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం సమక్షంలో కొబ్బరి, పనస, అరటి, లక్మణ, బిల్వపత్రి తదితర ఉపయోగకరమైన దాదాపు 70 మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ భాధ్యత తీసుకుని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. విద్యార్థులు ,మొక్కలను నాటి, వాటిని సంరక్షిస్తూ విద్యార్థులకు మంచి సందేశం ఇచ్చారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్తు తరాల వారికి పచ్చని ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలని దానిని కాపాడుకోవడం బాధ్యత మన అందరిదీ, అందరి పైన ఉందని అన్నారు. మొక్కలను గురించి వాటి ప్రాముక్తులను తెలియజేసి విద్యార్థులలో ఉపాధ్యాయులలో కలిసి మొక్కల వాటి పెంచాలి కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిటియం ఫౌండేషన్ చైర్మన్ బి. తిమ్మయ్య, సోఫీ, రవి కుమార్, వెంకటేష్, బి.కృష్ణ, నింగప్ప, చెన్నయ్య గౌడ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ.శేఖర్, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి ఆనంద్, ఉపాధ్యాయులు రాధరాణి, లక్ష్మీ నారాయణ, కుర్మన్న, శ్రీనివాసులు, మీరా కుమారి, అంగన్వాడీ సిబ్బంది, హెల్త్ సిబ్బంది, మధ్యాహ్నం భోజన సిబ్బంది, గ్రామ ప్రజలు వెంకటప్ప, నాగిరెడ్డి, చక్రపాణి, దండు రాఘవేంద్ర, సత్యం, రామప్ప, మారేప్ప, అంజనేయులు, మౌల, మల్లేష్, నరసింహ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





# వనపర్తి జిల్లాకు డీసీసీబీ చైర్మెన్ పదవి దక్కేనా..!




- గతంలో తృటిలో జారిన అవకాశం
- పార్టీ మార్పుతో ఫలితం ఎంత..?
- డీసీసీబీ డైరెక్టర్ మామిళ్ళపల్లి లాబీయింగ్

**వనపర్తి, ఆగష్టు 03 (జనంసాక్షి):**

ఉమ్మడి మహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు (డీసీసీబీ) చైర్మెన్‌గా ప్రస్తుతం ఉన్న నిజాంపాషా అనారోగ్య కారణాల వల్ల పదవికి రాజీనామా చేశారు. పక్షవాతానికి గురైన ఆయన విధులు నిర్వహించలేని స్థితిలో ఉన్నందున పదవికి రాజీనామా చేయడం అనివార్యమైంది. దీంతో డీసీసీబీ వైస్ చైర్మెన్‌గా కనసాగుతున్న మహబూబ్ నగర్ సింగిల్ విండో అధ్యక్షుడైన కోరమోని వెంకటయ్య ఇన్ చార్జీ చైర్మెన్‌గా వ్యవహరిస్తున్నారు. 2001 ఫిబ్రవరిలో జరిగిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు (సింగిల్ విండోలకు) జరిగిన ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను గెలుచుకున్న బీఆర్ఎస్ డీసీసీబీ డైరెక్టర్లుగా 12 మందిని, కాంగ్రెస్ ముగ్గురి ప్రకారం ఉండే విధంగా సర్దుబాటు చేసుకున్నారు. ఈ మేరకు అధికంగా డైరెక్టర్లను కైవసం చేసుకున్న బీఆర్ఎస్ కే డీసీసీబీ పాలకవర్గం పగ్గాలు దక్కాయి. అయితే కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గురునాథ్ రెడి డీసీసీబీ చైర్మెన్ పదవికి అప్పట్లో బీఆర్ఎస్ లో ఉన్న ఎంపిక కావాలని అధిష్టానం వద్ద చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో సింగిల్ విండో అధ్యక్షుడిగా పోటీ చేయకుండానే తన ప్రయత్నాన్ని విరమించుకున్నారు. ఆ సమయంలో డీసీసీబీ చైర్మెన్ అభ్యర్థిత్వం కొరకు తీవ్రస్థాయిలో పోటీ నెలకొంది. వనపర్తి జిల్లా పాన్ గల్ సింగిల్ విండో చైర్మెన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డికి మద్దతుగా అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి డైరెక్టర్లు, ఎమ్మెల్యేల మద్దతు కూడగట్టి దాదాపుగా ఆయన పేరును ఖరారు చేయించారు. మంత్రుల అధిపత్య పోరు జరుగుతున్న నేపథ్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన మరో మంత్రి నాగర్ కర్నూల్ అసెంబ్లీకి చెందిన జక్కా రఘునందన్ రెడ్డిని పోటీకి ప్రోత్సహించారు. మంత్రుల పరస్పర రాజకీయ ఎత్తుగడల దరిమిలా డీసీసీబీ చైర్మెన్ ఎంపిక బీఆర్ఎస్ అధిష్టానం పంచాయతీ వద్దకు చేరుకుంది. తెలంగాణ భవన్ పెద్దలు జోక్యం చేసుకొని ఓ మైనార్టీ అభ్యర్థిని డీసీసీబీ చైర్మెన్ చేసి ఎంపిక సమస్యకు చెక్ పెట్టాలని భావించి మక్తల్ అసెంబ్లీ నియోజక వర్గానికి చెందిన నిజాంపాషాను ఖరారు చేయడంతో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మెన్‌గా ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం గమనార్హం.



**డీసీసీబీ చైర్మెన్ పదవికి ముగ్గురి మధ్య పోటీ**

నిజాంపాషా రాజీనామా చేసినందున నూతన చైర్మెన్ పదవిని ఎలాగైనా తమ పార్టీ కైవసం చేసుకోవాలని అధికార కాంగ్రెస్ పార్టీ తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా అయినందున మరింత ప్రాముఖ్యత సంతరించుకుంది. మెజారిటీ డైరెక్టర్లు బీఆర్ఎస్ వాళ్ళే ఉన్నుటికీ మహబూబ్ నగర్ డీసీసీబీని దక్కించుకునేందుకు ఎక్సైజ్ శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లాలోని ఎమ్మెల్యేలతో సమాలోచనలు చేస్తున్నట్లు తెలిసింది . బీఆర్ఎస్ కు చెందిన ప్రస్తుత వైస్ చైర్మెన్ కోరమోని వెంకటయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీ నుంచి వనపర్తి జిల్లాకు చెందిన మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, షాద్ నగర్ కు చెందిన మంజులా రెడ్డి లాబీయింగ్ చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ డైరెక్టర్ అయిన మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి గత పార్లమెంటు ఎన్నికల్లో మల్లు రవి సమక్షంలో కాంగ్రెస్ లో చేరినప్పటికీ ఆయనను మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యతిరేకిస్తున్నారు. గతంలో విష్ణువర్ధన్ రెడ్డి కొల్లాపూర్ ఎమ్మెల్యేగా పలు సార్లు పోటీ చేయడం, ప్రతి అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ కొరకు తీవ్రంగా పోటీపడుతుండడంతో డీసీసీబీ చైర్మెన్ అయితే భవిష్యత్తులో తనకే ఆస్పిరెంట్ గా మారుతాడనే ఉద్దేశంతో మంత్రి అడ్డుచెప్పుతున్నారని కాంగ్రెస్ పార్టీ వర్గాల ద్వారా తెలుస్తున్నది. అయితే ఎంపీ డాక్టర్ మల్లురవి, స్టేట్ ప్లానింగు బోర్డు వైస్ చైర్మెన్ చిన్నారెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డికే మద్దతు పలుకుతున్న నేపథ్యంలో డీసీసీబీ చైర్మెన్ పదవి వనపర్తి జిల్లా పరిధిలోని పాన్ గల్ సింగిల్ విండోకు దక్కుతుందన్న ఆశాభావం వ్యక్తం అవుతున్నది.

# నర్వ మండల కేంద్రంలో ప్రోటోకాల్‌పై రగడ

## ఎమ్మెల్యే, ఎంపీ జోక్యంతో సద్దుమణిగిన సమస్య

**మక్తల్, ఆగస్టు 3 (జనంసాక్షి)**

శిలాఫలకంపై పార్టీకి సంబంధించిన వ్యక్తి పేరు ఎందుకు రాశారని అట్టి ప్రోటోకాల్‌పై బిజెపి కాంగ్రెస్ కార్యకర్తల మధ్య కొద్దిసేపు వాగ్వివాదం చోటుచేసుకుంది నారాయణపేట జిల్లా నర్వ మండలం సహకార సొసైటీ ఆధ్వర్యంలో ఎరువుల దుకాణం ప్రారంభోత్సవం కార్యక్రమంలో ప్రోటోకాల్‌పై రగడ జరిగింది. ఇట్టి సమస్య చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్ లక్ష్మి కాంత్ రెడ్డి మధ్య వాదన జరిగింది గత 30 సంవత్సరాల నుండి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి సంబంధించిన మండల పార్టీ బాధ్యుల పేర్లు శిలాఫలకాలపై వేయించడం జరిగింది. అదే పద్ధతి ప్రకారంగా ప్రస్తుతం పార్టీ బాధ్యుల పేరు శిలాఫలంపై వేయడం జరిగిందని చైర్మన్ చెప్పడంతో అధికార ప్రోటోకాల్‌పై ఎలాంటి హోదా లేని వ్యక్తుల పేర్లు ఎందుకు వేశారని బిజెపి నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి పార్టీ నాయకులు వాదనకు దిగారు కొద్దిసేపు కార్యాలయం ఆవరణలో వాతావరణం ఉద్రిక్తంగా మారింది ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ ప్రోటోకాల్‌లో అధికారులు జాగ్రత్త వహించాలి. బాధ్యులు కాని వారి పేరు రాయవద్దండి ఏ పార్టీ అధికారం ఉంటే ఆ పార్టీ బాధ్యుల పేర్లు రాయడం తప్పని ప్రోటోకాల్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. అదేవిధంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రోటోకాల్ పై ఇక్కడున్న స్థానిక నాయకత్వం గతం నుండి వచ్చిన ఆనవాయితి ప్రకారం రాశారు తప్ప ఒకరిని తప్పు పట్టడం కాదని వారు సూచించారు. ఇరు పార్టీల నాయకులకు సమస్య జటిలం కాకుండా ఇద్దరు ఏకాభిప్రాయంతో సమస్యను సర్దుమనించారు.



# ఎస్సీ వర్గీకరణపై హర్షం..!



**సంగారెడ్డి, ఆగస్టు 3(జనంసాక్షి)**

ఎస్సీ వర్గీకరణకు సుప్రీం కోర్టు తీర్పును స్వాగతీస్తు హర్షం వ్యక్తం చేసిన మోచి సమగర సంఘం నాయకులు హర్షం వ్యక్తి చేశారు. ఈసందర్భంగా మోచి సమగర సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళలు అర్పించినారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షుడు శ్రీధర్ మహేంద్ర అతిధిగా పాల్గొని మాట్లాడుతూ దశబ్దాలుగా మాదిగ ఉపా కులాలు అయిన మోచి సమగర ఇతర ఉపా కులాలు సరైన రిజర్వేషన్లు లేక విద్య ఉద్యోగ అవకాశాలకు దూరంగా ఉన్నారని సుప్రీమ్ కోర్టు తీర్పు తో ఎస్ సి వర్గీకరణ తో మాదిగ ఉపా కులాలు అయిన మోచి సమగర ఇతర ఉపకులాలకు వర్గీకరణలో రిజర్వేషన్లు వర్తించడం వల్ల మాదిగ ఉపా కులాలు కూడా వెనక బాటు నుండి ఆర్థికంగా, సామజికంగా అభివృద్ధి చెందుతాయని తెలంగాణ ఆంధ్రప్రదేశ రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే సుప్రీమ్ కోర్టు తీర్పు ప్రకారం ఎస్సి వర్గీకరణ చేసి రిజర్వేషన్లు అమలు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా మోచి సమగర సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాజు మార్కుంది మాట్లాడుతూ ఎస్సి ఉపా కులాల్లో భాగమైన మోచి సమగర కులానికి వర్గీకరణలో రిజర్వేషన్లు అమలు చేసి మోచి సమగర కులానికి విద్య ఉద్యోగ ఉపాధి అవకాశలు కల్పించి సామాజిక న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మోచి సమగర సంఘం నాయకులు బాలరాజు,మనోహర్, సుజాత, నర్సింలు పాల్గొన్నారు.

# చేసిన సేవలే గుర్తింపు


**మునిపల్లి,ఆగస్టు 3(జనం సాక్షి):**

ఉద్యోగులు తాను చేసిన సేవలు గుర్తింపు నిస్తాయని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నావాబ్ రాచిరెడ్డి అన్నారు. పదవి విరమణ పొందిన రాంసింగ్ ఠాగూర్‌ని మునిపల్లి మండలం కంకోల్‌లోని ఓ ఫంక్షన్ హల్‌లో జిల్లా లోని వివిధ ప్రాంతాల్లోని అయన అభిమానులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా రాచిరెడ్డి మాట్లాడుతూ రాంసింగ్ సేవా దృక్పధంతో పని చేసి పలువురి మన్ననలను పొందారన్నారు. అయన సేవలు చిరస్మరనీయమని,ఆయనను ప్రతి ఒక్క ఉద్యోగి ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అంకితభావంతో పనిచేసి ప్రజల మన్ననలను పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీవైస్ చైర్మన్ విజయకుమార్, సదాశివపేట మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, నాయకులు నాగరాజు, గుణాకర్, మల్లేశం, జగదీశ్వర్, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.






# పురుషాధిక్యత సమాజంలో ఆడవాళ్ళ పెత్తనం



**కోడళ్ళ కోసం పరితపిస్తున్న పేరెంట్స్...అర్హత లేకున్నా అందలం ఎక్కుతున్న అమ్మాయిలు!! కొడుకు కు ముప్పై ఏళ్లలోపు పెళ్లి కాకుంటే ఆజన్మ బ్రహ్మ చారిగా ఉంటాడనే బెంగ తల్లి దండ్రులను పట్టి పీడిస్తుంది...ఎక్కడ చూసినా మహిళా జనాభా ఎక్కువైనా కూడా ముప్పై ఏళ్ల వరకు అమ్మాయిలు కూడా పెళ్లి ధ్యాస లేకుండా ఉద్యోగం వెలగ బెడుతుండంతో పురుషాధిక్యత సమాజంలో ఆడవాళ్ళ పెత్తనం పెరిగిపోయి పెళ్లి కాని ప్రసాదులు తాళి బొట్టు పట్టుకొని అమ్మాయి కోసం వెంపర్లాడం తో ఈ తరం అమ్మాయిలు చెట్టు ఎక్కి మరి పిల్లవాడి రేజ్యూం చూసి పెదవి విరవడంతో ఒక అమ్మాయికి పదిమంది నిష్పత్తి చొప్పున పెళ్లి చూపుల పరంపర కొనసాగుతూనే ఉంది!! అబ్బాయిలు బెండకాయ ముదిరినట్టు ముదిరి పోతున్న పెళ్లి జాడ లేక విలవిల లాడి పోతున్నారు.**

అమ్మాయిల డిమాండ్ కన్నా ఆమె ను కన్న పేరెంట్స్ కోరికలు చాంతాడు అంత ఉండడం తో పెళ్లి కొడుకులు క్యూ కడుతున్నారు...వాడికి పర్మినెంట్ జాబు ఉండాలి ఒక ఐదెకరాల పొలం ఉండాలి...హైదరాబాద్‌లో కోటి రూపాయల అపార్ట్మెంట్ ఉండాలి...అమ్మాయి మెళ్ళో ఇరవై ఐదు తులాల బంగారం వేయాలి... పెద్ద వివాహ వేదిక లో వెయ్యి మందికి భోజనం పెట్టాలి... అన్న డిమాండ్ ముందు ఉంచడమే కాకుండా అమ్మాయి పెళ్లి అయ్యాకా కూడా జాబ్ చేస్తే ఆ అమ్మాయి సంపాదన తల్లి దండ్రులకు చెందాలి అన్న ప్రధాన డిమాండ్ల ను తలవొగ్గి పెళ్లి పీటల మీదకు అమ్మాయి వచ్చే వరకు వణుకుతూ పెళ్లి పనులు చేసే మగ పెళ్లి వారి బాధలు ఏ పగ వాడికి కూడా వద్దు! ఒక్క తెలుగు రాష్ట్రాలలోనే కాదు దేశం మొత్తం మీద అమ్మాయిల కోరికలు గుర్రాలు అయి పరిగెడుతుంటే భవిష్యత్ భారతంలో వివాహ వ్యవస్థ ఉంటుందా లేక సహజీవన వ్యవస్థ గా మారిపోతుందా అనే భయం విద్యాధికులు, సంప్రదాయ వాదులు పట్టుకుంది..ఎందుకంటే కాలేజీ దాటగానే ఉద్యోగం ఆఫర్ రావడంతో ఇరవై ఐదేళ్ళకే అమ్మాయిలకు ముప్పై వేల ఉద్యోగం దొరకడం...మూడేళ్లలో అది రెట్టింపు కావడంతో సొంత కారు...కావాల్సిన కాస్మెటిక్స్... మాడ్రన్ దుస్తులతో కార్పోరేట్టు కల్చర్‌లోకి వెళ్లి పోతున్న అమ్మాయి లు... పెళ్లి ధ్యాస మరిచి రంగుల ప్రపంచంలో విహరిస్తూ ఆడింది ఆట పాడింది పాట జీవితం కొనసాగుతుంటే, పెళ్లి మీద ద్యాస ఎందుకుంటుంది?!...దానికి తోడు అమ్మాయిల కొలీగ్స్ లలో ఇద్దరో ముగ్గరో డైవర్స్ కేసులు ఉంటే వాళ్ళ ప్రభావం వీళ్ళ మీద పడి, "పెళ్లి చేసుకొని వాడి చెప్పిన మాట వినే కన్నా సోలో లైఫ్ బెటర్" అనే అమ్మాయిల సైకాలజీ వల్ల పెళ్ళిళ్ళు అటు మొగవారికి ఇటు ఆడవారికి సరియైన వయసులో జరగపోవడం, దానికి తోడు అబ్బాయి మంచి వాడా చెడ్డవాడ అని తెలుసుకోవడానికి ఆర్నెళ్ళు సహజీవన యాత్రలు చేసి రావడంతో మోజు తీరి మరో ఎర్నర్ కోసం వెతుకుతున్న ఈతరం యువతుల వల్ల వివాహ వ్యవస్థ పెద్ద కుదుపున కు లోనవుతుంది...కులం చెడ్డ సుఖం దక్కాలనే పెద్దల మాట పెడచెవిన పెట్టి, రంగు రూపు చూసి వాడి బుట్టలో పడి రిజిష్టర్ మ్యారేజ్ చేసుకొని వాడు సకల కళా వల్లభుడు అని తెలుసుకొని అమ్మ గారి ఇంటికి చేరుకుని లబోదిబోమంటే పోయిన మృదుత్వం వస్తుందా?! ఇలా ముప్పై ఏళ్లు గడిచాకా డబ్బున్న ఏజ్ బార్ వాడు దొరికితే వాడితో నైనా సరిగా సంసారం చేస్తుందా అంటే అదీ లేదు! పిల్లలు పుడితే అందం ఎక్కడ మసి బారుతుందో అని ముప్పై ఐదేళ్ల వరకు పిల్లలు కనకుండా టాబ్లెట్లు మింగే అమ్మాయిల అతి ప్రవర్తన వల్ల మనవలు - మనవరాళ్లు కావాలను కునే పేరెంట్స్ ఆశలు అడియాశలు అయి పోతున్నాయి...2024 లో యువతుల పెళ్లి సందడి ముప్పై ఏళ్ళు దాటుతుంది అంటే అమ్మాయిల్లో పెళ్లి ద్యాస కన్నా సంపాదన ద్యాస ఎక్కువగా ఉందనే విషయం తేట తెల్లమవుతుంది! ఏ వయసులో ఆ వయసు ముచ్చట తీరాలని పెద్దలు ఊరికే అనలేదు...అది లేకే నేటి పిల్లల పెళ్ళిళ్ళు ఆలస్యం అవుతున్నాయి...ఎంత మంచి ముహూర్తం పెట్టినా కూడా పెళ్ళిళ్ళు మూడు నాళ్ళ ముచ్చటగా కావడానికి ఆడపిల్లల తండ్రులు మొదటి కా రణం కాగా పిల్లవాడు సెటిల్ కాలేదు...అని అబ్బాయి ఆదాయంపై ఆశలు పెంచుకున్న తల్లిదండ్రులు రెండో కారణం! ముప్పై ఏళ్ల వరకు మహా అయితే అదా చేసుకుంటే యాభై లక్షలు ఉంటాయి కాబోలు కోటి ఆశలు తల్లి దండ్రులు ఉంటే ఆ కోటి వచ్చేసరికి నెత్తి మీద జుట్టు ఊడి పోతూ లేక...చిక్కి శల్యమైన పోరన్ని ఏ పిల్ల పెళ్లి చేసుకోవడానికి ముందుకు వస్తుంది? ఆడపిల్లలు అందరూ మహేష్ బాబు లాంటి అబ్బాయి...ఆయన లా ఆడి కారు ఉండాలని కోరుకోవడంలో తప్పులేదు.... కానీ అలాంటి వరుడు వేటలో ఉన్న ఎంపిక అయ్యే సరికి ఈడు పోయి అనాకారి దొరికితే వాళ్ళ ఆశలు అడి యాశలు అయి పెళ్లయిన ఏడాదికే కోర్టు మెట్లు ఎక్కుతూ డైవర్స్ ఆట మొదలు పెడుతున్నారు ఇక పవిత్ర భారత దేశంలో ఇప్పుడు అత్తలా ఆరళ్ళ కన్నా కోడళ్ళ ఆరాళ్ళు ఎక్కువవుతున్నాయి... పెళ్లయిన ఆర్నేళ్ళకే వేరు కాపురం పెట్టి, అత్త మామలు రాకుండా సూటి పోటి మాటలు అంటూ దూరం పెడుతున్న వనితల అతి ప్రవర్తన వల్ల కుటుంబ వ్యవస్థ బీటలు వారిపోయింది...వృద్ధాప్యంలో కొడుకు కన్నా ఇంటి ముందు శునకం పెంచుకోవడం బెటర్ అనే మైండ్ సెట్‌లో ఓల్డ్ ఏజ్ పేరంట్స్ ఉంటున్నారు...పొరపాటున ఆడపిల్లల కన్నా తల్లి దండ్రులు కూడా అటు అల్లున్ని పంచన చేరలేక. చేరినా కూడా అక్కడ అడ్జెస్ట్ కాలేక మానసిక వేదన తో కుమిలి పోతున్నారు...ఇక ఇద్దరు కొడుకులు ఇద్దరు కూతుళ్లు ఉన్న ఇంట్లో.... పేరెంట్స్ బాధ వర్ణనాతీతం...ఆస్తుల పంచాయతీలు ఒక వైపు ఆదరణ లేక వృద్ధ పక్షులు ఒకరికి ఒకరై ఓదార్చు కుంటు దేవుడు ఎప్పుడు తీసుకు వెళ్తాడా? అని ఎదిరి చూస్తున్నారు! పదేళ్లు ఎత్తుకొని కాలికి ముల్లు అంటకుండా పెంచిన పిల్లలు...సంపాదన పరులు అయ్యాకా తల్లి దండ్రులకు మంచి చెప్పులు కూడా కొనివ్వని దౌర్భాగ్య పరిస్థితి నేడు కనబడుతుంది.! నాలుగు రోజులు పెద్ద కొడుకు...నాలుగు రోజులు బిడ్డ దగ్గర ఉంటే వాళ్లకేం తోడి పెడుతున్నారని కొడుకు - కోడళ్ళ వేధింపులతో ఒంటరి జీవనంలో ఇమడలేక....అటు పిల్లలు ఆదరణ కోల్పోయి కళ్ళ వెంట ధారగా కన్నీళ్లు కారుస్తూ ఎవరూ ముందు పోయినా మరొకరికి కష్టం అని భార్యభర్తలు ఒకరికొకరం ఉన్నామని ధైర్యం చెప్పుకుంటూ జీవనం వెళ్ళ బోస్తున్నారు.! చాలా మంది అత్తమామలు కొడుకు కోడలు నుండి ఆదరణ - ఆప్యాయతతో కోరుకుంటారు. చాలా సందర్భాలు వాళ్లకు అది దూరం అవుతుంది..

**ఈ ఇంటికి నేను మొదటి కోడలు ను అనే ఇగో తల్లిలో బలంగా ఉంటుంది..**

35 సంవత్సరాలకు క్రితం ఈ ఇంటి పరువును నిలబెట్టాను...అలా నువ్వు అణిగి మణిగి ఉండాలని అత్తా కోరుకోవడంలో తప్పు లేదు కానీ ఆనాటి అత్తలు వేరు ఈ నాటి కోడళ్ళు వేరు! ఆనాటి అత్తలకు కావాల్సిన అస్తి ఉండేది...దానికి చూసుకోవడానికి కోడలు కు ఇంటి బాధ్యత అప్పగిం చేది. అయిన ఆనాటి అత్త కోడళ్ళు మధ్య కూడా అభిప్రాయ బేధాలు ఉండేవి...ఇంటి నిండా పనిమనుషులు ఉన్నారు కాబట్టి ఇంటి గుట్టు బయట పడలేదు... ఇప్పుడు అలా కాదు కోడళ్ళు సంపాదన పరులు అయ్యారు. అత్త కొంగు పట్టుకు తిరగాలి అంటే ఏ కోడలు ముందుకు రాదు! ఇప్పుడు కట్నా కానుకల కన్నా స్వేచ్ఛ జీవితం, కోరుకుంటున్న ఈ తరం జంటల వల్ల మానవ సంబంధాలు ఆప్యాయతలు గంగలో కలిసి పోయాయి...మనవలతో అడు కొనివ్వని కోడళ్ళు...అతి గారాబం చేయవద్దని చెప్పే కొడుకుల వల్ల తాత మనవలు ఆత్మీయత మసి బారి పోయింది!కొత్తగా పెళ్లయిన వధువులు తమకు ఇష్టమైన దుస్తులను ధరించడానికి, లేదా వారి తల్లిదండ్రులను ఎప్పుడు తన దగ్గరకు వచ్చి పోతుండాలి అని కోరుకుంటుంది తప్పా అత్తా మామలను ఆదరించాలని అనుకోక పోవడం వల్లే అత్త కోడళ్ళ మధ్య బాగా గ్యాప్ పెరిగిపోతుంది! ఒక వేళ కొడుకు ఇంటికి వెళితే ఆలస్యంగా నిద్ర లేచిన కోడలు... చెప్పులు వేసుకొని ఇంట్లో తిరిగే కోడలు...పూజలు పునస్కారాలు లేకుండా, స్నానం ఆచరించకుండానే వంటింట్లో దోసెలు వేసే కోడళ్ళ పనితీరు వంట బట్టలేక ఏదైనా మాట అత్త గారు అంటే తాను స్వేచ్ఛలేని పంజరంలో చిలుకను అయ్యాయని ఏడుస్తూ బెడ్ రూం లో అలక పాన్పు ఎక్కుతున్న సుందరాంగి మాటలు విని తల్లి పై కోపగిస్తున్న కొడుకుల ప్రవర్తన వల్ల కూడా ఉమ్మడి కుటుంబ వ్యవస్థ బీటలు వారిపోతుంది!! అత్తమామలు కొడుకు ఇంటికి వస్తే హై-సెక్యూరిటీ జైలు లో బంధించి నట్టు కోడలు ఫీలు అవుతుంది.. అత్త 'నియమాలు' కొడలు కు నచ్చవు...కోడలు తీరు అత్తకు నచ్చదు...

పిల్లల యొక్క ఏకైక బాధ్యత ఎలా కోడలు తీసుకుంటుందోఅత్తమామలతో కలిసి జీవించడం కూడా బాధ్యత అనుకునే కోడళ్ళు ఈ కాలంలో చాలా తక్కువ! వృద్ధ అత్తమామలతో కలిసి జీవించడం ప్రతి కోడలికి ఎంతో విజ్ఞాన దాయకం., ఎందుకంటే వారి ప్రతి చిన్న విషయం పట్ల శ్రద్ధ వహించడం వాళు ్ళ చేస్తారు...తెలివైన కోడలు అయితే అత్తా మామలతో ప్రేమ గా ఉంటే సగం పనిభారం తగ్గినట్టే! అత్త గారే వంట చేస్తుంది...మామ గారే పిల్లలను బడికి పంపే బాధ్యత తీసుకుంటారు...కానీ వంటింట్లో ఏదో దోచుకుపోతుంది అని భయపడి కిచెన్లోకి రానివ్వని కోడళ్ళు...కోడలు ఇంట్లో సమకూర్చిన ప్రతి వస్తువు తన కూతురు ఇంట్లో ఉండాలని అనుకునే అత్తల వల్ల ఈ గ్యాప్ ఎక్కువవుతూనే ఉంది! భారతదేశంలో పవిత్రమైన కర్తవ్యంగా అత్త కోడళ్ళు ఉండాలి... కానీ ఈ తరం కోడళ్ళ లో మార్పు వస్తేనే కుటుంబ వ్యవస్థ మళ్ళీ చిగురిస్తుంది.




**ఎల్మటి విమలా రెడ్డి**
**హైదరాబాద్. నాగోల్**

## భూములు క్రమబద్ధీకరణకు తగిన చర్యలు తీసుకోవాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 03 (జనం సాక్షి):**
ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం ఎల్ ఆర్ ఎస్ ద్వారా భూముల క్రమబద్ధీకరణకు జిల్లా కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లకు సూచించారు. శనివారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్, రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, రాష్ట్ర పంచాయతీరాజ్ సెక్రెటరీ లోకేష్, ఉన్నతాధికారులతో కలిసి ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ దరఖాస్తులకు సంబంధించిన భూముల క్రమబద్ధీకరణపై చేపట్టాల్సిన విధి విధానాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు, సలహాలు అందించారు. ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి టీములను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ రెవిన్యూ, పంచాయితీ, మున్సిపాలిటీ, నీటిపారుదల అధికారులతో సమావేశమై మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణపై సమీక్షిస్తూ.. జిల్లాలోని మున్సిపల్, గ్రామ పంచాయతీ పరిధిలలోని ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ పారదర్శకంగా చేపట్టాలని, ఇందుకోసం దరఖాస్తులను క్షుణంగా పరిశీలించి మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రెవిన్యూ, టౌన్ ప్లానింగ్ సూపర్వైజరు, పంచాయితీ సెక్రటరీలతో కలిపి టీముల ఏర్పాటుతో క్షేత్రస్థాయిలో దరఖాస్తులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుల్లో పేర్కొన్న భూములు ప్రభుత్వ, దేవాదాయ, వక్స్, అసైన్డ్ ల్యాండ్, శిఖం, చెరువుల పరిధిలో వున్నాయా లేదా అని పరిశీలించడం జరుగుతుందని, టీముల వద్ద వుండే మొబైల్ యాప్‌ల ద్వారా జిపిఎస్ ద్వారా పరిశీలించి పంపే వివరాలను నీటిపారుదల, రెవిన్యూ, టౌన్ ప్లానింగ్ అధికారులు పరిశీలిస్తారని, తదుపరి దశలో తహాశీలుదార్లు పరిశీలిస్తారని, అనంతరం టౌన్ ప్లానింగ్ అధికారులు లేదా పంచాయితీ అధికారులు మాస్టర్ ప్లాన్, రోడ్ల విస్తరణ నిబంధనలు, జోనల్ నిబంధనలను పరిశీలించి అన్ని సవ్యంగా ఉంటే ఫీజును నిర్ణయించడం జరుగుతుందని, దరఖాస్తుదారులు నిర్ణీత ఫీజు చెల్లించాక స్థానిక సంస్థల అదనపు కలెక్టరు, మున్సిపల్ కమీషనర్ల స్థాయిలో పరిశీలించడం, దరఖాస్తుల్లో లోపాలు ఉంటే తిరస్కరించడం జరుగుతుందని, ఆమోదించిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్లు పరిశిలించి ఆమోదించడం జరుగుతుంది కాబట్టి టీములు క్షేత్రస్థాయిలో ఇచ్చే నివేదికలు కీలకమైనవని, కాబట్టి సరైన టీముల ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టరు పి.బెన్షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, ఆర్డిఓలు అమరేందర్ శేఖర్ రెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి సునంద, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి నర్సింహ్మ, మున్సిపల్ కమీషనర్లు, తహాశీలుదార్లు పాల్గొన్నారు.






## ఆహారం మార్పు ద్వారానే ఆరోగ్యం సురక్షితం

- స్తంభాద్రి హాస్పిటల్ ప్రముఖ వైద్యులు గట్టినేని సురేష్, సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు
- 300 మందికి ఉచితంగా 2డి ఎకో పరీక్షలు చేసిన ప్రముఖ డాక్టర్ పేర్ల హర్షతేజ

**ఖమ్మం, ఆగస్టు 03 (జనం సాక్షి):** అనారోగ్యానికి దూరంగా వుండాలంటే ప్రతి రోజూ సరైన వ్యాయామంతో పాటు, సమతుల్యం కలిగిన ఆహార నియమాలు పాటించడం ద్వారా జీవిత కాలం ప్రతి వ్యక్తి సంతోషంగా జీవితం గడపవచ్చు అని స్తంభాద్రి హాస్పిటల్ ప్రముఖ వైద్యులు గట్టినేని సురేష్, సీపీఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. ప్రతి నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపులో భాగంగా శనివారం ఖమ్మం మంచికంటి పంక్షన్‌లో వైద్య శిబిరం జయప్రదంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజం మారుతున్న తరుణంలో మంచి ఆరోగ్య ఆహారం తీసుకోకుండా నేటి యువతరం పాస్ట్ ఫుడ్ కు అలవాటు పడ్డారని దిని ఫలితంగా తక్కువ వయస్సులోనే తీవ్రమైన అనారోగ్య సమస్యలు మనిషిని చుట్టూముడుతున్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు. రోజూ రోజుకు పెరుగుతున్న జింక్ ఫుడ్ ఫలితంగా కేన్సర్ పెద్ద ఎత్తున పెరుగుతుంది అని, రాబోయే కాలంలో క్యాన్సర్ మరింత విజృంభించక ముందే మనిషి మేలుకోవాలని సూచించారు. ప్రతి రోజూ వ్యాయామాన్ని జీవితంలో ఒక భాగం చేసుకోవాలి అని కోరారు. బలమైన ఆహారం, సమతుల్యంగా వుండే ఆహారం తీసుకోవడం ద్వారా గుండెపోటుకు గురి కావడం చూసుకోవచ్చు అని పేర్కొన్నారు. ప్రతి నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం అభినందించదగ్గ విషయం అని పేర్కొన్నారు. రాబోయే కాలంలో మరిన్ని సేవలు పెంచాలని వారు సూచించారు. మెడికల్ క్యాంపులో 300 మంది ప్రజలకు గుండెకు సంబంధించిన 2డి ఎకో పరీక్షలు పూర్తిగా ఉచితంగా ప్రముఖ డాక్టర్ పేర్ల హర్షతేజ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్తంభాద్రి హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ మేదరమెట్ల అనిల్ కుమార్, గుమ్మడి రాఘవేంద్ర, దొగుపర్తి కృష్ణ సుమంత్ 400 మంది పేషెంట్లకు వివిధ పరీక్షలు నిర్వహించి ఉచితంగా విలువైన మందులు పంపిణీ చేశారు. ప్రముఖ వైద్యులు చీకటి భారివి, కొల్లి ఆనుదీప్, పిల్లలమర్రి సుబ్బారావు, జెట్ల రంగారావు ఆధ్వర్యంలో బిపి, షుగర్, పక్షవాతం పేషెంట్లకు పరీక్షలు నిర్వహించి నెలకు సరిపడా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, నాయకులు వై శ్రీనివాసురావు, పి ఝాన్సీ, వాసిరెడ్డి వీరభద్రం, నర్రా రమేష్, పి వాసు, అఫ్జల్, అరుణ, పి కృష్ణారావు, టి జనార్ధన్, వెంకట్రావు, మెహన్, భద్రం, గుమ్మడి బిక్షం తదితరులు పాల్గొన్నారు

## పచ్చదనంతో కాలనీలకు ప్రత్యేక శోభ సంతరించుకుంటుంది

**ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద**



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 3 (జనం సాక్షి) :** దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బౌరంపేట్ లహరి గ్రీన్ పార్క్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వృక్షో రక్షతి రక్షిత ఆర్గనైజేషన్ నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమానికి మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు ఈ సందర్భంగా కాలనీలో మొక్కలను నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ పచ్చదనంతోనే కాలనీలు ప్రత్యేక శోభను సంతరించుకుంటాయన్నారు. కాలనీ అభివృద్ధి కోసం సంక్షేమ సంఘాలు కష్టపడి పని చేయాలని సూచించారు. నియోజకవర్గంలోని అన్ని కాలనీలను అభివృద్ధి పరచడానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, వీధి దీపాలు, మంచినీటి సమస్య లాంటి మౌలిక వసతులను కల్పించడానికి తాము ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శంబిపూర్ కృష్ణ, డిసిసిబి చైర్మన్ ప్రదీప్ రావు, బరంపేట్ ఫ్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్రెడ్డి, కౌన్సిలర్లు మురళి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, బుచ్చిరెడ్డి, నర్సారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లహరి గ్రీన్ పార్క్ అసోసియేషన్ అధ్యక్షులు శ్యాంప్రసాద్, ఉపాధ్యక్షులు సిహెచ్ విష్ణు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ట్రెజరర్ రవీందర్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ పాల్పడితే కఠిన చర్యలు

**అధైర్య పడొద్దు, ఆత్మహత్య చేసుకోవద్దు : ఎస్పీ సత్యనారాయణ రెడ్డి**




**వికారాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 3 (జనం సాక్షి):** జిల్లాలో విద్యార్థులకు ఇబ్బంది కల్గించిన, ర్యాగింగ్ చేసిన కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకుంటామని. జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఒక ప్రకటనలు తెలియజేశారు. శనివారం జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి జిల్లాలో పని చేస్తున్నా షీ టీం, భరోసా సెంటర్ మరియు కళాజాత బృందం అధికారులతో సమన్వయ సమావేశం లో పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో షీ టీం, కళాజాత బృందం మరియు భరోసా కేంద్రం సమన్వయముతో కలసి పని చేయాలి. అధికారులు అందరు అవగాహనా కార్యక్రమాల లో పాల్గొని ఎవరైన మహిళలను, బాలికలను ఇబ్బందులకు గురిచేస్తే తమ కోసం షీ అధికారులు ఉన్నారు అని ఎవరైనా లైంగిక వేధింపులకు గురి అయితే భరోసా అధికారులు ఉన్నారనే విషయాన్నీ జిల్లాలోని ప్రతి గ్రామ గ్రామా ప్రజలకు తెలియజేసే విధంగా అవగాహనా కార్యక్రమాలు చేయాలనీ, తమ కోసం షీ టీం మరియి భరోసా కేంద్రాలు పని చేస్తున్నాయి అనే విషయం ప్రతి ఒక్కరు తెల్సుకోవాలని, ఎవరైనా ఏదైనా ఇబ్బందులకు గురి అయినా వెంటనే పోలీస్ అధికారులకు గాని, షీ టీం, భరోసా అధికారులకుగాని తెలియజెస్తే వారి వివరాలు కూడా గొప్యంగా ఉంచడం జరుగుతుంది. కానీ ఎవ్వరు కూడా ఎలాంటి ఆత్మహత్యలు చేసుకోవద్దు. జిల్లాలో ఎవరైనా ఆడపిల్లల జోలికి వెళితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని, అదేవిధంగా ఎవరైనా విద్యార్థులు ర్యాగింగ్ లకు పాల్పడిన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్పీ తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ. రవీందర్ రెడ్డి, డి4సి (డిస్ట్రిక్ట్ సైబర్ క్రైం కో ఆర్డినేషన్ సెంటర్) డిఎస్పి ప్రశాంత్ రెడ్డి, షీ టీం, భరోసా మరియు కళాజాత బృందం అధికారులు పాల్గొనడం జరిగింది.

## ధరణి కేసులు పెండింగ్ వద్దు

- పరిష్కారానికి పని వేగవంతం చేయండి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 3 (జనం సాక్షి):** ధరణి పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. శనివారం వికారాబాద్ ఆర్డీవో కార్యాలయాన్ని, మున్సిపల్ పరిధిలోని అనంతగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలోని ధరణి సహాయక కేంద్రాన్ని, రికార్డు గదిని కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణలో పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రికి ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ డిఎంహెచ్ఓ తెలిపారు. చికిత్స నిమిత్తం వచ్చిన బాలుడి అనారోగ్యంపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ ఆకస్మిక పర్యటనలో ఆర్డీవో వాసు చంద్ర, డిఎంహెచ్ఓ పల్వాన్ కుమార్, తహసిల్దార్ లక్ష్మీనారాయణలు ఉన్నారు.

# 30 నెలల్లో పూర్తి చేసి చూపిస్తా: మంత్రి కోమటిరెడ్డి

## 30 నెలల్లో ఎస్ఎల్‌బిసి సొరంగం పనులను పూర్తి చేసి నాలుగున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తాం

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ, ఆగష్టు 03(జనంసాక్షి)**
నల్గొండ మండలం గుండ్లపల్లి గ్రామం వద్ద డి-37 కాల్వ ద్వారా సాగునీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేయడం జరిగిందని, ఇందులో భాగంగా డీ-37 ద్వారా సుమారు 50000 ఎకరాలకు సాగునీరు అందనుందని మంత్రి తెలిపారు. గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడే ఈ కాలువలను తవ్వడం జరిగిందని, అప్పటినుండి గత సీజన్లో తప్ప నిరంతరం సాగునీరు ఇచ్చామని తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగనీటిని వదలడం వలన రైతుల ముఖాలలో సంతోషం కనబడుతున్నదని తెలిపారు. డి-37 తో పాటు డి-41, 42 కాలువల ద్వారా సైతం సాగునీరు ఇస్తున్నామని, అయితే గత సంవత్సరం సాగునీరు విడుదల చేయని కారణంగా కాలువలలో పూడికతో పాటు, కంపచెట్లు పెరిగిపోయాయని, దీన్ని దృష్టిలో ఉంచుకొని తాను సొంతంగా తన నిధులతో 10 మిషన్లను ఏర్పాటు చేసి అన్ని కాలువలలో పిచ్చి మొక్కలను తొలగిస్తున్నామని తెలిపారు. నాలుగైదు రోజుల్లో ఏఎంఆర్పి కింద ఉన్న అన్ని కాలువల ద్వారా చెరువులకు నీరు ఇస్తున్నామని ఆయన వెల్లడించారు. భవిష్యత్తులో కరువు పరిస్థితులు ఏర్పడ తాయని ఊహించి నల్గొండ ప్రాంతం కరువుకు గురి కాకుండా ఉండాలన్న ఉద్దేశంతో ఎస్ఎల్బీసీ ద్వారా సాగు నీరు అందించే ఏర్పాటును అప్పుడే చేపట్టడం జరిగిందని ,అయితే గత ప్రభుత్వాలు ఎస్ఎల్బీసీకి సరైన విధంగా నిధులు కేటాయించకపోవడం వల్ల అది పెండింగ్లో ఉండి పోయిందని తెలిపారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఎల్బీసీ పూర్తికి 2200 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందని, యుద్ధ ప్రాతిపదికన 30 నెలల్లో ఎస్ ఎల్ బి సి సొరంగం పనులు పూర్తి చేస్తామని దీని ద్వారా బ్రాహ్మణ వెల్లెముల కు సాగు నీరు నీరు అందుతుందని తెలిపారు. ఎస్ఎల్బీసీ సొరంగం పూర్తవుతే నాలుగున్నర లక్షల ఎకరా లకు సాగునీరు అందుతుందని ఆయన వెల్లడించారు. దీంతో పాటు, ధర్మారెడ్డి సాగర్, శివన్న గూడెం తదితర ఎత్తి పోతలన్ని పూర్తయితే మరో మూడు లక్షలు ఎకరాలకు సాగు నీరు వస్తుందని, జిల్లాలో ఒక్క ఎకరం ఖాళీ లేకుండా సాగు నీరిచ్చి ప్రజల రుణం తీర్చుకుంటామని ఆయన తెలిపారు. తాము రైతుల సంక్షేమంతో పాటు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ ఉద్దేశమని మంత్రి తెలిపారు. రైతుల సంక్షేమంతో పాటు, అన్ని గ్రామాలు, పట్టణాలకు రోడ్డ సౌకర్యం కల్పించడంలో భాగంగా డబుల్ రోడ్డులను నిర్మిస్తున్నామని ,నల్గొండ నుండి గుండ్లపల్లి మీదుగా నిర్మించే డబుల్ రోడ్డుకు రైతులందరూ సహకరించాలని ఆయన కోరారు. రోడ్డ మలుపులు లేకుండా ఉండే విధంగా రైతులు సహకరించాలని ఆయన కోరారు .ఎస్ ఎల్బి సి సొరంగం మిషన్ విడి భాగాల విషయమై అమెరికా కంపెనీతో మాట్లాడి యంత్ర పరికరం తెప్పించనున్నట్లు తెలిపారు.విదేశీ సహకారంతో నల్గొండ జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటుచేసి యువతకు ఉపాధి కల్పిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, ఎస్ ఈ శ్రీనివాసరెడ్డి,నల్గొండ మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ బుర్రి శ్రీనివాస రెడ్డి,అబ్బగోని రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ధరణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
ధరణి పెండింగ్ దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ సూచించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై శనివారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ధరణి సమస్యలను పరిష్కరించేందుకు వీలుగా రూపొందించిన నూతన ఆర్ఓఆర్ ముసాయిదా బిల్లు-2024పై ప్రజల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించేందుకు సీసీఎల్ఏ వెబ్సైట్ ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని వెల్లడించారు.ఈ నెల 2 నుంచి 23వ తేదీ వరకు ఈ ముసాయిదా బిల్లుపై ప్రజలు ఎవరైనా సరే తమ అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేయవచ్చని అన్నారు.సలహాలు, సూచనలను ఈ మెయిల్ ద్వారా తెలుపవచ్చని సూచించారు.పోస్ట్ ద్వారా కూడా ల్యాండ్ లీగల్ సెల్, సీసీఎల్ఏ కార్యాలయం, నాంపల్లి, స్టేషన్ రోడ్, అన్నపూర్ణ హోటల్ ఎదురుగా, ఆబిడ్స్, హైదరాబాద్ 500001 చిరునామాకు పంపించవచ్చని తెలిపారు.అనంతరం ఆయా మండలాల ఆర్డిఓలు, తహశీల్దార్లతో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళికాబద్ధంగా పరిష్కరించాలని, సీసీఎల్ఏ కమిషనర్ సూచనల మేరకు వీలైనంత త్వరగా పెండెన్సీ పూర్తి చేయాలని సూచించారు. తహసిల్దార్, రెవెన్యూ డివిజనల్ అధికారి స్థాయిలలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వారం పది రోజుల్లోపు క్లియర్ చేయాలని గడువు విధించారు.పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని,మండలాల వారిగా పెండింగ్ దరఖాస్తులను రివ్యూ చేసుకోవాలని, సుదీర్ఘ కాలం నుండి పెండింగ్ లో ఉన్న వాటిని ముందుగా పరిశీలన జరిపి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ధరణి దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించిన ప్రగతి గురించి రోజువారీగా పరిశీలన జరపాలని ఆర్డీఓలకు సూచించారు.ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర స్థాయిలో ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజావాణి,జిల్లా ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పిస్తున్న అర్జీలను ఆయా శాఖలకు బదిలీ చేయడం జరుగుతోందని, వీటిని అత్యంత ప్రాధాన్యతతో సత్వర పరిష్కారం జరిగేలా చూడాలని తహసీల్దార్లకు సూచించారు.అర్జీల పరిష్కారానికి చేపట్టిన చర్యలను తెలియజేస్తూ ఆన్ లైన్ లో అప్లోడ్ చేసే సమయంలో వివిధ అంశాలను సవివరంగా పేర్కొనాలని అన్నారు.ఏదైనా అర్జీని తిరస్కరిస్తే, అందుకు గల కారణాలను సహేతుకంగా పొందుపర్చాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్సులో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత, ఆర్డీవోలు వేణుమాధవ్, సూర్యనారాయణ, శ్రీనివాసులు,సంబంధిత శాఖల అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గా బోడ స్వామి

**చిట్యాల ఆగస్ట్ 03(జనం సాక్షి)**
రోడ్లు భవనాలు అండ్ సినిమాటోగ్రఫీ శాఖల మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు ఎస్సీ సెల్ విభాగం కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం నల్గొండ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గా బోడ స్వామిని ప్రకటించి నియామక పత్రాల ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. జిల్లా చైర్మన్ నియామక పత్రాన్ని మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా బోడ స్వామి అందుకోవడం జరిగింది.అనంతరం మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన, నమ్మకంతో బాధ్యతలు కల్పించిన మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అదేవిధంగా ఎస్సీ సెల్ విభాగం కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతాం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, ఉమ్మడి నల్లగొండ జిల్లా శాసనసభ్యులు అందరికీ ధన్య వాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ బాధ్యతను క్రమశిక్షణతో నిర్వహిస్తానని బడుగు బలహీన వర్గాల కొరకు పాటుపడతా నని అన్నారు.ఈ కార్యక్రమంలో పెరిక ఆంజనేయులు, టి పి సి సి సభ్యులు మేడి నరేష్,పార్టీ సీనియర్ నాయకులు బోడ శ్రీను,కురుపాటి గణేష్, పెరిక చిట్టి, రాధారపు దశరథ,మేడి మహేష్ తదితరులు పాల్గొన్నారు

## జనం సాక్షి కథనానికి స్పందన

### వరుస సమస్యల కథనాలతో ప్రజల మెప్పు పొందుతున్న జనం సాక్షి

**జనం సాక్షి స్పందనకు వందనం తెలిపిన వాహనదారులు**


జనంసాక్షి
పొంచి ఉన్న ప్రమాదం
జనంసాక్షి
కనీసం కంకర పోసి పుణ్యం చేసుకోండి
నరకప్రాయంగా ప్రయాణం

జనం సమస్యల గురించి పొంచి ఉన్న ప్రమాదం , మరియు కనీసం కంకర పోసి పుణ్యం చేసుకోండి అనే వరుస శీర్షికలతో జనం సాక్షి దినపత్రికలో జనం సమస్యల వరుస కథనాలను ప్రచురించిన విషయం విధితమే. జనం సాక్షి వరస కథనాలతో పట్టణ మున్సిపాలిటీ అధికారులు స్పందించారు. కోదాడ -జడ్చర్ల జాతీయ రహదారిపై పట్టణంలోని (అక్సా మస్జీద్) చిన్న దర్గా ఎదురుగా మూల మలుపు వద్ద భారీ గుంత ఏర్పడి భారీ వాహనాలు ప్రయాణించాలంటే వాహనదారులు హడాలేత్తిపోయేవారు. మున్సిపాలిటీ అధికారులు ఆలస్యంగానైనా సానుకూలంగా స్పందించి భారీ గుంతను మట్టితో పూడ్చి వాహనాల రాకపోకలకు సౌకర్యం కల్పించారు. చిన్నపాటి వర్షానికి మట్టి కొట్టుకొని పోయి మరల గుంతపడే అవకాశం ఉందని, ప్రమాదం సంభవించక ముందే సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని పలువురు కోరుతున్నారు.



## జనం సాక్షి కథనానికి స్పందించిన పశువైద్యాధికారులు..



**చింతపల్లి ఆగస్టు 03(జనంసాక్షి):** ఆరక దున్నుతున్న పశువు మృతి అన్న శీర్షికతో శుక్రవారం జనం సాక్షి దినపత్రికలో ప్రచురితమైన వార్తకు మండల పశువైద్యాధికారులు స్పందించారు. చింతపల్లి మండలం కుర్మేడు గ్రామంలో వ్యవసాయాన్ని సాగు చేయడానికి పశువుల తోటి అరక దున్నుతున్న పశువు మృతి అనే జనం సాక్షి కథనం ద్వారా తెలుసుకొని వెంటనే శనివారం పశువైద్యాధికారులు ఆ గ్రామానికి వెళ్లారు. ఆ ఎద్దు కోల్పోయిన రైతు ధనయ్య ను పశువైద్యశాల, పోలేపల్లి రాంనగర్ సిబ్బంది పశు వైద్యురాలు వి ఏ ఎస్ డా ప్రసన్న, వివిల్ వో శ్రీనివాసులు, పర్యటించి ఎద్దును కోల్పోయిన రైతు ధనయ్య ను పరామర్శించి కారణాలు తెలుసుకున్నారు. ఆ ఎద్దు అకస్మాత్తుగా గుండెపోటుతో చనిపోయినట్టుగా నిర్ధారించారు. అదేవిధంగా ఆ గ్రామానికి చెందిన. జెడ యాదయ్య ఎద్దు క్యాల్షియం లోపం వల్ల చనిపోయిందని పశు వైద్యాధికారులు తెలియజేశారు. గ్రామంలో పశువైద్యశాలలో సిబ్బంది కొరత వలన సకాలంలో వైద్యా సదుపాయం అందించలేక పోయామని,నూతనంగా పోలేపల్లికి వచ్చిన పశువైద్యులు ఈ సందర్భంగా రైతులను కలిసి సూచనలు అందించారు. పశువులకు ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉన్న వెంటనే తమను సంప్రదించాలని కోరారు. పశువులకు కాలానికి తగిన టీకాలు తమ సిబ్బంది వచ్చినపుడు సహకారం అందించి టీకాలు వేయించుకోవలసిందిగా పి.ప్రసన్నా రైతులకు తెలియజేశారు....

# తెలంగాణను దేశంలోనే రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతాం

● రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండటౌన్, ఆగష్టు 03(జనంసాక్షి)**
నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో కోటి రూపాయల ఎం ఎల్ ఏ నిధులతో నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు చదువు పైన దృష్టి సారించి ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యసాధన కృషి చేయాలని అన్నారు. డిగ్రీ పూర్తయిన తర్వాత స్వంతంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పొందేలా విద్యార్థులకు అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని, ఇందుకుగాను నల్గొండ జిల్లాలో 20 లక్షల రూపాయల వ్యయంతో నైపుణ్యాల అభివృద్ధి కేంద్రాన్ని నిర్మిస్తున్నామని, భవిష్యత్తులో ఈ కేంద్రాన్ని హైదరాబాదులో నిర్మించనున్న స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీకి అను సంధానం చేస్తామని మంత్రి తెలిపారు. ఇటీవల ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని అన్నారు.కళాశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థినికి కంప్యూటర్ శిక్షణ ఇవ్వాలని, కళాశా లకు ఎలాంటి వసతులు అవసరమైన సహకారం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, ప్రభుత్వ కళాశాలలో మంచి అధ్యాపకులు, అనుభవజ్ఞులు ఉంటారని ప్రైవేట్ కళాశాలలో అనుభవం లేని వారు ఉంటారని ,అందువల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలను ఉపయోగించు కోవాలని కోరారు. నల్గొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కోటి రూపాయల తో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టడమే కాకుండా, అవసరమైన అన్ని వసతులను కల్పిస్తామని, ఒకవేళ అధ్యాపకులు లేకుంటే అధ్యాప కులను నియమించుకున్నట్లయితే ప్రతిక్ ఫౌండేషన్ ద్వారా జీతాలు చెల్లిస్తామని ఆయన తెలిపారు. డిసెంబర్ లోపు కళాశాలలో చేపట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కళాశాలలో ఆర్వో వాటర్ ప్లాంట్ కావాలని విద్యార్థినిలు కోరగా 2000 మంది విద్యార్థులకు సరిపోయే విధంగా కెంట్ వాటర్ ప్లాంట్ ను వెంటనే ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు.ప్రతి ఒక్కరికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని , ఇందులో భాగంగా ప్రభుత్వంఇటీవలే జాబ్ కాలండర్ ను సైతం విడుదల చేసిందని ,నల్గొండ పట్టణం సమీపంలో ఎస్ఎల్బీసీ కాలనీ వద్ద 80 కోట్ల రూపాయల వ్యయంతో బహుళ వసతి గృహ నిర్మాణాన్ని చేపట్టనున్నామని, ఇక్కడి నుండి చదువుకునే విద్యార్థులకు ఉచితంగా ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేసి అన్ని గ్రామాల నుంచి వచ్చే విధంగా ఏర్పాటు చేస్తామని, పేద విద్యార్థులందరూ కష్టపడి చదువుకోవాలని, పట్టుదల, కృషి లక్ష్యం ఏర్పాటు చేసుకొని ముందుకు కదలాలని కోరారు. రాజకీయాలకతీతంగా రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను ప్రోత్సహించి తెలంగాణను రోల్ మాడల్గా తీర్చిదిద్దుతామని, గవర్నమెంట్ విద్యపై ఉన్న అపోహను తుడిచివేసే విధంగా కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు,యాజమాన్యం కృషి చేయాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు.కళాశాల ప్రిన్సిపల్ కే. శ్రీనివాసరాజు, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్,పంచాయతీ రాజ్ డి ఈ గిరిధర్ , నల్గొండ ఆర్డీవో రవి ,తహసీల్దార్ శ్రీనివాస్,అధ్యాపక బృందం, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# దళిత బంధు దారి మళ్లితే సహించను

## దళిత బంధు పథకం అమలు సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**మధిర ఆర్సి,ఆగస్ట్3(జనంసాక్షి)**
ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని చింతకాని మండల కేంద్రంలో దళిత బంధు పథకం అమలు సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పీచ్ పాయింట్స్ .వారం లోపల దారి మళ్లిన వాటిని తిరిగి లబ్ధిదారులకు అప్పగించాలి దళిత బంధు దుర్వినియోగం లో లబ్ధిదారునికి ఎంత పాత్ర ఉంటుందో ప్రత్యేక అధికారులకు అంతే పాత్ర ఉంటుంది మొదటి దశ విజయవంతంగా పూర్తి చేసినదళితబంధు లబ్ధిదారులకు వారంలోగా రెండవ దశ నిధులు విడుదల చేస్తాం దళిత బంధు పథకం లో చింతకాని మండలం శాచ్యురేషన్ పద్ధతిలో ఎంపికైంది. కొండల్లో అన్ని గ్రామాలను స్పెషల్ ఆఫీసర్లు విజిట్ చేసి దళిత బంధు పథకం కింద లబ్ధి పొందిన వారిని గుర్తించి వివరాలు సేకరించండి. దళిత బంధు కింద మంజూరైనవి లబ్ధిదారుల వద్ద ఉన్నాయా?లేదా? అవి దారి మల్యాయా గుర్తించాలి. ఇతరులకు అమ్మారా, బదిలీ చేశారా గుర్తించాలి. వాటన్నిటిని వారంలోగా గుర్తించి తిరిగి లబ్ధిదారు లకు ప్రత్యేక అధికారులు అందించాలి. దళిత బందు పథకం కింద మంజూరైన యూనిట్లను అమ్మడం బదిలీ చేయడం నేరం. ఈ పథకం కింద మొదటి దశ విజయవంతంగా పూర్తి చేసిన వారిని గుర్తిం చండి వారంలోగా రెండవ దశ నిధులను విడుదల చేస్తాం. లబ్ధిదారులు స్మాల్ స్కేల్ యూనిట్స్ ఏర్పాటు చేసుకోవడానికి అవసరమైతే ఇండస్ట్రియల్ పార్కును మంజూరు చేస్తాం. చింతకాని మండలం సాచు రియేషన్ పద్ధతిలో ఎంపిక కాగా నియోజక వర్గంలో మరో వంద మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఆ లబ్ధిదారుల వివరాలను వారం లోగా సేకరించం డి. మేకలు, గొర్రెలు ఎందుకు చని పోయాయి.. చనిపోయిన వాటికి ఇన్సూరెన్స్ ఇప్పిం చారా ఇన్సూరెన్స్ చేయించడం, ఇప్పించడం అధి. కారుల బాధ్యతబర్రెలు, ఆవులు ఏమయ్యాయి? లబ్ధి దారులు వాటిని ఎక్కడ అమ్ముకున్నారు? జేసీబీలు, ట్రాలీలను ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ పనులలో ఉప యోగించాలి. అవసరం అయితే అధికారులు జేసీబీ యజమానులకు, కాంట్రాక్టర్లకు మధ్య అను సంధాన కర్తలుగా వ్యవహరించి వాటిని ప్రభుత్వ పనుల్లో ఉపయోగించేలా చేయాలి.

దళితబంధు పథకం వందకువంద శాతం విజయవంతం కావాలి. స్పెషల్ అధికారుల వద్ద సరియైన సమాచారం లేదుదళిత బంధు పథకం లో లబ్ధి పొందిన వారు ఎలా ఉపయోగించు కుంటున్నారు. అనే సమా చారాన్ని నిరంతరం ప్రత్యేక అధికారులు జిల్లా కలెక్టర్‌కి సమాచారం అందించాలి. దళిత బందులో పథకం లబ్ధిదారులు తమ పథకాన్ని మరొకరికి అమ్ముకోవడం గాని వెరెక్కరికి దారా దత్త ము చేయ డానికి వీల్లేదు దళిత బంధు పథకంలబ్దిదారులు ఆ పథకం ఎలా నిర్వహిస్తున్నారు చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదే దళిత బంధు పథకం ద్వారా లబ్దిదారుల సమాచారం సరిగ్గా లేదు నూటికి నూరు పాళ్ళు దళిత బంధు లబ్దిదారులు వ్యాపారం చేయా ల్సిందే... వారి వద్దనే వ్యాపారానికి కేటాయించిన పథకాలు వుండాలి..

# స్థానిక ఎన్నికలపై దృష్టి సారించాలి

● భావ సారూప్యత గల పార్టీలతో పొత్తు ● సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు




**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
భావ సారూప్యత గల పార్టీలతో పొత్తు పెట్టుకుని, స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచేందుకు దృష్టి సారించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన సిపిఐ జిల్లా స్థాయి విస్తృత నిర్మాణ కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసుకోవడమే కాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే అందేలా చూడవచ్చని, అందుకొరకు భావ సారూప్యతగల బలమైన రాజకీయ పక్షాలతో పొత్తు కుదుర్చుకొని అధిక స్థానాల్లో పార్టీ గెలుపుకై కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో వివిధ వృత్తుల్లో జీవిస్తున్న వారిని సమీకరించి ఆయా వృత్తులకు సంబంధించిన సంఘాలు నిర్మించడం ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజాసంఘాల నిర్మాణం బలోపేతవుతుందని, తద్వారా పార్టీ బలం, ఇమేజ్ పెరుగుతుందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు జిల్లా పార్టీ కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టారు.ఉస్తెల నారాయణరెడ్డి అధ్యక్షత వహించగా స్వాతంత్ర సమరయోధులు దొడ్డ నారాయణరావు,జిల్లా కార్యవర్గ సభ్యులు యల్లావుల రాములు, మేకల శ్రీనివాసరావు యల్లంల యాదగిరి ధూళిపాళ ధనుంజయ నాయుడు, మండవ వెంకటేశ్వర్లు, కంబాల శ్రీనివాస్, బద్దం కృష్ణారెడ్డి, బత్తినేని హనుమంతరావు, పోకల వెంకటేశ్వర్లు, లతీఫ్ దేవరం మల్లీశ్వరి, బూర వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు, అనంతుల మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# పెన్షన్ల పెంపునకు సర్కారు సన్నద్ధం

- 78 లక్షల మంది పెన్షనర్లకు మోదీ శుభవార్త..!!



**న్యూఢిల్లీ, ఆగస్టు 3 (జనంసాక్షి) :** ఈసారి మూడోసారి అధికారంలోకి రాగానే అత్యధిక ప్రాధాన్యత ఉద్యోగాల కల్పన, యువతకు నైపుణ్యం, వ్యవసాయం, మధ్యతరగతి ప్రజలతో పాటు పెన్షనర్లు వంటి అనేక అంశాలపై తన దృష్టిని సారించింది. ఈ క్రమంలోనే మరో శుభవార్త కూడా ఉంది. కనీస నెలవారీ పెన్షన్‌ను పెంచాలని చాలా కాలంగా డిమాండ్ చేస్తున్న లక్షలాది మందికి ప్రస్తుతం ఒక శుభవార్త ఉంది. అధిక పెన్షన్ డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుంటామని మోదీ సర్కార్ హామీ ఇచ్చిందని పెన్షనర్ల సంస్థ ఈపీఎస్-95 నేషనల్ మూవ్‌మెంట్ కమిటీ శుక్రవారం తెలిపింది. ఈ విషయంపై ప్రధాని నరేంద్ర మోదీ దృష్టి సారించారని తెలుస్తోంది. కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవ్య తమ ప్రతినిధులను కలిశారని పెన్షనర్ల సంఘం వెల్లడించింది. తమ డిమాండ్ల సాధనకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని కార్మిక శాఖ మంత్రి హామీ ఇచ్చినట్లు పేర్కొంది. ఈపీఎస్ -95 స్కీమ్‌లోని 78 లక్షల మంది పెన్షనర్లు కనీస నెలవారీ పెన్షన్‌ను రూ.7,500కి పెంచాలని డిమాండ్ ప్రభుత్వం ముందు ఉంచారు. ఢిల్లీలో ఈపీఎస్-95 న్యాక్ సభ్యులు నిర్వహించిన నిరసన తర్వాత మన్సుఖ్ మాండవియాతో సమావేశం జరిగింది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సభ్యులు ఇక్కడ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు. తమ సమస్యలకు పరిష్కారం కనుగొనడంలో ప్రభుత్వం తీవ్రంగా ఉందని కార్మిక మంత్రి మన్సుఖ్ మాండవియా మాకు హామీ ఇచ్చినట్లు కమిటీ చైర్మన్ అశోక్ రౌత్ వెల్లడించారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రధాన మంత్రి కూడా కట్టుబడి ఉన్నారని, సాధారణ పెన్షన్ ఫండ్‌కు దీర్ఘకాలిక విరాళాలు ఇస్తున్నప్పటికీ, పింఛనుదారులకు పింఛను చాలా తక్కువ అని అన్నారు. ప్రస్తుతం ఇస్తున్న పింఛను కారణంగా వృద్ధ దంపతుల జీవనం కూడా కష్టతరంగా మారిందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. డిమాండ్లలో పెన్షనర్ జీవిత భాగస్వామికి డియర్‌నెస్ అలవెన్స్, ఉచిత ఆరోగ్య సదుపాయాలు ఉన్నాయి. కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు ఎంపీలు కూడా సంస్థ సభ్యులను కలిశారని రౌత్ తెలిపారు.

# విపణి

## కంపెనీని దక్కించుకునేందుకు
# టాప్ బిడ్డర్‌గా ఆదానీ



**ముంబై, ఆగస్టు 3 (జనంసాక్షి) :** భారతదేశంలోని అగ్ర వ్యాపారవేత్తల్లో ఒరుగా కొనసాగుతున్న గౌతమ్ అదానీ 2024లో తన షాపింగ్ కొనసాగిస్తున్నారు. పవర్, సిమెంట్ రంగాలంపై ఈ ఏడాది భారీగా దృష్టి సారించిన అదానీ గ్రూప్ మరిన్ని కంపెనీలను అదానీ గ్రూప్ కిందకు తీసుకొస్తూ తన ప్రణాళికలను అమలు చేస్తున్నారు. తాజాగా అదానీ పవర్ కెఎస్‌కె మహానది థర్మల్ పవర్ ప్రాజెక్టును చేజిక్కించుకునేందుకు టాప్ బిడ్డర్‌గా నిలిచారు. ఈ క్రమంలో దివాలా ప్రక్రియలో కొనసాగుతున్న కంపెనీ నుంచి 1800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ప్లాంట్ దక్కించుకునేందుకు ఏకంగా రూ.27,000 కోట్లతో అత్యధిక బిడ్ దాఖలు చేసింది. అయితే ప్రస్తుతం కంపెనీ మొత్తం అప్పులు రూ.32,240 కోట్లుగా ఉన్నాయి. ఈ లెక్కన అదానీ ఆఫర్ చేస్తున్న బిడ్ మొత్తం ద్వారా దాదాపు 92 శాతం మంది రుణదాతలు తమ అప్పులను తిరిగి పొందేందుకు అవకాశం లభించనుంది.

ఈ క్రమంలో అదానీ పవర్ కంపెనీ షేర్లు శుక్రవారం ముగింపు నాటికి స్వల్పంగా నష్టంతో రూ.726.40 వద్ద క్లోజ్ అయ్యాయి. గడచిన ఆరు నెలల కాలంలో అదానీ పవర్ స్టాక్ ధర 33 శాతం పెరుగుదలను చూసింది. కేఎస్‌కే మహానది పవర్ కంపెనీని కొనుగోలు చేసేందుకు ఇప్పటి వరకు 10 మంది వేలంలో పాల్గొంటున్నారు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం అదానీ పవర్‌తో పాటుగా పోటీలో కాప్రీ గ్లోబల్ హోల్డింగ్స్, కోల్ ఇండియా, ఎన్టీపీసీ, వేదాంత, జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ, జిందాల్ స్టీల్ అండ్ పవర్, ఐల్యాబ్ ఇండియా స్పెషల్ ఫండ్, రష్మీ మెటాలిక్స్, శ్రీషా హోల్డింగ్స్ పోటీలో ఉన్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో కెఎస్‌కె మహానది పవర్ కంపెనీ కొనుగోలు కోసం ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థ ఎన్టీపీసీ బిడ్ వేసినట్లు వార్తలు వచ్చాయి. ఆ సమయంలో కంపెనీ విలువను ప్రభుత్వం రూ.5,000 కోట్లుగా నిర్ణయించింది. అయితే ప్రస్తుతం అదానీ పవర్ గతంలో అంచనావేసిన ధరకు 5 రెట్లు ఎక్కువ చెల్లించేందుకు ముందుకొచ్చింది. అదానీ గ్రూప్ ఈ బిడ్ ద్వారా ఛత్తీస్‌గఢ్ జంజ్‌గిర్ చంపా జిల్లాలో ఉన్న కెఎస్‌కె మహానది పవర్ ప్లాంట్ ఏప్రిల్ 2022 నుండి కార్పొరేట్ దివాలా ప్రక్రియను అమలు చేస్తోంది. కంపెనీ మార్చి 2018లో డిఫాల్ట్ కావటంతో రూ.21,760 కోట్ల అప్పులతో దివాలా ప్రక్రియను ఎదుర్కొంటోంది. కేఎస్‌కే మహానది 40 జీడబ్ల్యూని మార్చి 2018లో ప్రత్యేక పార్లమెంటరీ ప్యానెల్ నాన్-పెర్ఫార్మింగ్ అసెట్‌గా గుర్తించింది.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
| --- | --- | --- |
| హైదరాబాద్ | ₹ 442 | ₹ 53 |
| వరంగల్ | ₹ 442 | ₹53 |

**బంగారం ధరలు** (10 గ్రాములు)
హైదరాబాద్

| | |
| --- | --- |
| ₹70,690 (24 క్యారెట్లు) | ₹ 64,800 (22 క్యారెట్లు) |

చెన్నై

| | |
| --- | --- |
| ₹64,600 (22 క్యారెట్లు) | ₹ 70,470 (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹91,000

# ఐదు రోజుల్లో పెరిగిన అంబానీ స్టాక్స్




**హైదరాబాద్, ఆగస్టు 3 (జనంసాక్షి) :** ఇటీవల కేంద్ర ప్రభుత్వం తన వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత అనిల్ అంబానీకి చెందిన స్టాక్స్ పరుగులు తీస్తున్నాయి. ఈ క్రమంలో ఒకప్పుడు దివాలా తీసిన అనిల్ తిరిగి వార్తల్లో నిలుస్తున్నారు. ఈ క్రమంలో ఆయనకు చెందిన అనేక కంపెనీల స్టాక్స్ పెరుగుదలలో రాకెట్ వేగాన్ని మార్కెట్లో అందుకున్నాయి.

ఇటీవలి కాలంలో రిలయన్స్ పవర్ కంపెనీ షేర్లు మార్కెట్లో పుంజుకున్నాయి. బడ్జెట్ ప్రసంగం రోజున అంటే జూలైన 23, 2024న రిలయన్స్ పవర్ షేర్లు రూ.26.94 వద్ద క్లోజ్ అయ్యాయి. ఆ తర్వాత నిరంతరం కొత్త గరిష్ఠ స్థాయిలను నమోదు చేస్తూ స్టాక్ ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో రిలయన్స్ అడాగ్ షేర్ల ధర రూ.26.94 నుంచి రూ.34.54 స్థాయికి పెరిగింది. కేవలం 5 ట్రేడింగ్ రోజుల్లోనే కంపెనీ షేర్ల ధర ఏకంగా 30 శాతం పెరుగుదలను నమోదు చేసింది.

ప్రస్తుతం రిలయన్స్ పవర్ రుణ రహిత సంస్థగా కొనసాగుతోంది. కంపెనీ రూ. 800 కోట్ల బకాయిలను క్లియర్ చేసింది మరియు రిలయన్స్ అడాగ్ కంపెనీ 2025లో ఇతర ప్రైవేట్ విద్యుత్ రంగ సంస్థలతో పోటీ పడుతుందని మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. బడ్జెట్ ప్రయోజనాలు కంపెనీ బ్యాలెన్స్ షీట్‌ను మెరుగుపరుస్తాయని తెలుసతోంది. ఈ కారణాల వల్ల రిలయన్స్ పవర్ షేర్ల కొనుగోలుపై ఆసక్తి పెరిగింది. అయితే రుణ రహిత కంపెనీగా అవతరించిన తర్వాత, ఆర్డర్ బుక్ ఫ్రంట్‌లో కంపెనీ కఠినమైన సవాలును ఎదుర్కొంటోందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రాబోయే త్రైమాసికాల్లో ఇది స్పష్టంగా కనిపింతనుంది. ఈ క్రమంలో రిలయన్స్ పవర్ ఇప్పుడు అప్పుల ఊబిలో కూరుకుపోయిన కంపెనీ కాదని ప్రాఫిట్‌మార్ట్ సెక్యూరిటీస్ రీసెర్చ్ హెడ్ అవినాష్ గోరక్షకర్ అన్నారు. కంపెనీ తన రూ.800 కోట్ల రుణాన్ని తిరిగి చెల్లించిందని, ఇప్పుడు స్వతంత్ర ప్రాతిపదికన రుణ రహిత సంస్థగా అవతరించిందని పేర్కొన్నారు. ఇదే సమయంలో కంపెనీ షేర్లపై ఛాయిస్ బ్రోకింగ్ మాత్రం బులిష్ వ్యూ కలిగి ఉన్నట్లు వెల్లడించింది. స్టాక్ రూ.32 వద్ద బలమైన సపోర్ట్ ఏర్పరుచున్నట్లు ఛాయిస్ బ్రోకింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుమీత్ బగాడియా అన్నారు. ఈ క్రమంలో రిలయన్స్ పవర్ షేర్‌హోల్డర్లు రూ.32 స్టాప్ లాస్‌తో షేర్లను రూ.40 టార్గెట్‌తో ఉంచుకోవాలని సూచించారు. అలాగే షేరు ధర రూ.32 దాటే వరకు కంపెనీ షేర్లపై బై-ఆన్-డిప్స్ వ్యూహాన్ని కొనసాగించవచ్చని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# జాతీయం అంతర్జాతీయం

# కమలా హారిస్‌కు ఒబామా దంపతుల మద్దతు



**వాషింగ్టన్, ఆగస్టు 3 (జనంసాక్షి) :** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రటిక్ అభ్యర్థిగా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ వైదొలగడంతో ఆ స్థానంలో కమలా హారిస్ పేరును ప్రతిపాదించారు. పార్టీలో మెజారిటీ ప్రతినిధులు, నేతలు ఆమెకు ఇప్పటికే మద్దతు ప్రకటించారు. భారత సంతతికి చెందిన అమెరికన్ కమలా హారిస్‌కు ఒబామా దంపతులు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కమలా హారిస్‌కు ఫోన్ చేసి తమ మద్దతు ప్రకటించారు. హారిస్ గెలుపుపై విశ్వాసం వ్యక్తం చేశారు. విషయాన్ని బరాక్ ఒబామా ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. అమెరికాలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ అభ్యర్థిగా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ వైదొలగడంతో ఆ స్థానంలో కమలా హారిస్ పేరును ప్రతిపాదించారు. పార్టీలో మెజారిటీ ప్రతినిధులు, నేతలు ఆమెకు ఇప్పటికే మద్దతు ప్రకటించారు. తాజాగా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా, ఆయన సతీమణి మిచెల్ ఒబామా నుంచి ఆమెకు మద్దతు లభించింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థిగా కమలా హారిస్ ఎంపికపై తొలుత ఒబామా అసంతృప్తి వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. అందుకే ఇన్నిరోజులు ఆయన మద్దతు ఇవ్వలేదు. డొనాల్డ్ ట్రంప్‌ను ఆమె ఓడించలేదని ఒబామా భావించినట్లు న్యూయార్క్ పోస్ట్ ఓ కథనం వెలువరించింది. తాజాగా ఒబామా మద్దతుతో డెమొక్రటిక్ పార్టీ నుంచి కమలా హారిస్ అభ్యర్థిత్వానికి అడ్డంకులన్నీ తొలగిపోయాయి.

## తల్లిదండ్రులను కోల్పోయిన
# బాలికకు అండ



- మిద్దె కూలి కుటుంబం మృతి చెందిన ఘటనపై బాబు దిగ్భ్రాంతి
- బాలిక పేరున పదిలక్షలు..నానమ్మ పేరున 2 లక్షల డిపాజిట్
- తగిన సహాయం అందించాలని కలెక్టర్‌కు సిఎం ఆదేశాలు

**అమరావతి, ఆగస్ట్ 3 (జనంసాక్షి) :** నంద్యాల జిల్లాలో మిద్దె కూలి ఓ కుటుంబంలో నలుగురు మృతి చెందిన ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. చాగలమర్రి మండలం చిన్నవంగలి గ్రామంలో అర్ధరాత్రి మట్టి మిద్దె కూలి ఒకే కుటుంబంలో నలుగురు చనిపోవడంపై చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు. అంతా నిద్రిస్తున్న సమయంలో కుటుంబంపై అర్ధరాత్రి మట్టి మిద్దె కూలింది. ఈ ఘటనలో తల్లపురెడ్డి గురుశేఖర్ తో పాటు ఆయన భార్య, ఇద్దరు పిల్లలు మృతిచెందారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నానిపోయి మట్టి మిద్దె కూలిపోయింది. ఇంట్లో నిద్రిస్తున్న గురుశేఖర్‌తో పాటు అతడి భార్య దస్తగిరమ్మ, కుమార్తెలు గురులక్ష్మి, పవిత్ర సైతం ప్రాణాలు కోల్పోయారు. రెండో కుమార్తె తల్లపురెడ్డి గురు ప్రసన్న(15) ప్రస్తుతం ప్రొద్దుటూరులో పదో తరగతి చదువుకుంటోంది. అయితే రాత్రికి రాత్రి తల్లిదండ్రులు సహా తోబుట్టువులు మొత్తం నలుగురు చనిపోవడంతో ప్రసన్న అనాథగా మారింది. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమాచారం తెలుసుకుని, బాధిత బాలిక ప్రసన్నకు అండగా ఉంటామన్నారు. ఏపీ ప్రభుత్వం తరుపున రూ.10 లక్షల సాయం ప్రకటించారు. బాలిక ప్రస్తుతం తన నాయనమ్మ తల్లపురెడ్డి నాగమ్మ సంరక్షణలో ఉంది. ఈ విషయాన్ని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు. దాంతో విద్యార్థిని ప్రసన్న పేరుతో రూ.10 లక్షలు డిపాజిట్ చేశారు. వృద్ధురాలు నాగమ్మకు సైతం రూ.2 లక్ష సాయం అందించాలని సీఎం చంద్రబాబు అధికారులను అదేశించారు. జిల్లా అధికారులు కుటుంబాన్ని కోల్పోయిన బాలిక ప్రసన్నను కలిసి ధైర్యం చెప్పాలని ఆయన సూచించారు. తల్లిదండ్రులను, తోబుట్టువులను కోల్పోయిన ప్రసన్నకు అండగా నిలవాలని నంద్యాల జిల్లా కలెక్టర్ ను సీఎం చంద్రబాబు ఆదేశించారు. మరోవైపు పార్టీ పరంగా సైతం ప్రసన్నకు అండగా నిలుస్తామని అన్నారు. బాలిక సంరక్షణ, ఉన్నత చదువుల విషయంలో టీడీపీ కూడా అండగా ఉంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు.

# మీటింగ్‌లో నిద్రపోయాడనీ... మిషన్ గన్‌తో కాల్చి చంపిన కిమ్



**న్యూఢిల్లీ, ఆగస్టు 3 (జనంసాక్షి) :** ప్రపంచాన్ని వణికిస్తున్న ఉత్తర కొరియా దేశాధ్యక్షుడు కిమ్ జాంగ్... తనకు వ్యతిరేకంగా పని చేసే వారిని మట్టుబెట్టడంలోనూ ఆరితేరిన సిద్ధహస్తుడు. ప్రపంచాన్ని వణికిస్తున్న ఉత్తర కొరియా దేశాధ్యక్షుడు కిమ్ జాంగ్... తనకు వ్యతిరేకంగా పని చేసే వారిని మట్టుబెట్టడంలోనూ ఆరితేరిన సిద్ధహస్తుడు. తనకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారన్న అక్కసుతో సొంత కుటుంబీకులనే హతమార్చిన ఘనుడు. 2016లో తన అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఓ అధికారిని నిద్రపోయాడనీ అతని హై క్యాలిబర్ మిషన్ గన్‌తో కాల్చి చంపాడు. తాజాగా వెలుగులోకి వచ్చిన ఈ భీతిగొలిచే చర్యను పరిశీలిస్తే, 2016 ఆగస్టులో కిమ్ జాంగ్ ఉన్ విద్యాశాఖ ఉన్నతాధికారులతో ఒక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్‌కు రియాంగ్ జిన్ అనే ఉన్నత శ్రేణి విద్యాశాఖ అధికారి వెళ్లారు. ఈ సమావేశంలో కిమ్ మాట్లాడుతున్న సమయంలో రియాంగ్ జిన్ నిద్రపోయాడు. దీంతో ఆగ్రహం ముంచుకొచ్చిన కిమ్ హై క్యాలిబర్ మిషన్ గన్‌తో ఆ సమావేశంలోనే అతని శరీరం తూట్లుపడేలా కాల్చి చంపించినట్టు సమాచారం. ఇలాంటి సంఘటనలు గతంలోనూ అనేకం జరిగాయి. గతంలో రక్షణ మంత్రిగా పని చేసిన హ్యోంగ్ యోంగ్ చోయ్ కూడా కిమ్ నిర్వహించిన సమావేశంలో కునుకు తీశాడు. పైగా, ఆ సమావేశంలో కిమ్ చేసిన సూచనలు ఆయన అమలు చేయలేదు. దీంతో అతనిని యాంటీ ఎయిర్ క్రాఫ్ట్ గన్‌తో కాల్చి చంపించాడు. అలాగే, కిమ్ దగ్గరి బంధువైన జనరల్ జాంగ్ సాంగ్‌ను ఉరితీయించాడు.ఆయన వారసులను కూడా శిక్షించాడు. ఇక ఆయన భార్య తన భర్తను కిమ్ హత్య చేశాడని ఆరోపించడంతో విషప్రయోగంతో చంపేశాడు. చైనా పారిపోయి తలదాచుకున్న సవతి సోదరుడు కిమ్ జాంగ్ నామ్‌ను మలేషియా రాజధాని కౌలాలంపూర్ విమానాశ్రయంలో విషప్రయోగంతో హతమార్చాడు.

# లాటరీ వీసా విధానానికి స్వస్తి

- డోనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం



**వాషింగ్టన్, ఆగస్టు 3 (జనంసాక్షి) :** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అత్యంత కీలక నిర్ణయం తీసుకున్నారు. లాటరీ తీయడం ద్వారా వీసాలను ఇస్తున్న విధానానికి స్వస్తి చెప్పాలని పిలుపునిచ్చారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అత్యంత కీలక నిర్ణయం తీసుకున్నారు. లాటరీ తీయడం ద్వారా వీసాలను ఇస్తున్న విధానానికి స్వస్తి చెప్పాలని పిలుపునిచ్చారు. వలస చట్టాలను సంస్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రతిభ ఆధారిత వలస విధానాన్ని తెచ్చేందుకు పార్టీలు రాజకీయాలకు అతీతంగా కలసి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ఆయన తొలిసారి కాంగ్రెస్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసగించారు. ఈ ప్రసంగంలో తనపై ఉన్న చెడు అభిప్రాయాలను తొలగించే ప్రయత్నం చేశారు. తనతో కలసి పనిచేసి అమెరికా పౌరుల ప్రయోజనాలను కాపాడాలని డెమోక్రాట్లకు పిలుపునిచ్చిన ఆయన, నాలుగు ప్రధాన సంస్కరణలను ప్రతిపాదించారు. దాదాపు 80 నిమిషాలు సాగిన తన ప్రసంగంలో నిపుణులైన వారికి, అమెరికా వృద్ధికి కృషి చేస్తూ, ఇక్కడి వారిని గౌరవించే స్వభావంతో పాటు విద్య, ఉద్యోగ అర్హతలు, గుణగణాలు ఉన్నావారికి ప్రతిక్షణమూ స్వాగతం పలుకుతామని ట్రంప్ వ్యాఖ్యానించారు.

# సోమాలియాలో హెూటల్‌పై ఆత్మహుతి దాడి..

- 32 మంది మృతి



**సోమాలియా, ఆగస్టు 3 (జనంసాక్షి) :** దేశంలోని ఓ హెూటల్‌పై ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ దాడిలో దాదాపు 32 మంది వరకు ప్రాణాలు కోల్పోయినట్టు సమాచారం. అలాగే పోలీసులు జరిపిన కాల్పుల్లో నలుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ ఆత్మాహుతి దాడికి పాల్పడింది తామేనంటూ అల్ ఖైదా ఉగ్ర సంస్థకు చెందిన అనుబంధ విభాగం అల్ షబాబ్ ప్రకటించింది. ఆఫ్రికా ఖండంలో అత్యంత పేద, కల్లోలభరిత దేశంగా గుర్తింపు పొందిన సోమాలియాలో ఉగ్రవాదులు పెట్రేగిపోతున్నారు. తాజాగా ఓ హెూటల్‌పై ఉగ్రవాదులు జరిపిన దాడుల్లో 32 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 63 మందికి గాయాలయ్యాయి. ఈ ఉగ్రదాడికి తామే బాధ్యులమంటూ అల్ షబాబ్ ప్రకటించింది. సోమాలియా రాజధాని మొగదిషు నగరంలోని లిడో బిచ్‌కు సమీపంలో ఉన్న ఈ హెూటల్‌పై ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడికి పాల్పడ్డారు. ఓ ఆత్మాహుతి దళ సభ్యుడు వంటినిడా పేలుడు పదార్థాలు అమర్చుకుని తనను తాను పేల్చుకున్నాడు. భద్రతా బలగాలు స్పందించి కాల్పులు జరపడంతో నలుగురు సాయుధ ఉగ్రవాదులు మరణించారు. మరో ఉగ్రవాదిని సజీవంగా పట్టుకున్నారు.



## న్యాయ విజ్ఞాన సదస్సు

**రామగుండం, జనంసాక్షి :** రామగుండం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో శనివారం మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యం లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సు కు ముఖ్య అతిథిగామండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ ఖని అదనపు జిల్లా న్యాయ మూర్తి డాక్టర్ టి.శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు .విద్యార్థులు చిన్ననా టినుంచే కష్టపడి విద్యాబుద్ధులు నేర్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. చేడు అలవాట్లు వ్యసనాలకు దూరంగా ఉండాల న్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ శారద అజ్మీర, బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్,ప్రధాన కార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్, న్యాయవాదులు భూమయ్య,ప్రసన్న, షానవాజ్,విద్యార్థులు పాల్గొన్నారు.

## వేములకుర్తి వాసికి పంచాయతీ రాజ్ ఏఈ ఉద్యోగం



**ఇబ్రహీంపట్నం(జనంసాక్షి):** జగిత్యాల జిల్లా ఇబ్రహీం ప ట్నం మండలంలోని వేముల కుర్తి గ్రామానికి చెందిన పోతరాజు రాజు పంచాయ తీ రాజ్ శాఖ లో ఎఈ గా ఉద్యోగం సాధించాడు.2022 నోటిఫికేషన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జాబ్ మేళాలో 2023 లో సంబంధిత పరీక్షలు రా యగా 2024 అగస్టు 02 శుక్రవారం వచ్చి న వచ్చిన జాబితాలో రాజు కు ఎఈ ఎంపికై య్యాడు.ఎంపికపై కుటుంబసభ్యులు గ్రామ స్తులు అభినందించారు.

## కేడిసిసి బ్యాంక్ మేనేజర్‌కు సన్మానం




**ఇబ్రహీంపట్నం (జనంసాక్షి):**జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఉన్న సహకార సంఘ బ్యాంక్ మేనేజర్ గా ఇటీ వల బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణ ను శనివారం యామాపూర్ సహకార సంఘ చైర్మన్ అంకతి రాజన్న శాలువ పులమాలతో సన్మానించి అభినందించారు బ్యాంకు సూపర్వైజర్ మారుతి, ఆరె రోహిత్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ఈడీకి సన్మానం



**తంగళ్ళపల్లి(జనంసాక్షి):**ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన స్వప్నను జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మందాటి తిరుపతి యాదవ్, తంగళ్ళపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎగుర్ల ప్రశాంత్ కలిసి ఆమెను శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

## జూకంటికి అవార్డు రావడం హర్షనీయం



**సిరిసిల్ల టౌన్ ఆగస్టు 3 (జనంసాక్షి)**

సిరిసిల్లకు చెందిన ప్రముఖ కవి జూకంటి జగన్నాథంకు నాగుల మల్లయ్య స్మారక అవార్డు రావడం పట్ల మానే రు రచయితల సంఘం కార్యవర్గం శుభా కాంక్షలు తెలిపింది. ఈ సందర్భంగా అధ్యక్షు డు టివి నారాయణ మాట్లాడుతూ సామాజిక రుగ్మతలను ప్రపంచీకరణ పై,కవిత్వంతో పాటు కథలు రాశారని ఇప్పటికి వ్యాసాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎలగొండ రవి, ఆడెపు లక్ష్మణ్, బూర దేవా నందం, చిటికెన కిరణ్ కుమార్, జిందం అశోక్, ఈడెపు సౌమ్య, గణేష్, అంకారపు రవి, గుండెల్లి వంశీ, పాల్గొన్నారు

## ఇటిక్యాల మోడల్ స్కూల్ పూర్వ విద్యార్థుల ఔదార్యం



**రాయికల్ (జనంసాక్షి):** రాయికల్ మండలంలోని ఇటిక్యాల మోడల్ స్కూల్ లో పూర్వ విద్యార్థులు ఎ లక్ష్మణ్, జి వినయ్ కుమార్, పి కిరణ్ మరియు ఎన్ సాయి వర్ధన్ క్రీడలపై ఉన్న మక్కువతో క్రీడల పట్ల విద్యార్థులకు ఆసక్తిని పెంపొందించే విధంగా వారు ఈరోజు పాఠశాలకు కొంత క్రీడా సామాగ్రిని మరియు విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేయడం జరిగింది. పాల్గొన్న పూర్వ విద్యార్థులను ప్రిన్సిపల్ మరియు పిఈటి కిషోర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించడం జరిగింది.

# విజయవంతంగా 'వాక్ ఫర్ ఇన్నోవేషన్'

**ప్రారంభించిన కామారెడ్డి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రం లో నిర్వహించిన వాక్ ఫర్ ఇన్నోవేషన్ కార్యక్రమం కామారెడ్డి లో అందరి దృష్టిని ఆకర్షించింది.కామారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ కేంద్రం ప్రధాన కార్యక్రమం అయిన ఇంటింటా ఇన్నోవేటర్ 2024 ప్రచారంలో భాగంగా కామారెడ్డి జిల్లా లో నిర్వహించిన వాక్ ఫర్ ఇన్నోవేషన్ కార్యక్రమన్ని నిజాం సాగర్ చౌరస్తా నుండి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ వరకు జరిగిన ర్యాలీని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జెండా ఊపి ప్రారంభించారు.గ్రామీణ తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్క ఆవిష్కర్తను ఇంటింటా ఇన్నోవేటర్ కు దరఖాస్తు చేసుకో వలసిందిగా కలెక్టర్ కోరనైనది. తమ అద్భు తమైన ఆలోచనలతో, స్థానిక సమస్యలకు ఆవిష్కరణలు తయారు చేసి ఆ సమస్యకు అడ్డుకట్ట వేసిన ప్రతి ఒక్క ఆవిష్కర్తను దరఖాస్తు చేసుకునేందుకు ఆహ్వానిస్తు న్నాము. సవాళ్లను పరిష్కరించే అత్యంత ఆశాజనకమైన పరిష్కారాలు 15 ఆగస్టు 2024న అవార్డులతో గుర్తించబడతాయని. ఈ సంవత్సరం మరిన్ని ఔత్సాహిక ఆవిష్క ర్తలకు సమగ్ర మద్దతు అందించేందుకు తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ సిద్ధంగా ఉందని తెలిపారు.జిల్లాలోని ప్రజలకు ఆవిష్క రణ సంస్కృతిపై అవగాహన కల్పించేందుకు చేసిన ఈ కార్యక్రమం నూతన ఆవిష్కరణల సంస్కృతి గురించి గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు, గ్రామీణ ఆవిష్కర్తలు మరియు ప్రజలకు సాధికారత కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించిం దన్నారు.అత్యంత ఆకర్షణీయమైన ఆవిష్కర ణలకు గుర్తింపుతో పాటు మద్దతు కూడా లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్డిఓ రంగనాథ్, డిపిఓ శ్రీనివాస్ రావు, విద్యా శాఖ అధికారి రాజు.ఎమ్మార్వో జనార్దన్, మున్సిపల్ కమిషనర్ సుజాత, డిడ బ్ల్యూఓ భావయ్య, డి ఎస్ ఓ సిద్ది రాం రెడ్డి, ఈ డి ఎం ప్రవీణ్, టి ఎస్ ఐ సి. డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ గగన్, ప్రభుత్వ డిగ్రీ మరియు ఆర్ కే డిగ్రీకాలేజ్ విద్యార్థులు,ఎన్.సి.సి విద్యార్థు లు విద్యార్థులు పాల్గొన్నారు.

# 'స్వచ్ఛదనం.. పచ్చదనం' విజయవంతం చెయ్యండి

**వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్**



**రాజన్నసిరిసిల్లజిల్లా (జనంసాక్షి):** పరిశుభ్రత,పచ్చదనాన్ని పెంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛదనం.. పచ్చదనానికి శ్రీకారం చూడుతున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ అన్వేష్ మాట్లాడుతూ వేములవాడ మున్సిపల్ పరిధిలో 9 వరకు ఈ కార్యక్రమాన్ని రోజు వారిగా చేయాల్సిన పనుల ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. మున్సిపల్ సిబ్బంది, టీమ్ సభ్యులు రోజూ ఆయా కార్యక్రములు పర్యవేక్షిస్తూ కలెక్టర్ నివేదిస్తామన్నారు.ఈ నెల 5 న స్థానిక నాయకులు,మహిళా సంఘాలు, యూత్, వార్డు కమిటీ సభ్యులతో సమావేశం నిర్వ హించి,ర్యాలీ తీస్తామన్నారు.మహిళా సం ఘాల ద్వారాఅన్ని గృహాల నుంచి వేరు చేయబడిన వ్యర్థాలను సేకరించడం,వీధులు, బహిరంగ ప్రదేశాలను శుభ్రం చేయాలని, ఏరియాల వారిగా శుభ్రత, రోజువారీ ప్రాతిపదికన చెత్త హాని కలిగించే పా యింట్లపై దృష్టి పెట్టాలని సిబ్బందికి సూచించామన్నారు. రెండో రోజున అన్ని తాగునీటి వనరులు శుభ్రం చేయాలని, రోజూ క్లోరినేషన్ చేసిన నీటిని మాత్రమే ప్రజలకు సరఫరా చేయా లన్నారు. మురికి కాలువల్లో పూడిక తీయిం చాలని, లోతట్టు ప్రాంతాలు, నీటి నిల్వగల ప్రదేశములను గుర్తించి, మొరం నింపాలని ఆదేశించామన్నారు. నాలుగో రోజున మహి ళా సంఘాలు బాధ్యులు, ఆశాలు, పాఠశాల సమావేశాల్లో డెంగ్యూ, మలేరియాపై అవగా హన కల్పించాలన్నాం. ఆఖరి రోజున ప్రతి శుక్రవారం అన్ని గృహాలను సందర్శించి ఆవరణలో ఉన్న అన్ని నీటి నిల్వలు తొలగిం చాలని, అన్ని గృహాల్లో ఉపయోగించని వస్తువులను వారి ఇంటి నుంచి తొల గించాలని ఆదేశించమన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో డ్రై డే నిర్వహించాలని, ప్రతి ఇంటిలో టీ కప్పులు, షూలు, సీసాలు, టైర్లు వస్తువులు, వంటి వాటిని తొలగించి దోమలు వృద్ధి కాకుండా చూడాలని సూచిం చమన్నారు. మున్సిపల్ పరిధిలో ఉన్న శిథిలమైన భవనాలు,గోడలు తొలగించాలని, రోడ్డు ప్రక్కన స్థలాలను గుర్తించి, మొక్కలను నాటి వన మహోత్సవం కార్యక్రమము నిర్వహించాలన్నారు. ప్రతి ఇంటికి కనీసం 6 మొక్కలను పంపిణీ చేయాలని వాటిలో మునగ, కరివేపాకు, వేప,మామిడి,ఉసిరి, జామ,దానిమ్మ ఉపయోగపడే పండ్ల, ఇతర మొక్కలను పంపిణీ చేయాలనుకుంటున్నామ న్నారు. ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛ దనం-...పచ్చదనం రోజుగా నిర్వహిం చాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామన్నారు.

# కొత్త మైన్స్ కోసం కొట్లాడుతున్నాం

- గుర్తింపు పత్రం లేకుండా యాజమాన్యం సమావేశాలు నిర్వహించదు
- సమస్యల పరిష్కారానికి జేసీసీ, స్ట్రక్చర్ సమావేశాలు జరగాలి..
- ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్..



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణిలో కార్మి కుల భవిష్యత్తు కోసం, సంస్థ మనుగడ కోసం కొత్త మైన్స్ రావాలని కేంద్ర ప్రభు త్వంతో ఏఐటియుసి కొట్లాడుతుందని సిం గరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటి యుసి) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకు మార్ పేర్కొన్నారు.శనివారం సింగరేణి ఆర్జీ-వన్ ఏరియాలోని జిడికే వన్ ఇంక ్లయిన్‌లో జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం కొత్త మైన్స్‌ను సింగరేణికి ఇవ్వకుండా 2015లో ఎం.ఎం.డి.ఆర్ చట్టాన్ని తీసుకవచ్చి వేలం ద్వారా ప్రైవేటు వారికి ఇస్తుందని ఆయన అన్నారు. జూలై 21న హైదరాబాద్‌లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి 60 గనులను వేలం వేసేందుకు ప్రక్రియను ప్రారంభించారని ఇందులో తెలంగాణకు చెందిన మంచిర్యాల జిల్లాలోని శ్రావణ్‌పల్లి మైన్ ఉందని ఆయన అన్నారు.శ్రావణ్‌పల్లి మైన్‌ను వేలం వేయ కుండా సింగరేణికి ఇవ్వాలని ఏఐ టియుసి యూనియన్ కేంద్ర మంత్రి కిష న్‌రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు.ఏఐటియుసి కేసు వేయడం వల్ల సింగరేణిలో ఏడవ దపా గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగాయని ఆయన అన్నారు.కార్మికుల ముఖ్యమైన సమస్యలను పరిష్కారం కావాలంటే జేసిసి స్ట్రక్చర్ సమావేశాలు యాజమాన్యం ఏర్పాటు చేయాలని, గుర్తింపు పత్రం ఇవ్వకుండా సమావేశాలు జరుపకుండా సమస్యలు ఎట్లా పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. నాలుగు సంవత్సరాల కాలపరిమితి ఉండాలని ఏఐటియుసి డిమాండ్ చేస్తుందని అందుకు ఏ పోరాటమైన చేస్తామని ఆయన అన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, ఏఐటియుసి బ్రాంచి కోశాధికారి ఎస్.వెంకట్‌రెడ్డి, పిట్ సెక్రటరీ మానాల శ్రీనివాస్, జిడికె 2వ ఇంక్లైన్ పిట్ సెక్రటరీ పర్లపెల్లి రామస్వామి, నాయకులు ఉప్పులేటి తిరుపతి, కలవేణి రాజేష్, నేరెళ్ళ తిరుపతి, రఘు,మనోజ్, సం పత్ రావు, కొప్పుల లింగయ్య, అంకుల్, ర మేష్‌గౌడ్, సలీం, నగేష్, నరేష్ పాల్గొన్నారు.



## మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకే : సీఐ మొగిలి

**ముస్తాబాద్(జనంసాక్షి):** వాహనదారులు రోడ్డు నిబంధనలను పాటించాలని, ప్రయాణ సమయాల్లో వాహన దారులు సరైన ధ్రువ పత్రాలు కలిగి ఉం డాలని సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి వాహనా దారులకు సూచించారు. ముస్తాబాద్ మం డల కేంద్రం లో ముస్తాబాద్ ఎస్ ఐ గణేష్ తో కలసి ప్రధాన రహదారి గుండా వెళ్లే వాహనాలను తనిఖీ నిర్వహించారు. వాహ నదారులు తప్పనిసరిగా ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు, ఏ విషయంలోనైనా పోలీసులు మీకు సహకరిస్తారని పోలీసులకు మీరు కూడా సహకరించాలని చట్టబద్ధంగా ఏ పనైనా పోలీసులు చేస్తారని చట్ట వ్యతిరేక పనులు చేస్తే మాత్రం కఠినంగా శిక్షించాల్సి వస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు

# మత్తు పదార్థాల వల్ల విద్యార్థుల భవిష్యత్ అంధకారం




**ముస్తాబాద్(జనంసాక్షి):**మత్తు పదార్థాల వినియోగం వలన విద్యార్థులు భవిష్యత్తు అంధకారం అవుతుంది అని, కావున మాద కద్రవ్యాలకు దూరంగా ఉంటూ, డ్రగ్స్, గంజాయి నివారణలో యువత భాగస్వా ములు కావాలని నార్కోటిక్స్ సీఐ కృష్ణ మూ ర్తి అన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రం లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదర్శ పాఠశాల, విద్యార్థిని విద్యార్థులతో స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో స్థానిక ఎస్ ఐ గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గంజాయి, మత్తుపదార్థాల నియంత్రణ పై ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సు కు హాజరయ్యారు. సుమారు 250మంది విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు.చుట్టుపక్కల గాని మీ గ్రామంలో కానీ ఎవరైన గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్, ఉపాధ్యా యులు. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## 'సరస్వతి'లో ఘనంగా బోనాల జాతర నిర్వహణ

**తంగళ్ళపల్లి(జనంసాక్షి):**మండలంలోని మం డేపల్లి సరస్వతి విద్యా నికేతన్ హై స్కూల్ లో ఘనంగా బోనాల కార్యక్రమం కరస్పాండెం ట్ కొక్కుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. విద్యార్థులు ప్రత్యేకంగా తయారు చేసుకొచ్చిన బోనాలను నెత్తిన పెట్టుకొని పోతురాజుల నృత్యాలు, డప్పు చప్పుళ్ళ మధ్య బోనాల జాతరను అంగరంగ వైభవంగా పాఠశాలలో నిర్వహించుకున్నారు. అలాగే సాంస్కృత కార్యక్రమాలను చేపట్టి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆషాఢ మాసంలో తెలంగాణ వ్యాప్తంగా బోనాల జాతర కన్నుల పండుగగా సాగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే



విద్యార్థి దశ నుంచే తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియ జేయడమే పాఠశాల ప్రధాన ఉద్దేశమన్నారు. తెలంగాణలో జరిగే ఈ బోనాల జాతరకు ప్రత్యేకత ఉందన్నారు. ప్రతి ఒక్కరూ సుఖ,సంతోషాలతో పాటు పాడి,పంటలతో ఉండేందుకే ఆషాఢ మాసంలో బోనాల పండుగను జరుపుకుంటారని పేర్కొన్నారు.

## చొప్పదండి ఎమ్మెల్యే సతీమణి సంస్మరణ సభ

**పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్**



**చొప్పదండి (జనంసాక్షి):** ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి మేడిపల్లి రూపాదేవి సంస్మరణ సభను శనివారం చొప్పదండి మండల కేంద్రంలో నిర్వహిం చారు. ఈ సంస్మరణ సభకు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమా ర్, విప్ ఆది శ్రీనివాస్, మైనంపల్లి హనుమం తరావు, నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు హాజరై రూపా దేవి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఎమ్మెల్యేను పరామర్శించారు .ఆరు మండలాల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అమ్మపాలే అమృతం

**మల్లాపూర్(జనంసాక్షి):**వెంకట్రావు పేట గ్రామపంచాయతీలో అంగన్వాడీ టీచర్స్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఘ నంగా నిర్వహించారుఅంగన్వాడి టీచర్స్ సం ధ్యారాణి జమున పద్మావతి ఆశా కార్యకర్తలు శారద రాణి స్రవంతి బాలింతలు గర్భవతులు కిశోర బాలికలు తదితరులు ఉన్నారు





# కేసుల విచారణ పకడ్బందీగా నిర్వహించాలి

**పోలీసు అధికారులు , పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సమన్వయ సమావేశంలో సీపీ అభిషేక్ మొహంతి**

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 03 (జనంసాక్షి):** కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలు లో శనివారం కమిషనరేట్ లోని పోలీసులు, జిల్లాలోని అన్నీ కోర్టులకు చెందిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమన్వ య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంన గర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి మాట్లాడు తూ... నిందితులకు శిక్షపడుటలో పోలీసులతోపాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల కీలకపాత్ర ఉంటుందన్నారు. వివిధ ఘటనల్లో నిందితులపై నమోదైన కేసుల్లో ఎఫ్ఐఆర్ నమోదు మొదలు, కేసు విచారణ, కోర్టులో వచ్చే ట్రయల్, క్రైమ్ డీటెయిల్ ఫారం, ఛార్జ్ షీట్ లలో దొర్లే పొరపాట్లను సరిచేస్తూ సదరు పోలీస్ అధికారులకు సూచన చేయడం, పోలీసు అధికారులు సాక్షులను సరైన పద్దతిలో ప్రొడ్యూస్ చేయు పద్ధతి, మొదలైన అనేక అంశాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చించారు. కేసులు వీగిపోకుండా సరైన పద్ధతిలో ఇరువురి సమన్వయంతో నిందితులకు శిక్షపడేలా కృషి చేయాలన్నారు. సైబర్ క్రైమ్ నేరాల్లో తస్కరించబడిన సొమ్మును ఫ్రీజ్ చేస్తామని, అట్టి సొమ్మును భాదితులకు అందజేయుటలో సంబంధిత మేజిస్ట్రేట్ ల యొక్క అనుమతి ద్వారా బాధితులకు త్వరితగతిన అందజేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెం డింగ్ లో వుండి సీసీ నెంబర్లు రాని కేసులకు సీసీ నంబ ర్లు తీసుకోవాలని తెలిపారు. దేశ వ్యాప్తంగా అమల వుతున్న నూతన చట్టాలను అమలుచేసే సమయంలో పోలీసు అధికారులకు ఏర్పడే సందేహాలను నివృత్తి చేయాలని కోరారు.అడిషనల్ డీసీపీ ఏ లక్ష్మీనారాయణ తో పాటు డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వి.లక్ష్మి ప్రసాద్, ఏసీపీ లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వాయనాడ్ ప్రజలకు అండగా నిలుద్దాం.. – సీపీఐ (యం) పెద్దపల్లి జిల్లా కమిటీ..

**గోదావరిఖని, జనంసాక్షి :**వాయనాడ్ ప్రజలకు అండగా నిలుద్దాం' అని సిపిఐ(యం) పిలుపునిచ్చింది. దీనికి సంబంధించి శనివారం గోదావరిఖనిలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి, ఎ.మహేశ్వరి మాట్లాడుతూ కేరళలోని వాయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన దుర్ఘటనలో 300 మందికి పైగా మృత్యువాతపడ్డారని, వందలాదిమంది గాయాల తో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని అన్నారు. అదేవిధంగా కొంతమంది జాడ ఇంతవరకు కానరా వడం లేదన్నారు. ఈసందర్భంగా బాధిత ప్రజలకు జరిగిన నష్టం పూడ్చలేనిదనీ అన్నారు.రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఎంత సహాయ సహకారాలు అందిం చినప్పటికీ యావత్ భారత ప్రజానీకం అండగా నిలవా ల్సిన సమయమిదనీ అన్నారు.విపత్తు వేళ కేరళలోని



వయనాడ్‌కు ప్రజలంతా అండగా నిలవాలని సిపిఐ (యం) పొలిట్‌బ్యూరో పిలుపు మేరకు సిపిఐ(యం) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విరాళాలు సేకరిం చి బాధితులకు పంపాలని నిర్ణయించింది.అందులో భా గంగా గోదావరిఖనిలో ప్రజల వద్దకు వెళ్లి బాధితులకు సహాయార్థం రూ.2650లు విరాళాలు సేకరించడం జరిగిందని వీటిని రాష్ట్ర కమిటీకి అందిస్తామని, విరాళాల సేకరణలో పాల్గొన్న సిపిఎం కార్యకర్తలకు, విరాళాలు ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం

- 5 నుంచి 'స్వచ్ఛదనం-పచ్చదనం' ..
- నగరపాలక కమిషనర్ సీహెచ్ శ్రీనివాస్..

**గోదావరిఖని, జనంసాక్షి :**ఆగస్టు 5 నుండి 9 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ కోరారు.ఈ మేరకు శనివారం నగర పాలక సంస్థ కార్యాలయంలో వివిధ విభాగాల అధికారులు,వార్డు అధికారులు, మెప్మా ఆర్పిలతో వేర్వేరుగా సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమా ణాలు మెరుగుపరచడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభిస్తున్న ఈ కార్యక్రమాన్ని రామగుండం నగరంలో అమలు చేయడానికి జిల్లా కలెక్టర్ నిర్దేశించిన విధి విధానాలననుసరించి ఐదు రోజుల కార్యాచరణ ప్రణాళికా రూపొందించినట్లు తెలిపారు. ఆగస్టు 5 న ప్రారంభ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజా ప్రతిని ధులు , స్వయం సహాయక సంఘాలు, వార్డు కమిటీ సభ్యుల సహకారంతో స్వచ్ఛదనం-పచ్చదనం మెరుగుప రచడంపై అవగాహనా సమావేశాలు ర్యాలీ,ఇతర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆగస్టు 6న త్రాగు నీటి వనరులు, వాన నీటి సంరక్షణ కు సంబందించిన పనులు,7న నీరు నిలిచిన గుంతలను



పూడ్చడం, మురుగు నీరు నిలువ ఉండ కుండా ఏర్పాట్లు చేయడం,8న వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సహకారంతో జ్వర సర్వే, అంటువ్యాధుల వ్యాప్తి నివారణా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అలాగే పశు సంవర్ధక శాఖ సిబ్బంది సహకారంతో కుక్కల సర్వే , మనుషులపై దాడి చేసే స్వభావం ఉన్న వీధి కుక్కలను గుర్తించి స్టెరిలైజ్ చేయడం, జంతు జనన నియంత్రణ కేంద్ర నిర్వహణ తదితర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఆగస్టు 9న డ్రై డే పాటిస్తూ నివాస గృహాలతో పాటు ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ స్థలాలను శుభ్రం చేయడం, శిధిలావస్థ కు చేరుకున్న భవనాలు, గోడలను గుర్తించి తొలగించడం, వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం, మొక్కలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి విజయవంతంగా నిర్వహించడానికి అందరు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో నగరపాలక సంస్థ సెక్రెటరీ రాజు, సూపరిండెంట్ మనోహర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకే విద్యార్థుల నాయకుల ఎంపిక

**చొప్పదండి ఆగస్టు (జనంసాక్షి):** పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాయకత్వ లక్షణాల గురించి తెలియజేయాలని ఉద్దేశంతోనే పాఠశా లలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ శ్రీపాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో విద్యార్థి నాయకుల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులలో అన్ని రంగాలలో విద్యార్థుల అత్యున్నత ప్రతిభను అనుసరించి స్కూల్ హెడ్బాయ్,స్కూల్ హెడ్ గర్ల్,స్పోర్ట్స్ హెడ్ బాయ్,స్పోర్ట్స్ హెడ్ గర్ల్ ఎంపిక చేసి విద్యార్థి నాయకులకు బ్యాడ్జిలను అందజేశారు. పాఠశాల లోని విద్యార్థులకు సంబంధించిన నాలుగు విభాగాల




హౌస్ కెప్టెన్, వైస్ కెప్టెన్ లను ఎంపిక చేసి వారికి హౌస్ బ్యాడ్జిలను అందజేసి వారిని అభినందించారు. విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలను అలవర్చుకున్నట్లయితే అది తమ జీవితంలో ఎదుగుదలకు తోడ్పడడమే కాకుండా,మంచి నాయకునిగా తయారు అవ్వడానికి ఉపకరిస్తుందని తెలిపారు. స్కూల్ ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## లక్కీడిప్‌లో మహిళలకు బహుమతులు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ వారి డీలక్స్ బస్సులలో ప్రయాణించిన మహిళా ప్రయాణికులకు సంస్థ ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు ప్రతి 15 రోజులకు ఒకసారి గిఫ్ట్ స్కీములు ప్రవేశపెట్టిన్నారు. డీలక్స్ బస్సులలో ప్రయాణం చేసిన మహిళా ప్రయాణికులు వారు తీసుకున్న టికెట్ వెనుక వారి పేరు ఫోన్ నెంబర్ రాసి బస్సులో ఏర్పాటు చేసిన లక్కీ డిప్ బాక్స్ లో వేస్తుంటారు. లక్కీ డిపులో గెలుపొందిన వారికి శనివారం వేములవాడ బస్టాండ్లో ఎఎస్పి శేషాద్రిని రెడ్డి ద్వారా మొదటి బహుమతి రేగూరి సుజాత, రెండవ బహుమతి అఖిల, మూడవ బహుమతి రమ్య లకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ బోనాల శ్రీనివాస్, ట్రాఫిక్ సూపర్వైజర్ సత్యనారాయణ, ఆఫీస్ సూపర్డెంట్ సత్యనారాయణ,పిఆర్వో శ్రీనివాస్ యాదవ్,శ్రీనివాస్ మల్లేశం, డ్రైవర్లు,కండక్టర్లు, ప్రయాణికులు పాల్గొన్నారు.



# పథకం ప్రకారమే హనియా హత్య

జరిపిందని వెల్లడించింది. ఈ ఆపరేషన్‌లో ఇజ్రాయె ల్‌కు అమెరికా సహకరించిందని ఆరోపించింది. ఈ దాడి తీవ్ర విధ్వంసాన్ని సృష్టించిందని పేర్కొంది. అయితే.. ఆ ప్రదేశం ఎక్కడనేది మాత్రం వెల్లడించలేదు. హనియా గదిలో బాంబులు అమర్చి పేల్చివేసినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వచ్చిన వేళ.. ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్ ఈమేరకు ఓ వీడియో ప్రకటన విడుదల చేసింది.ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో ఆ దేశ నూతన అధ్యక్షుడి ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న హనియా.. అదే నగరంలో హత్యకు గురైన విషయం తెలిసిందే. పథకం ప్రకారం ఇజ్రాయెల్ ఈ దాడి చేసినట్లు ఇరాన్ ఆరోపించింది. దీనికి సరైన సమయంలో, ప్రదేశంలో ప్రతీకారం తప్పదని హెచ్చరించింది. దీనికి సరైన సమయంలో, ప్రదేశంలో ప్రతీకారం తప్పదని హెచ్చరించింది.ఇజ్రాయెల్‌పై ప్రత్యక్ష దాడికి ఇరాన్ అగ్రనేత అయతుల్లా అలీ ఖమేనీ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో టెల్ అవీవ్‌కు అండగా ఉండేందుకు అమెరికా రంగంలోకి దిగింది. పశ్చిమాసియాకు యుద్ధ నౌకలు, ఫైటర్ జెట్లను పంపిస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్‌లోనూ ఇరాన్ క్షిపణులు, డ్రోన్లతో దాడి చేసిన వేళ.. ఇజ్రాయెల్‌కు రక్షణగా నిలిచింది.



# సకల హంగులతో కొత్త క్రికెట్ అకాడమీ

భారత క్రికెటర్లకు సకల హంగులతో కూడిన జాతీయ క్రికెట్ అకాడమీ అందుబాటులోకి రానుంది. బెంగళూరులో కొత్తగా నిర్మించిన అకాడమీ దాదాపు పూర్తి కావొచ్చింది. అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందుతుతున్న ఈ క్రికెట్ అకాడమీ విశేషాలు, ఫొటోలను శనివారం బీసీసీఐ సెక్రటరీ జై షా అభిమానులతో పంచుకున్నాడు. ఎక్స్ ఖాతాలో షా కొత్త క్రికెట్ అకాడమీకి సంబంధించిన ప్రత్యేకతలను ప్రస్తావించాడు. కొత్త జాతీయ క్రికెట్ అకాడమీ ఏర్పాటు ప్రక్రియ ముగింపు దశకు వచ్చిందనే విషయాన్ని మీతో పంచుకోవడం చాలా సంతోషంగా ఉంది. త్వరలోనే బెంగళూరులో ఈ అకాడమీని ప్రారంభించనున్నాం. ఈ కొత్త ఎన్‌సీఏలో మూడు ప్రపంచ స్థాయి మైదానాలు, 45 ప్రాక్టిస్ పిచ్‌లు, ఇండోర్ క్రికెట్ పిచ్‌లు, ఒలింపిక్ పోటీల్లో ఉపయోగించేంతటి పెద్ద పరిమాణంలోని ఈత కొలను ఉన్నాయి. ఇవే కాకుండా అర్ట్ ట్రైనింగ్, ఆటగాళ్ల చికిత్స, స్పోర్ట్స్ సైన్స్‌కు సంబంధించిన సకల వసతులు ఉన్నాయి. భారత క్రికెటర్లు, భావి ఆటగాళ్లు ఒక సకల సౌకర్యాలతో కూడిన వాతావరణంలో నైపుణ్యాలు పెంపొందించేందుకు మా ఈ ప్రయత్నం ఉపకరిస్తుందని మేము భావిస్తున్నా' అని షా వెల్లడించాడు.

# శ్రీలంకతో భారత్ తొలి వన్డే టై

కొలంబో వేదికగా శుక్రవారం భారత్, శ్రీలంక క్రికెట్ జట్లు వన్డే సిరీస్‌ను మొదలుపెట్టాయి. ఇందులో భాగంగా మొదటి వన్డే మ్యాచ్ టైగా ముగిసింది. చివరి వరకు ఉత్కంఠ భరితంగా సాగింది ఈ మ్యాచ్. మందకొడి పిచ్‌పై తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక జట్టు 8 వికెట్లు కోల్పోయి 230 పరుగులు చేసింది. ధునిత్ వెల్లలాగే (66 నాటౌట్, 65 బంతుల్లో), నిస్సాంక (56 పరుగులు, 75 బంతుల్లో) అర్ధశతకాలతో రాణించారు. ఇక భారత బౌలర్లలో అక్షర్ పటేల్, అర్షదీప్ సింగ్ తలో రెండు వికెట్లు తీశారు. ఆ తర్వాత 231 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్.. 47.5 ఓవర్లలో సరిగ్గా 230 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. రోహిత్ శర్ (58 పరుగులు 47 బంతుల్లో) టాప్ స్కోరర్ గా నిలిచాడు. అక్షర్ పటేల్ (33 పరుగులు, 57 బంతుల్లో), కేఎల్ రాహుల్ (31 పరుగులు 43 బంతుల్లో), విరాట్ కోహ్లి (24 పరుగులు 32 బంతుల్లో), శ్రేయస్ అయ్యర్ (23 పరుగులు 23 బంతుల్లో) చేశారు. ఇక శ్రీలంక బౌలర్లలో హసరంగ, అసలంక చెరో మూడు వికెట్లు తీశారు. వెల్లలాగే రెండు వికెట్లతో సత్తాచాటారు. అయితే.. భారత్‌కు లక్ష్య చేదనలో ముందుగా మంచి ఆరంభం లభించింది. కానీ.. రోహిత్, గిల్ ఔట్ అయిన తర్వాత వికెట్ల పతనం మొదలైంది. కోహ్లి-శ్రేయస్, కేఎల్ రాహుల్- అక్షర్ పటేల్ ఇన్నింగ్స్ చక్కదిద్దాడానికి ప్రయత్నించినా.. స్కోరు బోర్డు పెద్దగా ముందుకు కదల్లేదు. చివరకు 230 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. మ్యాచ్ టైగా ముగిసింది. అయితే.. ఈ మ్యాచ్ టైగా ముగిస్తే.. సూపర్ ఓవర్ ఎందుకు పెట్టలేదనే ప్రశ్న చాలా మందిని వెంటాడుతోంది. ఇటీవల ముగిసిన మూడో టీ20 కూడా టైగానే




మారింది. ఫలితం తేలడం కోసం సూపర్ ఓవర్ నిర్వహించగా భారత్ గెలిచింది. కానీ ఇవాళ వన్డేకు సూపర్ ఓవర్ నిర్వహించలేదు. ఎందుకంటే ఐసీసీ వన్డే రూల్స్ ప్రకారం ద్వైపాక్షిక సిరీస్‌ల్లో ఓ మ్యాచ్‌లో విజేతను తేల్చుడానికి సూపర్ ఓవర్ నిర్వహించరు. ఐసీసీ టోర్నమెంట్స్, ఆసియా కప్, ముక్కోణపు సిరీస్ వన్డే ఫార్మాట్‌లో జరిగితే మాత్రం సూపర్ ఓవర్లను నిర్వహిస్తారు. ఆ కారణంతో తొలి వన్డేకు సూపర్ ఓవర్ జరగలేదు.

# ఒలింపిక్స్‌లో లవ్ ప్రపోజల్




పారిస్ ఒలింపిక్స్ లో అద్భుతమైన దృశ్యం ఆవిష్కృతమైంది. శుక్రవారం జరిగిన పారిస్ ఒలింపిక్స్‌లో చైనా బ్యాడ్మింటన్ క్రీడాకారిణి హువాంగ్ యా కియోంగ్ స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. అయితే, తన ఆనందం దానికే పరిమితం కాలేదు. స్వర్ణం గెలిచిన వెంటనే తోటి ఆటగాడు ఆమెకు ప్రపోజ్ చేశాడు. డబుల్స్ ప్లేయర్ యుచెన్ మెకాళ్లపై కూర్చుని ఉంగరంతో ఆమెకు లవ్ ప్రపోజ్ చేశాడు. దీంతో.. హువాంగ్ ఆశ్చర్యం, ఆనందంతో ఓకే చెప్పింది. పారిస్ ఒలింపిక్స్‌లో లవ్ ప్రపోజల్ ఇదే తొలిసారి. కాగా.. ఈ క్యూట్ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. హువాంగ్, జెంగ్ సి వీతో కలిసి మిక్స్‌డ్ డబుల్స్ ఈవెంట్‌లో 21-8 21-11తో దక్షిణ కొరియాకు చెందిన కిమ్ వాన్ హెూ.. జియోంగ్ నా యున్‌లను ఓడించి స్వర్ణ పతకాన్ని గెలుచుకుంది. మెడలో బంగారు పతకాన్ని ధరించి, చైనాకు చెందిన మరో బ్యాడ్మింటన్ సహచరుడు లి యుచెన్‌ను కలవడానికి వచ్చింది. లి మొదట ఆమెకు ఒక పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి.. ఆ తర్వాత మోకాళ్లపై కూర్చుని హువాంగ్ కు ప్రపోజ్ చేశాడు. ఇది చూసిన హువాంగ్ ఆశ్చర్యం, ఆనందానికి గురై ఓకే చెప్పేసింది.

# బీసీసీఐ కండీషన్‌కు షమీ అంగీకారం



జాతీయ జట్టులోకి రావాలంటే.. ఎవరైనా సరే దేశవాళీ క్రికెట్‌లో ఆడాలి. ఇది బీసీసీఐ పెట్టిన షరతు. దీనిని పాటించకపోవడంతోనే యువ క్రికెటర్ ఇషాన్ కిషన్ ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. ఏకంగా సెంట్రల్ కాంట్రాక్ట్‌ను కోల్పోవాల్సి వచ్చింది. ఈ కండీషన్‌ను పాటించేందుకు భారత సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ సిద్ధమయ్యాడు. గత వరల్డ్ కప్ తర్వాత మోకాలికి శస్త్రచికిత్స చేయించుకున్నాడు. దాదాపు ఆరు నెలల విరామం తర్వాత మళ్లీ మైదానంలోకి దిగనున్నాడు. పశ్చిమ్ బెంగాల్ తరఫున ఆడేందుకు సిద్ధమని ఇప్పటికే ప్రకటించాడు. ఇప్పటివరకు జాతీయ క్రికెట్ అకాడమీలో ఉంటూ బౌలింగ్ ప్రాక్టీస్ చేసిన షమీ.. తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకొనేందుకు డొమిస్టిక్ క్రికెట్‌ను వేదికగా చేసుకోవాలని భావించాడు. సెప్టెంబర్‌లో బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్ నాటికి సిద్ధం కావాలని చూస్తున్నాడు. నవంబర్-డిసెంబర్‌లో ఆసీస్‌తో ఐదు టెస్టుల సిరీస్ జరగనుంది. "నేను ఎప్పుడు జాతీయజట్టులోకి వస్తానో చెప్పడం కష్టమే. దానికోసం తీవ్రంగా సాధన చేశా. భారత జెర్సీని ధరించే ముందు బెంగాల్ తరఫున మైదానంలోకి దిగుతా. పూర్తిస్థాయిలో సన్నద్ధమయ్యేందుకు కనీసం మూడు మ్యాచ్‌లు ఆడేందుకు ప్రయత్నిస్తా. గత వన్డే ప్రపంచకప్ సమయంలో అయిన గాయం ఇంత తీవ్ర స్థాయికి వెళ్తుందని అస్సలు ఊహించలేదు. వన్డే కప్ ముగిసిన తర్వాత.. ఐపీఎల్ ఉంటుంది. అందులో ఆడితే టీ20 ప్రపంచకప్ కోసం రెడీ అవ్వొచ్చని భావించా. కానీ, గాయం పరిస్థితి శస్త్రచికిత్స వరకు వెళ్లింది. ముందుగానే పసిగట్టడంలో నేను విఫలమయ్యా. శస్త్రచికిత్స తర్వాత కూడా వైద్యులు గాయం నయం కావడానికి చాలా సమయం పడుతుందని చెప్పారు" అని షమీ వెల్లడించాడు.



# తృటిలో చేజారింది

## ఫైనల్‌లో మను భాకర్ ఓటమి..

పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ మరో పతకాన్ని కోల్పోయింది. భారత స్టార్ షూటర్ మను భాకర్ మరో పతకం తృటిలో చేజారింది. మహిళల 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో నాలుగో స్థానంలో నిలవడంతో.. ఓటమి పాలయ్యారు. హెూరా హెూరీగా సాగిన పోరులో అద్భుతంగా రాణించిన మను.. 4వ స్థానంలో నిలవడంతో పోటీ నుంచి ఎలిమినేట్ అయింది. టాప్-3 లో ఉంటే పతకం వచ్చేది. ఈ పోటీలో మొత్తం 10 సిరీస్ షాట్లు కాల్చాల్సి ఉంది. ఒక సిరీస్‌లో మొత్తం ఐదు షాట్లు ఉన్నాయి. మూడు సిరీస్‌ల తర్వాత ఎలిమినేషన్ రౌండ్ ప్రారంభమైంది. కాగా.. ఒలింపిక్స్‌లో ఆమె ఇప్పటికే రెండు కాంస్య పతకాలు సాధించిన విషయం తెలిసిందే.. హంగేరీకి చెందిన నాల్గవ ర్యాంక్ వెరోనికా మేజర్, మను భాకర్ మధ్య పోటీ జరిగింది. ఈ సిరీస్‌లో మను మూడు షాట్లను మిస్ చేయగా, వెరోనికా రెండు షాట్లను మిస్ చేసి మూడు షాట్లతో లక్ష్యాన్ని చేధించి మను కంటే ముందుంది. ఈ విధంగా మను పతకాన్ని కోల్పోయింది. దీంతో.. వెరోనికా కాంస్యం కైవసం చేసుకుంది. దక్షిణ కొరియాకు చెందిన జిన్ యాంగ్ స్వర్ణ పతకాన్ని, ఫ్రాన్స్‌కు చెందిన కెమిల్లె రజత పతకాన్ని గెలుచుకున్నారు. అయితే.. 10 సిరీస్‌ల తర్వాత ఇద్దరి స్కోరు 37-37గా ఉంది. ఆ తర్వాత ఇద్దరి మధ్య షూటౌట్ జరిగింది. అందులో జిన్ టార్గెట్‌పై నాలుగు షాట్లు కొట్టగా, కెమిల్ ఒకే ఒక్క షాట్ లక్ష్యాన్ని చేధించింది.

# గండీడ్‌లో ఏటీఎం చోరీకి విఫలయత్నం






**మహమ్మదాబాద్/గండీడ్ ఆగస్టు 2 (జనంసాక్షి ) :**
గండీడ్ మండల కెంద్రంలోని ఎస్ బిఐ దగ్గర దొంగలు ఏటీఎం చోరీకి విఫలయత్నం చేశారు. ఎస్‌బీఐ ఏటీఎంలో శనివారం తెల్లవారు జామున దోపిడీయత్నం జరిగింది. దొంగలు ఏటీఎం మిషన్‌ను ఓపెన్ చేసేందుకు గాను గ్యాస్ కట్టర్‌ను వినియోగించారు. ఈ క్రమంలో ఎస్బిఐ మేనేజర్ కు అలర్ట్ మెసేజ్ వెళ్లడంతో బ్యాంక్ సిబ్బంది అలర్ట్ అయ్యి భవన యజమానికి సమాచారం అందించారు వెంటనే భవన యజమాని 100కు డయల్ చేసి జరుగుతున్న సన్నివేశాన్ని పోలీసులకు వివరించగా వెంటనే స్పందించిన పోలీసులు అక్కడికి చేరుకోగా అప్పటికే దొంగలు పరారయ్యారు. ఈ ఘటనలో ఏటీఎం సెంటర్ పాక్షికంగా దగ్ధమైంది. సమాచారం తెలుసుకున్న ఎస్‌బీఐ, పోలీస్ సిబ్బంది హుటాహుటీన అక్కడకు చేరుకున్నారు. సంఘటన స్థలాన్ని మహబూబ్నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు సీఐ గాంధీ నాయక్ పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేరాలను అదుపుకోవాలంటే పోలీసులకు ప్రజల సహకారం అవసరమని ఆయన తెలిపారు. ప్రజలందరూ చేను పని మీద గాని ఊర్ల ప్రయాణం చేసినప్పుడు తమ విలువైన వస్తువులను తమ దగ్గరలోనే ఉంచుకోవాలని ఆయన తెలిపారు. బ్యాంకుల్లో కానీ ఇతర ప్రధాన కార్యాలయంలో కానీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని స్థానిక ఎస్సై కి సూచించారు. ఒక సీసీ కెమెరా పదిమంది పోలీసులతో సమానమని వారన్నారు. అందుకే ప్రజలు రైతులు తమ విలువైన వస్తువులకు సంబంధించిన వాటిని జాగ్రత్తగా ఉంచుకోవాలని జాగ్రత్తగా ఉంచుకున్నప్పుడే దొంగతనానికి పాల్పడే వారిని కట్టుదిట్టం చేయవచ్చునని ఆయన తెలిపారు. ఇట్టి సంఘటనలో బీట్ ఆఫీసర్ డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ నజీర్ మరియు కురుమయ్యలు త్వరితగతిన రెస్పాండ్ అవ్వడం వలన ఇట్టి దొంగతనాన్ని నిరోధించడం జరిగినదని పోలీసులు తెలిపారు . ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై శేఖర్ రెడ్డి వారి సిబ్బంది బ్యాంకు మేనేజర్ వారి సిబ్బంది ప్రజలు ఉన్నారు.

# ఎల్ఆర్ఎస్ ద్వారా లేఔట్లను క్రమబద్ధీకరించండి

## మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 03(జనంసాక్షి) :**
సరళీకృత చెల్లింపు పథకం (ఎల్ ఆర్ ఎస్) ద్వారా లేఔట్లను క్రమబద్ధీకరణకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు తెలిపారు.
శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు పురపాలక పరిపాలన, పట్టణా భివృద్ధి ప్రధాన కార్యదర్శి దానకిషోర్ తో పాటు, ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో సరళీకృత చెల్లింపు పథకం (ఎల్ఆర్ఎస్) ద్వారా లేఔట్లను క్రమబద్ధీకరణపై చేపట్టాల్సిన విధి విధానాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు సలహా లు అందించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ప్రభుత్వానికి నష్టం కలగకుండా, సరళీకృత చెల్లింపు పథకం (ఎల్ఆర్ఎస్) ప్రక్రియను సమర్ధవంతంగా నిర్యహించాలని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు ఐఏఎస్ మాట్లాడుతూ.. జిల్లాలోని మున్సిపల్, గ్రామపంచాయతీ పరిధిలోని అక్రమ లే అవుట్ల క్రమబద్ధీకరణ పారిదర్శకంగా చేపట్టాలన్నారు. జిల్లాలోని మునిసిపాలిటీలు, కార్పొరేషన్లు, గ్రామపంచాయతీల పరిధిలో క్రమబద్ధీకరణ కు వచ్చిన దరఖాస్తులను, క్షుణ్ణంగా పరిశీలించి మార్గదర్శకాలకు అనుగుణంగా పరిష్కార దిశగా అడుగులు వేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ భూములను కాపాడుతూనే ప్రభుత్వ అనుమతి లేని లే అవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణను మూడు దశ లో ఎల్ఆర్ఎస్ ప్రక్రియను చేపట్టేందుకు వీలుగా రెవిన్యూ అధికారులు, మునిసిపల్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, గ్రామ పంచాయితీ అధికారులు, కమిటీలను రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వారి ఆధ్వర్యంలో సరళీకృత చెల్లింపు పథకం (ఎల్ ఆర్ ఎస్) ద్వారా లేఔట్లను క్రమబద్ధీకరణపై పరిశీలించి, తదుపరి సంబంధిత



అధికారులకు నివేదిక సమర్పించి క్రమబద్ధీకరణ క్రమంలో తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. భూముల క్రమబద్ధీకణపై జిల్లా, మండల, మున్సిపా లిటీ పరిధిల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలని అధికారులకు సూచించారు. అనంతరం సిడిఎంఏ విపి.గౌతమ్ ఐఏఎస్, జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు వారి ఆధ్వర్యంలో మునిసిపల్ అధికా రులతో సమావేశం నిర్వహించి, ఈ నెల 5 నుండి 9 వరకు నిర్వహించే స్వచందనం - పచ్చదనం కార్యక్రమాలను విజయవంతం చెయ్యాలని, అదే విధంగా వీధి కుక్కలా బారి నుండి ప్రజలను కాపాడే బాధ్యత అందరి మీద ఉందని, దానికి సంబంధించిన ఏనిమల్ బర్త్ కంట్రోల్ రూల్స్ ప్రకారం, కుక్కలా జననాలు తగ్గించాల్సి ఉందని దానికి తగ్గ ఏర్పాట్లు చెయ్యాలని ఆదేశించారు. అలాగే మునిసిపల్ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించి వాటిని పార్కులు గాను వాకింగ్ ట్రాక్స్ గాను, క్రీడా స్థలాలు గాను రూపొందించి, ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. అనుమతులు లేని భవనాలను గుర్తించి వాటికి కూల్చివేయడానికే తగిన చర్యలు తీసుకుంటూ, అదనంగా నిర్మించిన భవనాలకు ప్రస్తుత ప్రభుత్వ విధానాల ప్రకారం పన్ను విధించాలన్నారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) రాధికా గుప్తా ఐఏఎస్, అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ)డి.విజయేందర్ రెడ్డి మునిసిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# వేధిస్తున్నారని సూసైడ్ నోట్

## యువకుడు ఆత్మహత్య



**నందిగామ, జనం సాక్షి :**
మా కుటుంబాన్ని వేధించడం మానుకొండని సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది.మృతుని భార్య, పోలీసుల కథనం ప్రకారం నందిగామ మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన జాకారం మహేష్ (35) ఓ పరిశ్రమలో లేబర్ కాంట్రాక్టర్ ఆధీనంలో కుకింగ్ సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్నారు.యధావిధిగా అటు ఉద్యోగాన్ని ఇటు వ్యవసాయ పనుల కోసం వచ్చి వెళ్లే వారు.శుక్రవారం సాయంత్రం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. చనిపోయే ముందు మహేష్ రాసిన సూసైడ్ నోట్ లభించడంతో పలు అనుమానాలకు దారి తీసింది. ఈ తతంగాని కుటుంబీకులు గోప్యంగా ఉంచిన ఆ నోట ఈ నోట,మీడియాలో వైరల్ కావడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు.నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ నేతృత్వంలో సంఘటన ప్రదేశానికి వచ్చిన పోలీసులు మహేష్ రాసిన సూసైడ్ నోట్‌ను పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం షాద్ నగర్ కమ్యూనిటీ హాస్పిటల్ తరలించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ తెలిపారు.

# ధరణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 03 (జనంసాక్షి) :**
పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళికాబద్ధంగా సీసీఎల్ఏ కమిషనర్ సూచనల మేరకు, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం సూచించారు. ధరణి సమస్యల పరిష్కారానికి నూతన ఆర్.ఓ.ఆర్. బిల్లుపై ప్రజాభిప్రాయ సేకరణ ధరణి పెండింగ్ దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, సత్వరమే పరిష్కరించాలని సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ సూచించారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై శనివారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ నెల 2వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఈ ముసాయిదా బిల్లుపై ప్రజలు ఎవరైనా సరే తమ అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలియజేయ వచ్చని అన్నారు. అనంతరం ఆయా మండలాల తహశీల్దార్లకు కలెక్టర్ గౌతమ్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళికాబద్ధంగా పరిష్కరించాలని, సీసీఎల్ఏ కమిషనర్ సూచనల మేరకు, వీలైనంత త్వరగా పెండెన్సీ పూర్తి చేయాలని సూచించారు. తహసిల్దార్, రెవెన్యూ డివిజనల్ అధికారి స్థాయిలలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పది రోజుల్లోపు క్లియర్ చేయాలని గడువు విధించారు. సక్సేషన్, పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను రికార్డులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులను క్షేత్రస్థాయి విచారణ చేపట్టి, వెనువెంటనే పరిష్కరించాలని అన్నారు. మండలాల వారిగా పెండింగ్ దరఖాస్తులను రివ్యూ చేసుకోవాలని, సుదీర్ఘ కాలం నుండి పెండింగ్ లో ఉన్న వాటిని ముందుగా పరిశీలన జరిపి, పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించిన ప్రగతి గురించి రోజువారీగా పరిశీలన జరపాలని ఆర్డీఓలకు సూచించారు. అర్జీల పరిష్కారానికి చేపట్టిన చర్యలను తెలియజేస్తూ ఆన్లైన్ లో అప్లోడ్ చేసే సమయంలో వివిధ అంశాలను సవివరంగా పేర్కొనాలని అన్నారు. ఏదైనా అర్జీని తిరస్కరిస్తే, అందుకు గల కారణాలను సహేతుకంగా పొందుపర్చాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి, సంబంధిత అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్ విడుదల..

# నిరుద్యోగులకు వరం

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి



**మహేశ్వరం, ఆగస్టు 3 (జనం సాక్షి) :**
ప్రభుత్వం జాబు క్యాలెండర్ విడుదల చేయడంతో పలు పోటీ పరీక్షలకు సన్నదమవుతున్న నిరుద్యోగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలక ఉపేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన కార్యాలయం లో చిలుక ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేసి గుడ్ న్యూస్ చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వనికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారము ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్న మాటకు కట్టుబడి అసెంబ్లీలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం సంతోష దయకమని అన్నారు. ఈ జాబ్ క్యాలెండర్ ప్రతి సంవత్సరము ఏ ఏ పోస్టులు ఎన్ని ఖాళీగా ఉన్నాయి, నోటిఫికేషన్ ఎప్పుడు ఎగ్జామ్స్ ఎప్పుడు అనే వివరాలను ముందుగానే వెల్లడించనున్నాయని తెలిపారు. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం అసెంబ్లీలో జాబ్ క్యాలండర్ విడుదల చేయడంతో రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు వస్తాయి అని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి.. సంరక్షించాలి

## ఎంపీ ఈటల రాజేందర్




**కీసర, ఆగస్టు 03 (జనంసాక్షి) :**
వనమహెూత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడా లని పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కోరారు. శనివారం నాగారం మున్సిపాలిటీ లోని 14వ వార్డు శివ శంకర్‌నగర్ కాలనీలో వనమహెూత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈటల రాజేందర్ ముఖ్య అతిధిగాహాజరయ్యారు. మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డితో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగాఈటెల మాట్లాడుతూ.. సమాజం పట్ల బాధ్యత, భవిష్యత్ తరాల బాగు, కోసం మొక్కలు నాటడం భవిష్యత్ తరాలకు ఆదర్శమని కొనియాడారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ జి.రాజేందర్ కుమార్, కౌన్సిలర్లు బిజ్జా శ్రీనివాస్ గౌడ్, బుద్ధవరం తిరువెంగళ లక్ష్మి, అన్నంరాజు లావణ్య శ్రీనివాస్, నాయకులు అన్నంరాజు సురేష్, బిజిపి యువ నాయకుడు రాహుల్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సెరెనిటీ పాఠశాల విద్యార్థులు ఇతరులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
04 ఆగస్ట్ 2024

## ఎల్వీకుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ



**ఎల్బీనగర్ (జనంసాక్షి) :** ఆధ్యాత్మిక సేవలో అందరూ తరించాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. ఎల్వి సేవా వేదిక వృద్ధుల దేవాలయం చైతన్యపురి నందు ఎల్వికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ అర్యవైశ్య మహాసభ ఆధ్యాత్మిక పురాణ ప్రవచనాల కార్యక్రమంలో ఉప్పల పాల్గొని మాట్లాడారు. మహాత్ములను మహర్షులను దర్శించడం వల్ల కలిగే పుణ్యఫలాల విశేషాలు, వాసవి మాత చరిత్ర అమ్మవారి చెప్పిన ధర్మ ప్రదేశాలు మొదలగు విషయాల మీద ప్రవచనాల కార్యక్రమం జరిగిందన్నారు. వాసవి మాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి రాజగోపాల్, ఎమ్మెల్సీ దయానంద్, బ్రహ్మశ్రీ సుబ్రహ్మణ్యం గుప్తా, పొలమడ సత్య దీప మాతాజీ, ఐవీఎఫ్ యూత్ కోశాధికారి నరేష్ గుప్త, ప్రవీణ్, శ్రీధర్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



## బాలుడిని పనిలో పెట్టుకున్నందుకు యజమానిపై కేసు

**మర్పల్లి, ఆగస్టు 03 (జనంసాక్షి) :** బేకరీ నందు ఒక బాలుడు పనిలో పెట్టుకున్నందుకు ఆ బేకరీ యజమానిపై కేసు నమోదయ్యింది. మర్పల్లి ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం... మర్పల్లి మండల కేంద్రంలో ఓ బేకరీలో ఉత్తరప్రదేశ్ నుండి వచ్చిన బాలుడు.. గత రెండు నెలల నుంచి ఈ బేకరీలో ప్రతి నెల 4500 జీతానికి పని చేస్తున్నాడు. వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ వారికి సమాచారం అందించి బాలురని అప్పగించామని పోలీసులు తెలిపారు. బేకరీ యజమాని ఎండి శంషాద్దీన్‌పై కేసు నమోదు నమోదు చేశారు. ఎవరైనా చిన్నపిల్లలను పనిలో పెట్టుకున్నట్టు తెలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా ఇలా వ్యవహరిస్తున్నారని తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# స్వచ్ఛతకు.. పచ్చదనానికి చిరునామాగా శేరిలింగంపల్లి

### శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి

**శేరిలింగంపల్లి, ఆగస్టు 03 (జనంసాక్షి) :** స్వచ్ఛత... పరిశుభ్రత అనే మూల సూత్రాల ఆధారంగా జిహెచ్ఎంసి ప్రతినిత్యం ముందుకు సాగుతుందని, దీనికి తోడు స్వచ్ఛతను కూడా జోడిస్తూ శేరిలింగంపల్లి జోనల్ పరిధిలో మరో కొత్తనినాదం, ఉత్సాహంతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాల్సిన సమయం ఆసన్నమైందని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జిహెచ్ఎంసి అధికారులు, పారిశుద్ధ కార్మికులు, ఎంటమాలజీ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులతో శనివారం ఆయన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ కాలుష్యం భయంకరంగా పంజా విసురుతోందని, ప్రకృతి విధ్వంసం ద్వారా ఇటు మనిషి, అటు ప్రాణికోటి ఇప్పటికే పతనం అంచున చేరిందని, ఇకనైనా మేలుకోకపోతే మిగిలింది ప్రళయమేనని జెడ్సి ఉపేందర్ రెడ్డి స్పష్టం చేశారు. వాతావరణం బాగుండాలంటే పచ్చదనం ఒకటే మార్గమని, దీనికి తోడు పరిసరాల పరిశుభ్రత తో కూడిన స్వచ్ఛతను నగర ప్రజలు పెంపొందించడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు ఈనెల 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు శేరిలింగంపల్లి జోన్ పరిధిలో 'స్వచ్ఛదనం - పచ్చదనం' కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యాన్ని పొందడం ద్వారా కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడంతోపాటు శేరిలింగంపల్లి జోన్ ను పచ్చదనానికి, స్వచ్ఛతకు చిరునామాగా మార్చాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమం చేపట్టినా దాంట్లో ప్రజలు భాగస్వామిగా మారినప్పుడే అది సంపూర్ణ ఫలితాలను ఇస్తుందని, ఎన్నో విజయాలు దీనిని రూఢీ చేశాయని జెడ్ సి ఉపేందర్ రెడ్డి గుర్తు చేశారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని వివిధ బస్తీలు, కాలనీలు, డివిజన్ల స్థాయినుండి పారిశుద్ధ్య కార్యక్రమాలను, పచ్చదనాన్ని పెంపొందించడానికి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి హరిత శేరిలింగంపల్లిగా శేరిలింగంపల్లి జోన్ ను తీర్చిదిద్దడానికి అధికారులు చిత్తశుద్ధితో ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఓపెన్ నాలాలలో చెత్తాచెదారం,




మురికిని తొలగించడం, మురికిగుంటలను వీలైనంత మేర శుభ్రపరచడం, జన సమ్మర్ద ప్రాంతాలు, ప్రధాన రహదారులు, మార్కులు, బస్టాండ్లు, మార్కెట్లు తదితర ప్రాంతాలలో ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు, వ్యర్థాల తొలగింపు, భవననిర్మాణరంగ వేదాలను తొలగించడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని జెర్సీ సూచించారు. 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు ప్రతిరోజు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం పూర్తిస్థాయి సన్నద్ధతతో కార్యక్రమాలను చేపట్టాలని జోనల్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ సర్కిల్లో ఉప కమిషనర్లు, వైద్యాధికారులు, జిహెచ్ఎంసి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి చేపట్టేందుకు భూ సేకరణకు రైతులు సహకరించాలి

**కొడంగల్ ఆగస్టు03 (జనంసాక్షి) :** అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు భూ సేకరణకు రైతులు సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు.కొడంగల్ ప్రాంత అభివృద్ధి అథారిటీ కింద అభివృద్ధి పనులను చేపట్టేందుకు భూసేకరణ నిమిత్తం శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అప్పాయిపల్లి రైతులతో సమావేశాన్ని నిర్వహించి అభిప్రాయ సేకరణ చేపట్టారు. భూసేకరణ చట్టం ప్రకారం భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎకరాకు 125 గజాల ఇంటి స్థలాన్ని కేటాయిస్తూ లేఅవుట్ అభివృద్ధి చేసి ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు వైద్య (నర్సింగ్) కళాశాల, పశు వైద్య



శాలల ఏర్పాటుతో ప్రాంత అభివృద్ధితో పాటు విద్యార్హత మేరకు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు వస్తాయని ఆయన అన్నారు. ఉద్యోగ కల్పనలో ఎలాంటి సందేహాలు వుండకూడదని కలెక్టర్ తెలిపారు. ప్రాంత అభివృద్ధి మూలంగా వ్యాపార పరంగా స్థానికులకు లబ్ధి చేకూరుతుందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా రైతులు తమ అభిప్రాయాలను మెమోరండం ద్వారా తెలియజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్, పశు సంవర్ధక అధికారి పూర్ణ చంద్ర రావు,డిసీహెచ్ఎస్ ప్రదీప్ కుమార్, కొడంగల్ తహసీల్దార్ విజయ కుమార్‌లు పాల్గొన్నారు.

## చార్మినార్ ప్రాంతంలో వైద్యాధికారుల పర్యటన



**హైదరాబాద్ (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రజా ఆరోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్, హైదరాబాద్ జిల్లా వైద్య శాఖ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ వెంకటి, జిహెచ్ఎంసి మలేరియా విభాగం చీఫ్ ఎంటా మాలజిస్ట్ రాంబాబులతో కలిసి శనివారం చార్మినార్ ప్రాంతంలో పర్యటించారు. చార్మినార్ పత్తర్ గట్టి పటేల్ మార్కెట్‌లోని అగర్వాల్ శిక్ష సమితి పాఠశాలలో విద్యార్థులకు దోమల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. దోమలు అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏర్పాటు చేసిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్థానిక చుట్టుపక్కల ప్రాంతాల్లో పర్యటించి దోమల నివారణకు చర్యలపై స్థానిక ప్రజలతో అరా తీశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతోపాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. వర్షాకాలంలో విజృంభించే సీజనల్ వ్యాధుల పట్ల అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లోని నిలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచుకొని దోమలను పిల్లదశలోనే అరికట్టాలన్నారు. మలేరియా అధికారులు అన్ని ప్రాంతాలలో యాంటీ లార్వా ఆపరేషన్ నిర్వహించి దోమల వ్యాప్తి చెందకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయనతో పాటు జిహెచ్ఎంసి చార్మినార్ జోన్ మలేరియా విభాగం సీనియర్ ఎంటమాలజిస్ట్ నామల శ్రీనివాస్, ఎస్పిహెచ్ఓ డాక్టర్ శశికళ, యుపిహెచ్‌సి వైద్యాధికారిని డాక్టర్ అరుణ, మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి ఏరియా ఆసుపత్రి మూసివేయద్దు

### అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలి

### సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ సుజాతకు ఎమ్మెల్యే విజ్ఞప్తి

### రెండు నెలల్లో ఆసుపత్రికి పూర్వ వైభవం తెస్తాం : సీఎంవో స్పష్టీకరణ

**బెల్లంపల్లి, ఆగస్ట్ 3 (జనంసాక్షి) :** బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిని మూసివేయ కూడదని అన్ని విధాల అభివృద్ధి పరిచి ఈ ప్రాంత సినరేణి కార్మికులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ బి సుజాత కు ఎమ్మెల్యే గడ్డం వినోద్ విజ్ఞప్తి చేశారు. శనివారం సీఎమ్ఓ బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిరక్షణ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకుల సమక్షం లో ఎమ్మెల్యే ఆస్పత్రి పనితీరుపై సీఎంవోతో చర్చలు జరిపారు. ఆసుపత్రిని పూర్తిగా మూసివేస్తున్నారని, దీన్ని వెంటనే పునరుద్ధరించి వైద్య నిపుణుల నియమించాలని కోరుతూ గత నెల రోజులుగా కార్మిక సంఘాల జేఏసీ పోరాడుతుందని ఎమ్మెల్యే సీఎంవోకు తెలిపారు. ఈ సమస్య మరొకసారి పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సీఎంవోకు సూచించారు. అవసరమైతే తాను ఈ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి, సింగరేణి సీఎండి దృష్టికి తీసుకెళ్లి ఆసుపత్రిని కాపాడుతానని ఎమ్మెల్యే ప్రకటించారు. ఇందుకు స్పందించిన సీఎమ్ఓ రెండు నెలల్లో ఈ ఆసుపత్రికి పూర్వ వైభవం తీసుకువస్తానని, వైద్యులు, వైద్య సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది, తగు వైద్య నిపుణు



నియమిస్తామని ఎమ్మెల్యేకు, జేఏసి నాయకులకు సీఎంవో హామీ ఇచ్చారు. అంతే కాకుండా ఆస్పత్రిలో మూసివేసిన మెడికల్ స్టోర్ ను పునరుద్ధరిస్తామని, ఆసుపత్రిలో అన్ని వార్డులను పున ప్రారంభిస్తామని సీఎంవో స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, మాజీ చైర్మన్ మత్త మారి సూరిబాబు, ఆసుపత్రి పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు టి మని రాం సింగ్, ఉపాధ్యక్షులు చిప్ప నర్సయ్య, సిద్ధంశెట్టి రాజమౌళి, ఎండి చాంద్ పాషా, పేరంశ్రీనివాస్, దాగం మ్మలైష్, గోగర్ల శంకర్, జేఏసీ నాయకులు పోషన్న, జైపాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు డి. బాలు

**మహబూబ్ నగర్ ఆగస్టు 3 (జనం సాక్షి) :**

చేనేత కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేనేత భీమా పథకమును ప్రవేశపెట్టిందని మహబూబ్ నగర్, నారాయణపేట చేనేత , జౌళి శాఖ సహాయ సంచాలకులు డి. బాలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు . మహబూబ్ నగర్, నారాయణపేట జిల్లాలోని అన్ని చేనేత, ఉన్ని , సిల్క్ సహకార సంఘాల అధ్యక్షులకు , మాస్టర్ ఫీవర్లు , చేనేత కార్మికులు ఈ బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు . ఈ పథకంలో (2024-25) చేరుటకు కొత్త సభ్యులకు ఆధార్ కార్డు ప్రకారం 18 సంవత్సరాలు నిండి ఉండాలని , చేనేత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తుండాలని , నేతన్నకు చేయూత కింద నమోదు కాని వారు కూడా ఇందులో చేరవచ్చని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు నేతన్న భీమాలో చేరని వారు సంబంధిత ఫారం లో అన్ని వివరాలను పొందుపరిచి సహాయ సంచాలకులు చేనేత మరియు జౌళి శాఖ మహబూబ్ నగర్ లేదా నారాయణపేట కార్యాలయాలకు ఈనెల 9వ తేదీ లోగా దరఖాస్తులు సమర్పించుకోవాలని ఆయన కోరారు . 2023-24 సంవత్సరంలో నమోదు అయిన చేనేత మరమగ్గాల కార్మికులు , అనుబంధ కార్మికులను యధావిధిగా 2024 - 25 సంవత్సరానికి కొనసాగించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం

### రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ, ఆగష్టు 03(జనంసాక్షి) :** నల్గొండ జిల్లా కనగల్ మండలం రేగట్టేలో గ్రామంలో మూడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న 33/ 11 కెవి సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ప్రభుత్వం రైతులకు అత్యంత ప్రాధాన్య త ఇస్తున్నదని, ఇందులో భాగంగా రెండు లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీని చేయడం జరిగిందని అన్నారు .పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను సైతం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రత్యేకించి ఎస్ఎల్బీసీ సొరంగం పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. శుక్రవారం నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాల ద్వారా సాగునీటిని విడుదల చేయడం జరిగిందని, అన్ని కాలువల ద్వారా సాగునీరు అందే విధంగా కాలువలలో పూడికను తీయడంతో పాటు, పిచ్చి మొక్కలను తొలగించేందుకు తన సొంత ఖర్చుతో పది మిషన్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రైతులకు సాగునీరు అందించడంలో భాగంగా ఎస్ఎల్బీసీ, బ్రాహ్మణ వెల్లేముల, డిండి ప్రాజెక్టులను తీసుకువచ్చామని, అంతేగాక రైతులకు అవసరమయ్యే విధంగా అవసరం ఉన్న చోట సబ్‌స్టేషన్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ నోట్లు చెలామణి

### ఆరుగురు సభ్యులు గల ముఠా అరెస్ట్

### 7 లక్షల నకిలీ నోట్లు, ఒక కారు, ఒక బైక్, 6 సెల్‌ఫోన్లు స్వాధీనం



**జగిత్యాల బ్యూరో, ఆగస్ట్ 03 (జనంసాక్షి) :** నకిలీ నోట్లు చలామణి చేస్తూ జల్సాకు అలవాటు పడ్డ ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు మెట్‌పల్లి డిఎస్పి ఉమామహేశ్వర రావు తెలిపారు. డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా తాళ్ల ధర్మారంకి చెందిన సంజీవ్, జగిత్యాల పట్టణానికి చెందిన శివకుమార్, నిర్మల్ జిల్లాకు చెందిన కిషన్, గంగారం, మల్లయ్య, అశోక్ అనే ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 7 లక్షల నకిలీ నోట్లు, ఒక కారు, ఒక ద్విచక్ర వాహనం, 6 సెల్ ఫోన్లు, 5050/- రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పై ఆరుగురు వ్యక్తులు కలిసి ఒక ముఠాగా ఏర్పడి నకిలీ నోట్లు ఇచ్చి అసలు నోట్లు తీసుకోవాలని నిర్ణయించుకుని, ఇద్దరిద్దరూ చొప్పున ఇద్దరు కారులో, ఇద్దరు బైక్ పై డబ్బులు మార్చుకున్నప్పుడు బైక్ పైన ఉన్న ఇద్దరు వ్యక్తులు వచ్చి పోలీసు పోలీసులు అని అరుస్తూ అసలు డబ్బులు ఇస్తున్న వ్యక్తి నుండి డబ్బులు తీసుకుని పారిపోయి అందరూ ఒకచోట కలుసుకొని ఆ డబ్బుల్ని పంచుకొని జల్సాలు చేసేవారు. దాదాపు సంవత్సర కాలం నుండి పై ఆరుగురు హైదరాబాదులో ముగ్గురిని, ధర్మపురిలో ఒకరిని, కరీంనగర్‌లో ఒకరిని, జన్నారంలో ఒకరిని, జగిత్యాలలో ఒకరిని నమ్మించి అసలు డబ్బులు తీసుకొని రమ్మని దాదాపు పది లక్షల వరకు లాక్కొని పరారీలో ఉన్న వీరు ఈ నెల 1న స్థానిక పెద్ద గుండు వద్ద ధాబా యజమాని రాజేందర్ వద్ద లక్ష రూపాయలు లాక్కొని వెళ్లిపోగా రాజేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిఐ నిరంజన్ రెడ్డి ఎస్సై చిరంజీవి, రాజు గాలింపు చర్యలో భాగంగా వెంకటరావుపేట వీరేంద్ర దాబాలో గుర్తించి ఆరుగురిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించామని తెలిపారు. ఈ నకిలీ నోట్ల ముఠాను చాకచక్యంగా పట్టుకున్న సీఐ నిరంజన్ రెడ్డి ఎస్ఐలు చిరంజీవి, రాజు, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ అభినందించారు.

## బీసీ గురుకుల కాలేజీలో బిఏ యానిమేషన్ కోర్సు

### ఇంటర్ పూర్తి చేసిన వారు అర్హులు

### ఈనెల 17వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలి

### ఎంజెపి కార్యదర్శి బడుగు సైదులు

**హైదరాబాద్ (జనంసాక్షి) :** బీసీ యువతలో నైపుణ్యం పెంచి, సృజనాత్మకతకు మెరుగులు దిద్దే కోర్సులను అందించే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని, ఇందులో భాగంగా చేవెళ్ల మండల కేంద్రంలో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో బిఏ (యానిమేషన్ అండ్ విఎఫ్ఎక్స్) కోర్సు అందుబాటులోకి తీసుకు వచ్చామని బీసీ సంక్షేమ శాఖ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి బడుగు సైదులు పేర్కొన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి ఈ కోర్సులో చేరడానికి ఈ నెల 17లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఆయన శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. B.A (Animation & VFX)కోర్సులో ప్రవేశం పొందడానికి ఇంటర్మీడియట్ పూర్తిచేసిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ కోర్సులో చేరుటకు వెబ్‌సైట్ (https://mjptbcwreis.telangana.gov.in)లో దరఖాస్తు ఫారమ్ డౌన్‌లోడ్ చేసుకుని, పూర్తిగా నింపిన ఫారంని స్కాన్ చేసి మెయిల్ (mjpanimation45 @gmail.com)కు పంపించాలని కార్యదర్శి తెలిపారు. మెయిల్‌లో పంపించిన దరఖాస్తు ఫారమ్‌ను కాలేజీ అడ్రస్‌కు రిజిస్టర్ పోస్ట్ పంపించాలని ఆయన సూచించారు. దరఖాస్తులు పంపించాల్సిన అడ్రస్ "MJPTBCWR School Miyapur (+), Model Colony, Chevella, Rangareddy". మరిన్ని వివరాలకు 9032644463, 9063242329 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు.

# గంజాయి స్మగ్లర్ల అరెస్టు

### 256 కిలోల గంజాయి పట్టివేత

### పట్టుబడిన గంజాయి విలువ 64 లక్షలు

### వివరాలు వెల్లడించిన సిపి అంబర్ కిషోర్ ఝా

**వరంగల్ బ్యూరో, ఆగస్టు 03 (జనంసాక్షి) :** భారీ స్థాయిలో స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న ఇద్దరు అంతర్‌రాష్ట్ర గంజాయి స్మగ్లర్లను టాస్క్‌ఫోర్స్, నర్సంపేట పోలీసులు సంయుక్తంగా కల్సి అరెస్టు చేసారు. వీరి నుండి సుమారు 64 లక్షల విలువ గల 256 కిలోల గంజాయితో పాటు, రెండు కార్లు, మూడు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో 1.బానోతూ బాబు కుమారస్వామి(30), తండా, భూపాల్‌పల్లి జిల్లా. 2. నస్కరి కుమారస్వామి (30), నెరుడువల్లి, భూపాల్‌పల్లి జిల్లా. ప్రస్తుతం మరో ముగ్గురు నిందితులు 1) జలెందర్ నివాసం మహబూబాబాద్ 2) అంగోతు రాజేందర్ నివాసం భూపాల్‌పల్లి జిల్లా, 3) ముకుంద్ నివాసం డొంకరాయి తూర్పుగోదావరి జిల్లా ప్రస్తుతం పరారీలో వున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన నిందితులు బానోతూ బాబు కుమారస్వామి మరియు నస్కరి కుమారస్వామిలు కారుడ్రైవర్ గా జీవనం కోనసాగిస్తుండగా మిగితా నిందితులతో పరిచయం అయింది ఈ పరిచయం కాస్త స్నేహంగా మారింది. వీరందరు సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంగా గత కొద్ది రోజులుగా ఆంధ్రప్రదేశ్‌లోని డొంకరాయి మండలం పరిసరాల నుండి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు రహస్యంగా తరలించి గంజాయిని ఎక్కువ ధరకు విక్రయించేవారు. ఇదే తరహాలో డొంకరాయి మండలం లోని ముకుంద్ తో పరిచయం ఏర్పడి మిగితా నిందితులతో కల్సి డొంకరాయి గ్రామంలో 256 కిలోల గంజాయిని కోనుగోలు చేసి దానిని రెండుకిలోల చొప్పున 128 ప్యాకెట్ల లో ప్యాక్ చేసి కారులో ఎవరికి అనుమానం రాకుండా భద్రపర్చి, డొంకరాయి నుండి భద్రాచలం, మహబూబాబాద్ మీదుగా నర్సంపేట కి నిందితులు కారులో గంజాయిని తరలిస్తున్నట్లుగా పోలీసులకు అందిన పక్కా సమచారంతో,




ఈ రోజు ఉదయం టాస్క్ ఫోర్స్ మరియు నర్సంపేట పోలీసులు, తమ పరిధిలో కమలాపురం క్రాస్ రోడ్డు, నర్సంపేట దగ్గర వాహన తనీఖీలు నిర్వహిస్తుండగా పోలీసులను గుర్తించిన నిందితులు కారులో తప్పించుకుని పారిపోయే క్రమంలో వాహన తనీఖీలు నిర్వహిస్తున్న పోలీసులు అప్రమత్తమయి నిందితుల కారును అడ్డగించి కారును తనిఖీ చేయగా కారులో గంజాయి ప్యాకేట్లను గుర్తించిన పోలీసులు కారులో ప్రయాణిస్తున్న నిందితులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు అరెస్టు చేసిన నిందితుల్లో బానోతూ బాబు కుమారస్వామి, జలెందర్ గతంలో గంజాయి స్మగ్లింగ్ చేస్తుండగా పట్టుబడ్డ కేసులు నమోదుకాబడ్డాయి. ఈ ముఠా సభ్యులను అరెస్టు మరియు గంజాయిని స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్‌ఫోర్స్ ఏసిపి మధుసూదన్, కిరణ్ కుమార్ ఏసీపీ నర్సంపేట, ఇన్స్‌స్పెక్టర్లు సార్లరాజు, రమణమూర్తి , ఎస్.ఐలు శరత్‌కుమార్, భాను ప్రకాష్, రఘుపతి, ఏ.ఏ.ఓ సల్మాన్ పాషా, టాస్క్‌ఫోర్స్ హెడ్‌కానిస్టేబుళ్ళు అశోక్, కానిస్టేబుళ్ళు సురేష్, మహబూబ్ పాషా, నేరెళ్ళ సాంబరాజు, రాజేష్, శ్రీనివాస్, సురేందర్ శ్రవణ్ కుమార్, నాగరాజులను మరియు నర్సంపేట పోలీసు సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370